శ్రీ

ఆంధ్ర తమిళ కన్నడ

త్రిభాషా నిఘంటువు

సంపాదకులు

వేదము వేంకటరాయశాస్త్రి

డాక్టర్ సి. ఆర్. శర్మ

తిరుమల రామచంద్ర

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనము, సైఫాబాద్, హైదరాబాద్ - 4

ప్రథమ ముద్రణము 1979

వెల. రు. 35-00

ముద్రాపకులు
వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,
మదరాసు - 1.

తొలిపలుకు

ఈకాలమున సంస్కృతాంధ్ర భాషల పాండిత్యాదులతోబాటు చారిత్రక ద్రావిడ భాషా పరిశోధనలకు చాల ప్రాముఖ్యము కలిగినది. పండితులకేగాక విద్యార్థులకును సామాన్య విద్యావంతులకును తమిళ కన్నడ భాషలను నేర్చుకొన గోరిక కలిగినది. అందువలన తెలుగు వారికి ఆంధ్ర ద్రావిడ కర్ణాటక పదకోశ మొకటి చాల అభిలషణీయమనియు, అది పరిశోధకులకేగాక సామాన్య జిజ్ఞాసువులకును చాల అవసరమనియు అకాడమీ అభిప్రాయపడినది. దానికి అనుగుణముగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారి 1969వ, సంవత్సర పరిశోధన సంఘ సమావేశమున, సభ్యులు శ్రీ తిరుమల రామచంద్రగారు - పెద్ద త్రైభాషిక నిఘంటువు చాల కాలము పట్టును - గాన ఒకపాటి పరిమితిలో, సాహితీపరులకును సామాన్య విద్యావంతులకును పనికివచ్చునట్లు, తెలుగుపదము దానికి సరియైన తమిళ కన్నడ పదము లుండునట్లును, ఇందులకు ఆసంఘమందే సభ్యులుగా నుండిన వేదము వేంకటరాయశాస్త్రిగారు, పై మూడుభాషలు ఎరిగిన వారు సంపాదక సమావేశ కర్తగాను, శ్రీ తిరుమల రామచంద్రగారు ఆంధ్ర కన్నడముల నెఱిగినవారును, కేంద్ర సాహిత్య అకాడెమీ దక్షిణప్రాంతీయ కార్యదర్శి డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మగారు, ఆంధ్ర తమిళముల నెఱిగినవారు - ఇరువురును సంపాదకులుగాను కలసి, పై ముగ్గురు ఒక సంపాదక వర్గముగా నిఘంటువు నిర్మింపవలెనని ప్రతిపాదించిరి. అకాడమీ అంగీకరించి అట్లే యేర్పాటుచేసినది. ఈ ముగ్గురు పండితులు మొదట మదరాసులోనే యుండినను దేశకాలాదుల మార్పులవలన రచన కొంతకాలముపట్టినది. పిమ్మట ముద్రణము, ఈ ముగ్గురిలో సమావేశకర్తగారైన వేంకటరాయశాస్త్రిగారే ముద్రణాలయాధికారి యైనందున, వారే స్వయముగా చూచిన మంచిదని, వారికే ఒప్పచెప్పనైనది. జాగ్రతగా నిర్వహింపవలసిన పని యైనందునను, కాలవ్యత్యాసములవలనను ముద్రణముకూడ చాల నెమ్మదిగా నడచినది. గ్రంథము 600 పుటలకు మించి, క్రౌను సైజులో, మూడుకాలములుగా పుటలో మూడు భాషలు వచ్చునట్లు ముద్రితమైనది. ఈ మూడు భాషలు చదువగోరువారికి ఇది చాల ఉపయోగపడగలదని విశ్వసించుచున్నాము. ఈ కార్యమును నిర్వహించిన పై సంపాదకులకు ముగ్గురకు మా ధన్యవాదములు.

హైదరాబాదు
10 - 1 - 1979

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

ఆంధ్ర తమిళ కన్నడ
త్రిభాషా నిఘంటువు

ఉపోద్ఘాతము

ఆంధ్ర తమిళ కన్నడ భాషలకొక సామాన్య పదకోశ ముండుట ఎంతయు అభిలషణీయమని మిత్రులు శ్రీ తిరుమల రామచంద్రగారు 1969వ సంవత్సరమున ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పరిశోధన సంఘ సమావేశమున ఒక ప్రతిపాదనము చేయగా, దానిని అకాడెమీ అధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారును, కార్యదర్శులు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారును అంగీకరించి, నేనును, శ్రీ తిరుమల రామచంద్రగారును, కేంద్ర సాహిత్య అకాడెమీ దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మగారును సభ్యులుగా నొక సంపాదక వర్గమును, ఆ సంపాదక వర్గమునకు నన్ను సమావేశకర్తగను, నియమించిరి. ఇది పెద్దపని గాన మేము ముప్వురము మదరాసులోనే అప్పు డుండినందువలన అదిమొదలు పలుమార్లు కలసికొనుచు చర్చించి తుదకు ఒక ప్రణాళికను నిర్మించుకొంటిమి.

ఈ నిఘంటువు ప్రధానముగా తెలుగువారి కొఱకు ఉద్దేశింపబడినది. మనవారు తమిళ కన్నడ భాషలను క్రొత్తగా నేర్చుకొనగోరినను, ఆయా భాషలలో ఒకపాటి సాహితీ పరులకును రచయితలకును ఉపయోగపడునట్లును, అట్లే సామాన్య విద్యావంతులకు తగినట్లును - ఎక్కువ పాండిత్యాపేక్షకులకుగాక - దాదాపు 700 లేక 800 పుటలు, క్రౌను ప్రమాణములో, ముద్రణములో వచ్చునట్లు నిర్మింప దలంచితిమి. అదియే శ్రీ గోపాలరెడ్డి మహాశయుల యభిప్రాయమును శ్రీ అకాడమీ ఆశయమును. పరిశోధకజిజ్ఞాసు పండిత ప్రకాండులకు తగినట్లు నిర్మించుటకు ప్రయత్నించిన, అందులకు మేము ముప్వురము చాలముగదా శ్రీ సూర్యారాయమువలె అది కొన్ని సంపుటములు పెరిగి కొన్ని సంవత్సరములు పట్టుటయేగాక ప్రస్తుత పరిస్థితులలో అసాధ్యమును అగును.

కాబట్టి ఒకపాటి పరిమిత దృష్టితో, ఆచరణ యోగ్యముగా నిర్మింపదలచి, మేము అకాడమీవారి యాదేశానుసారము ప్రారంభింపగా ఇంతలో మాలో నొకరైన శ్రీ తిరుమల రామచంద్రగారు, ఆంధ్రపత్రిక సంపాదక వర్గమున నుండినవారు, విరామముపొంది,

హైదరాబాదులో కార్యాంతరాసక్తు లగుటవలన మాకు కలసి పనిచేయుటకు సాధ్యముగాక తపాలుమూలముగా రచనలను అభిప్రాయములను అందించుకొనవలసివచ్చుటచే చాల కాలయాపనమైనది. అంతట శీఘ్రకరణమునకు ప్రారంభించి నేను బెంగుళూరు మైసూరు ప్రాంతములకు పోయి, అచ్చటి పండితులను విద్యావంతులను కొందఱిని కలసికొని, కన్నడ భాషలో నేటివఱకు ప్రకటితములై సులభముగా దొరకుచున్న పెద్ద చిన్న నిఘంటువులను పెక్కింటిని, మదరాసులోనే దొరకునట్టి పెక్కు తమిళ నిఘంటువులను కొని మన తెలుగు నిఘంటువులనుచూచి, అవశ్యకాంధ్రశబ్దసేకరణమును, వానికి అర్థనిర్ణయమును చేసి, వానికి సరియైన ద్రావిడ కన్నడ పదములను అచ్చటచ్చట హెచ్చరించి, ఆంధ్ర కర్నాటక భాషలలో పండితులైన శ్రీ తిరుమల రామచంద్రగారు కన్నడ భాగమును, అట్లే ఆంధ్ర తమిళములలో పారంగతులైన డా. చల్లా శర్మగారు తమిళ భాగమును నిర్వహించునట్లును, నేను ఈ మూడు భాషలయందును ఒకపాటి ప్రవేశముగల వాడను గాన సకల శబ్దార్థ సమన్వయాదికమును చేయునట్లును నిర్ణయించుకొని ఒకవిధముగా కాలయాపనమైనను పూర్తిచేసితిమి. ఇది సమగ్రము కాకపోయినను చాలవఱకు ఉపయోగపడునని విశ్వసించుచున్నాము.

ఇది సమగ్రముకా దను సమర్పకము ఎందులకు చెప్పుకొనవలసియున్న దనగా - నేడు, భాషా ప్రయుక రాష్ట్రములలో తమతమ ప్రాంతీయ భాషలకు రాజకీయ ప్రాముఖ్యమును సమకూర్చుటకొఱకు, అమితోత్సాహోద్రేకములతో జరుగు ప్రయత్నములలో ఆంగ్లభాషయందలి భౌతిక రసాయనికాది శాస్త్రీయ పదములకేగాక రాజకీయ పదములకును ఆర్థిక పదములకును, చిత్రవిచిత్రములైన, ఉచ్చారణాసాధ్య జిహ్వాబంధక శబ్దములును, దీర్ఘ సమాస భూయిష్ఠములునుగా కూడ వారువారు అనువదించి ప్రకటించిన నూతన కృతక పదజాలము హిమవత్పర్వతమంత యున్నది. దీని నంతయు గ్రహించినయెడల ఈ నిఘంటువు బృహత్సంహితయగును. అంత బృహత్తును భరించుట సాధ్యముకాదు గావునను, ఈ నూతన పదములను ఆచరణకు తెచ్చుటకు ఇప్పుడిప్పుడే ఆయా ప్రాంతీయులు ప్రయత్నించుచు పెక్కువిమర్శలకు లోనగుచుండుటచేతను, మా కార్యమును అట్టివానికి పర్యాప్తము కానీయక పరిమితముగా నిలుపుకొంటిమి. సంస్కృతభాషా సంపర్కము చేత కన్నడభాషలో ఒకవిధముగా కొంత సులువుగా మన కర్థమగు పదములు కుదిరినను తమిళములో క్రొత్తగా కల్పింపబడిన పదములు తమిళులకే చాలమందికి ఇంకను అభ్యస్తము కావలసియున్నది. కాబట్టి చాలవఱకు అత్యంతాధునిక పదజాలసమగ్రములై యున్న శబార్థచంద్రికాది నిఘంటువులను ప్రధానీకరించుకొని ఈమూడు భాషలలోను పాదుకొనిపోయిన సంస్కృతాంధ్ర ద్రవిడ కర్నాట శబ్దములను గ్రహించి ఆంధ్రులకు తెలుగు పదముల నుపయోగించునపుడు సరియైన తమిళ కన్నడ పదములను తటాలున నిస్సంశయముగా ప్రయోగించుట కనువైన యట్లు కూర్చితిమి.

అనాదిగా సంఘ వాఙ్మయకాలము నుండియు, తమిళములో సంస్కృతపదములు వందలకొలది కనబడుచున్నవి. ఇవి సంస్కృతమునుండి తమిళమున కెక్కక తమిళమునుండియే సంస్కృతములో ప్రవేశించినవని మన తమిళ సోదరులు ఇప్పుడు పరిశోధక గ్రంథములు వ్రాయుచున్నను, సిద్ధాంతము లెట్లున్నను, ఉభయసామాన్య పదజాలము సమృద్ధిగా నుండుటచేత, తత్సమ తద్భవ పదములకు ఆయాభాషలలోని తుల్యపదములనేయిచ్చి వానితోకూడ తమిళ కన్నడ దేశ్య పదముల నిచ్చితిమి. మఱియొక కారణము మన మామూలు దైనందిన సంభాషణలలో మన యన్ని భాషలలోను సంస్కృత పదములు చాలవఱకును కలసిపోయి సుబోధముగా నుండుట నిర్వివాదము. ఇంకొక విషయము - చక్కగా పరిశీలించిన తెలుగువారికన్న తమిళులే ఎక్కువ సంస్కృత పదములను ప్రయోగించుచున్నట్లు తోచుచున్నది. (ఆంధ్రుడు 'అయ్యా బాగున్నారా'

యన్నచో తమిళుడు 'సౌఖ్యమా సార్' అనుట మనకు నిత్యానుభవము.) తటాలున సద్యఃస్ఫురణకు సంస్కృత పద ముపయోగపడుచుండగా భాషాజ్ఞానముకొఱకు తమిళ పదము పనికివచ్చుచున్నది. మఱియొక అనుకూల మేమనగా పెక్కు తమిళపదములు అచ్చ తెనుగుపదములుగా కనబడుచున్నవి. కొన్ని ద్రావిడ పదములు భిన్నార్థములలో కూడ ప్రయుక్తము లగుచు ద్రావిడభాషా సిద్ధాంత పరిశోధనకు స్ఫోరకముగా నున్నవి. ఇట్టివానినికూడ హెచ్చరించితిమి. ఇంతవఱకు శబ్దసేకరణను గూర్చి యైనది.

ఇక ఉచ్చారణ - ఆంధ్రులకు కన్నడములో ఉచ్చారణ ఎక్కువ కష్టముగాదు. శబ్దము చివర ప్రత్యయములు రాక బోడిగా నిలుచుట వారి భాషా స్వభావము. లిపి ఇంకను సులభము. ఇంచుమించు ఒకటే. తమిళములో రెండును కష్ట సాధ్యములు. ఉచ్చారణ యొక విచిత్ర వైఖరి. లిపి అంతకన్న విచిత్రము. పరుషాక్షరములు లేనందున క వర్గాములలో క ఖ గ ఘ లకు బదులు కకారము మాత్రమే కలదు. ఇట్లే 'చ ట త ప'లే అన్ని మిగిలిన వర్గములకును. వీనిని సందర్భానుసారముగా నుచ్చరింపవలెను. అకం (அகம் = ఇల్లు) అని వ్రాసి అహం అని చదువుదురు, ద్విత్వము వచ్చినచోటులలో పక్కం (பக்கம்) = ప్రక్క, ను యథాలిఖితముగా నుచ్చరింతురు. పఙ్కు పంకు (பங்கு = భాగము)ను పంగు అని ఉచ్చరింతురు. ఇట్టి పదములను ఆంధ్రుల తమిళోచ్చారణ కనుకూలముగా ఉచ్చారణ ననుసరించియే వ్రాసితిమి. సంస్కృతమురాని తమిళులు. 'ప్రకారము' 'ఆరోగ్యము' వంటి పదములను తమ లిపులలో వ్రాసికొని 'ప్రహారం' 'అరక్కియం' అని యనుట క్రొత్తగాదు. ఆరోగ్యస్వాము లెందఱో 'అరక్కియసామి'లై యున్నారు. ప కారమును 'ప'గను 'బ'గను కూడ ఉచ్చరింతురు. పాంపు (பாம்பு) పాంబు (పాము) అగును. వండి (బండి) వండిగాను, ఇటం (=చోటు) ఇడం గాను, కట్టి, కట్టిగాను, కడ్డిగాను, గట్టిగాను, గడ్డిగాను అగుటకు అవకాశములు గలవు. ఉప్పు మాత్రము ఉప్పే. కాని సమయానుసారము ఉబ్బు కావచ్చును. 'శ ష స'ల బాధ వర్ణనాతీతము. 'శంకర శశి శకల చూడ' యనుటకు 'సంకర ససి సకల సూడ' అనియో, 'జంగర జజి జగల జూడ' అనియో పలుకుట జగత్ప్రసిద్ధము. ఒక్క 'చ' కారమునే 'శ' 'జ' 'స'లుగా పలుకుటయు తెలిసినదే. 'పాచి - పాశి, కంజి - కంచి, కంచీవరం - కంజీవరం, చొల్లు, సొల్లు, శొల్లు.' ఇదంతయు నిట్లుండగా ఇది చాలదని అన్నిటిని మించి ழ అని యొక వింతయక్షరము తమిళములో కలదు. దాని స్థానమున నేటి కన్నడములోను తెలుగులోను ళకార డకారములు గలవు. అరటిపండుకు 'వాழప్పழం' తమిళులే చాలమంది నోరు తిరుగక 'వాళప్పళం' అనువారు గలరు. దీని యుచ్చారణ విని గ్రహింపవలసినదేగాని తెలుగులో వ్రాయుటకు తగిన యక్షరము లేదు. జ కొంత సమీపమే గాని సరికాదు. వాజప్పజం అన్న బాగుండదు. 'ద్రావిడ కజగం' అని మనవారు పలికిన వికారముగా నున్నదిగదా. ఇంగ్లీషు Zh మరికొంత సమీపము. VAZAPPAZAM. కాని ఇదికూడ వికారమే. ழ అను నక్షరమే దానికిసరి. వైష్ణవ గ్రంథములలో నీ యక్షరము మనవారికి పరిచితమే (తిరువాయ్మొழி). అట్టి పదముల సందర్భోచితముగా ழ కు ళ ను వాడితిమి. 'అకారము' 'చకారము' అని యనవలసినచోట్ల వీరు 'అగరం, చగరం' అందురు. ఉదా: తిరుక్కురళు మొదటిపంక్తి 'అగరముదల ఎழுత్తెల్లాం' (అక్షరముల కన్నిటికిని అకారము మొదటిది). ఇవన్నియు నెమ్మదిగా గ్రహింపదగినవి. తమిళులకు ఒత్తులు లేవు సరిగదా ద్విత్వాక్షరములను, సంయుక్తాక్షరములను గాని వ్రాయవలసినయెడల అర్ధాక్షరములను ముందుగా వ్రాసి అట్లే పఠింతురు. అక్క (அக்கா) అణ్ణ (அண்ணா) ఇత్యాదులను అక్‌క, అణ్‌ణ అని వ్రాయుట వారి పద్ధతి. ఉచ్చారణయు వ్రాతయు ఒకవరుసలో నున్నవి. మనము 'అన్న' అని వ్రాసినప్పుడు తర్వాత వ్రాసిన ఒత్తును

ముందు పలుకుచున్నాము. అర్ధమును అర్ దము అనిగదా న్యాయముగా వ్రాయవలెను. అదర్ము అని, వ్రాసినట్లే ఉచ్చరించిన నెంత వికారము. తమిళులుకానివారందఱును ఇట్లే వ్రాయుటయు, తమిళులు వేఱుతీరున వ్రాయుటయు లిపిపరిణామములో పరిశోధనీయాంశములు.

తెలుగులో మొన్నమొన్నటివఱకు నుండిన వలపలి గిలక (ఁ) రేఫస్థానీయము, ఇతరు లింకను వాడుచుండి నను నేడు కనబడదు. ఉదా: దర్పమును దపఁము అని వ్రాయుచుండిరి. హిందీ కన్నడాది భాషలలో నున్నది. నేటి మన విద్యార్థులు దపర్ము అని చదివి అర్థముకాక ఆశ్చర్యపడుదురు. ఇది కన్నడము చదువగోరువారు గ్రహింపవలెను. కాని యీనిఘంటువున దానిని వాడలేదు.

ఈ నిఘంటువుయొక్క ప్రయోజనము

ప్రతి నిఘంటువును గుఱించియు ఇదియొకసమస్య. బొత్తిగా (తెనుగుగాక) ఇతరభాషలు రానివారికి ఇది కొంతవఱకు చిక్కే. తమిళమునందుగాని తెనుగునందు గాని ఒకపాటి ప్రవేశముగలవారు దీని ప్రయోజనమును గుర్తింపగలరు. అక్షరజ్ఞానము, ఆ యా భాషలస్వరూపము, ఉచ్చారణాదులు కొంత తెలిసియుండవలెను. చిన్నతరగతుల పాఠ్యగ్రంథాదులను చదివి కొంత వాక్యరచన అలవఱుచుకొనియుండిన మఱియు మంచిది. అట్టివారు తెలుగు కోణమునుండి చూచునప్పుడు ముందుగా మనసున తెనుగు శబ్దమే తోచునుగాన, దానికి కన్నడ తమిళశబ్దములను చూచుకొనుటకు ఇది అనుకూలము. పైగా ఒక్క తెనుగు పదమునకు లెక్కలేని అర్థములు తెలుగులోను ఇతర భాషలయందును కూడ నుండునప్పుడు వరుసప్రకారము తెలుగర్థములను తమిళ కన్నడ పదములను ఇచ్చితిమి. ఒకయర్థమందే పెక్కుపదము లుండినప్పుడు ప్రయోక్త తన భాషాజ్ఞానము ననుసరించి సమయోచితముగా ప్రవర్తించుట కనుకూలముగా పదములను అర్థములను ప్రదర్శించితిమి. కాని బొత్తిగా ఈ యితరభాషలు రానివారు కూడ వినోదముగా ఈ నిఘంటువును చదువుచు పోయిన యెడల కూడ కొంత భాషాజ్ఞానము కలుగకమానదు. ఇట్లు పదములను గ్రహించినవారు వాక్య వ్యాసరచనాభ్యాస గ్రంథములచేత భాషాజ్ఞానము సంపాదించుకొనుటకును ఇది అనుకూలమే. మఱియొక యనుకూల మేమనగా ఇవి మూడును ద్రావిడభాషలు గాన ద్రావిడపదజాలము బోధపడి మన తెలుగుపదములే ఇతర ద్రావిడులు ఎట్లు కొన్నిటిని సమానార్థకములుగాను కొన్నిటిని భిన్నార్థకములుగాను, భిన్నోచ్చారణతోను వాడుచున్నారో తెలియును. (ఉదా: చెవి, శెవి, కివి. ఎలుక, ఎలి, ఇలి; నెమిలి, నవిలు, మయిల్ - తోగై - ఇత్యాదులు) ఫైలాలజీ విద్యార్థులకిది చాల సహాయకారి. సంస్కృతపదములను గుర్తించు నపుడు మనమీద నెంత సంస్కృతప్రభావమున్నదో ఇతరులమీద నెంతయున్నదో, ఇప్పుడు ఇతరుల భాషావాదములు ఎంతవఱకు సమంజసములో సుబోధమగును. దేశమందు కోట్లకొలదిజనులు, తమకు తెలియకయే, అప్రయత్నముగా, పరంపరాగతములైన పదములనే వాడుచుందురు. అవి చాలవఱకు సంస్కృతములుగానే యుండును. తమిళమునుండి తొలగింపరాని సంస్కృత పదములను గుఱించి తమిళసోదరులు ఇప్పుడు నూతన సిద్ధాంతములను ప్రతిపాదించుచున్నారు — ఏమనగా, ఇవి తమిళపదములే సంస్కృతమున కెక్కినవి — సంస్కృతము, అనగా లౌకిక సంస్కృతభాష ఇతర భాషలనుండి చాలపదములను గ్రహించినది, ఈ తమిళ సంస్కృత సామాన్యపదములు అసలు తమిళపదములేగాన అవి తమకు గ్రాహ్యములేయని. మంచిదే, మనకు సంతోషమే. ఈ పదములను వీరు తొలగింపరని తెలియుచున్నది. సమాధానము ఏదైనను ఫలితార్థము ప్రధానము.

ద్రావిడభాషల స్వరూపము - చరిత్ర

తెలుగు తమిళ కన్నడ మలయాళములు ద్రావిడ భాషలు. వీనికి చక్కని వాఙ్మయములు కలవు. అట్లే వాఙ్మయముగాని లిపిగాని లేక సంభాషణరూపములోనే

మొన్నటివఱకునుండి ఇటీవల లిపినిగ్రహించి వాఙ్మయాభివృద్ధి గనుచున్న తులుభాషాదులును గలవు. వీనిని తొలుత గుర్తించి ద్రావిడభాషాసిద్ధాంతమును ప్రతిపాదించిన పండితుడు కాల్డ్వెల్‌దొర. దానిని తర్వాత పెంపొందించి శబ్దతత్త్వగ్రంథములను ప్రకటించినవారు, మా మాతామహులు శ్రీ 'తాతవెల్లి మిరాదార్' శేషగిరిశాస్త్రిగారు, ఇటీవల నెందఱోపెద్దలు కృషిచేసియున్నారు. ద్రావిడపదము లనబడువానిని కొందఱు ప్రాకృతపదములని ప్రతిపాదించినను, ఆ ప్రాకృతముకూడ ఆర్యభాషాసిద్ధాంతాదులచేత సంస్కృతవర్గమునకు అనేక కారణములచేత ఇముడనందున 'ఆర్యద్రావిడభాష' లనబడు రెండు పరస్పర సంబంధములేని వర్గములుండినట్లే గ్రహింపవలసియున్నది. తమిళభాషావాదులు నేడు చెప్పునట్టి సందేహగ్రస్తపదములను—సంస్కృతములా కావాయని వదలినను, సిద్ధాంతమునకు మాత్రము లోపములేదు.

రెవరెండ్ కాల్డ్వెల్ తన Dravidian Comparative Grammar లో ఇట్లు వ్రాసినాడు "The Tamil language is undoubtedly the oldest, richest and most highly organised of the Dravidian languages".

రెవరెండ్ డా. విన్స్లో అనునతడు ఇట్లు వ్రాసినాడు — "In the sixth or seventh century before Christ, at the head of a colony of holy ascetics, we find the celebrated Agastya called the Father of Tamil. He is said to have learned it from Skanda, the second son of Siva. We are not to suppose that he formed the Tamil alphabet. The words எழுத்து (ఎழుత్తు) and சுவடி (శువడి), book are original Tamil; and show that such existed before there were any innovations from Sanskrit, which Agastya himself commenced. He formed the first Tamil grammar. It contained 12,000 sutras. All is now lost except some fragments preserved by Tholkappiyan in a grammar which bears his own name. Agastya wrote voluminonsly both in Tamil and Sanskrit."

ఇతడే ఇంకను ఇట్లు వ్రాయుచున్నాడు.— "It is said that the language of the mountaineers of Raj Mahal abounds in terms identified with Tamil and Telugu. What is more singular, the names by which the ivory, apes, peacocks, conveyed by Solomon's ships of Tarshish were known, are the same with those still used in Tamil, seeming to imply that the traders visited Ceylon or India aud obtained with these novelties their Tamil names Danta, Kapi and Togai as found in the Hebrew Bible. (దంతము, కపి, తోగై = తోక గలది = పింఛము గలది = నెమలి)... The Tamil is not a vulgar dialect. Before the principal basis of the English had a written character it was a highly polished language. Its name signifies sweetness and it is not without its claim to euphonic charms and "linked sweetness". ... Unlike several of the vernaculars of India, it is not as some have supposed, a daughter of the Sanskrit. Its alphabet differs not only in character but in sound and is more limited. Its grammar, though conformed to the Sanskrit, as far as the genius of the language would allow is still very different. It has no article, no relative pronoun, no dual number, no operative mood. It differs in its numerals, in many nouns, verbs and adverbs and in technical terms in grammar. In the declension of its nouns, the conjugation of its verbs and the arrangement of its sentences, it more resembles the Latin."

అన్ని భారతీయ భాషలును సంస్కృతమునుండి గ్రహింపగా తమిళము గ్రహింపలేదుగదా, అందుండియే సంస్కృతమునకు 31 పదములు ఎక్కినవనియు, 21 పదములు ఈ రెండుభాషలును మఱి యెచ్చటినుండియో గ్రహించినవనియు, కాల్డ్వెల్లు వ్రాసినాడు. పైగా సంస్కృతమే తమిళమునకు అక్కరలేదట. "The Tamil, the

most cultivated *ab-intra* of all the Dravidians, can dispense with the Sanskrit altogather, if need be, and not only stand alone, but flourish without its aid." ఇందులకు కారణములను తమిళ భాషావాదులు భిన్నరీతుల ఊహించినారు.

సంస్కృతము బ్రాహ్మణులభాష, తమిళమును పెంపొందించినవారు బ్రాహ్మణేతరులును జైనులునునట. తిరుక్కురళు వ్రాసిన తిరువళ్లువరు పంచమవర్ణుల పురోహితుడుట. అవ్వైయ్యారు ఆతని సహోదరియట. చింతామణి, నన్నూల్ ఇత్యాదుల రచయితలు జైనులు. పదునొకండవ శతాబ్దమున రామాయణమును వ్రాసిన కంబ మహాకవి బ్రాహ్మణేతరుడు. పెరియపురాణమను శైవ భక్తుల (63) చరిత్రలను వ్రాసిన శేక్కి ళా (ழா) రు వెల్లాళకులమువాడు. ఇట్లే పలువురు. తమిళలిపియు ఇతర భారతీయ లిపులతో సంబంధపడినదికాదట. మొహెంజోదరోలో దొరకిన చిత్రలిపి ద్రావిడులదట. తమిళమున 'వట్టెళుత్తు' అనబడు గుండ్రనిలిపి బ్రాహ్మీలిపి జన్యము కాదట. ழ (ళ్), ఱ, (శకటరేఫము) ఇత్యాదులు సంస్కృతములో లేవు. ఇట్లు ఎన్నియో చూపుదురు.

కాని వీనికి ఆక్షేపములు లేకపోలేదు. తమిళము చాల ప్రాచీనమే యనుట బైబిలులోని యుదాహరణముల వలన నిస్సందేహమే కాని, పై విషయములు పూర్తి యథార్థములు కావు. సంస్కృతము బ్రాహ్మణుల భాష కాదనుట ముమ్ముందు వివరింపబడును. తమిళ రచయితలు బ్రాహ్మణకులమువారు కాకపోయినను బ్రాహ్మణ సంస్కృతికి, భారతీయ సామాన్య సంస్కృతికి, భిన్నులుకారు. తిరువళ్లువరు బ్రాహ్మణేతరుడు కావచ్చునుగాని పంచముడో లేక చాల అధమవర్ణుడో కాడని ఇటీవల పండితుల సిద్ధాంతము. ఆతని కురళనబడు నీతిశాస్త్రగ్రంథములో గృహనీతి, లోకనీతి, రాజనీతి, కామశాస్త్రము కాకపోయిన సాంసారికమార్గము అనబడునవి మూడు భాగములుగలవు. ఇవి భారత, ధర్మశాస్త్ర అర్థశాస్త్ర వాత్స్యాయనాద్యనేక శాస్త్రముల సారమేగాక, వీనిలో రాజ్యసప్తాంగసిద్ధాంతము చక్కగా ప్రతిపాదింపబడియున్నది; సంస్కృత భాషాపరిజ్ఞాన మపారముగా కనబడుచున్నది. ఈతని చిన్ని సూత్రప్రాయమైన గ్రంథమును గ్రహించి ఆ యా గ్రంథకారులు తమతమ గ్రంథములను పెంచి వ్రాసిరనుటకన్న ఆతడే సంస్కృత వాఙ్మయసార మనదగిన గ్రంథమును తమిళములో రచించెననుట యొప్పును. వళ్లువశబ్దము వల్లభశబ్దభవమనియు, ఇతడు రాజనియోగియో, సామంతప్రభువో, అమాత్యుడోయని మహాపండిత రాఘవయ్యంగా రనువారు వ్రాసినారు. అవ్వైయారు ఈతని సోదరికాదు, ఎవరో, అని తేలినది. జైనరచయితలు ఇతరత్ర ప్రాకృతము నభిమానించినవారు తమిళనాడులో తమిళమున వ్రాసినారు. వారి మతమును సంస్కారమును మగధదేశమందును పాటలీపుత్రమందును వర్ధిల్లి దక్షిణదేశమునకు వచ్చినట్టివే గాని ఇక్కడ పుట్టినట్టివికావు. మఱి, ఇతర రచయితల నాటికి సంస్కృతముయొక్కయు, సంస్కృత కావ్యముల యొక్కయు ప్రభావము దేశమందు చక్కగా వ్యాపించిన తర్వాతివిగాని ముందువిగావు. తమిళశైవసిద్ధాంతమందలి శాస్త్రీయపదజాలము సంస్కృతమయము. కాబట్టి వీరిని ప్రస్తావించుటవలన ప్రయోజనములేదు.

నేటి తమిళలిపి అశోకుని బ్రాహ్మీలిపినుండి క్రమపరిణామమందినదేగాని వేఱుగాదని ఇటీవలి సిద్ధాంతము. ழ ఱ ల భాషకు తగినట్లు మధ్యకాలమున నిర్మించుకొన్న నూతన చిహ్నములు. అట్లే ఎ ఏ ఐ ల, ఒ ఓ ఔ ల హ్రస్వరూపములును. మొహంజోదరో హరప్పల లిపి యొక్క అంతు తేలలేదుగదా. వీని వివరము ఈ యుపోద్ఘాతము చివర లిపి చరిత్రలో వివరింపబడియున్నది.

ఇట్లు చారిత్రకదృష్టితో చూచినయెడల తమిళమందు సంగంవాఙ్మయ మేర్పడునాటికే సంస్కృతపద జాలము కనబడుచున్నది. ఈ భాషాశాస్త్రసిద్ధాంతములు తరచి చూడను చూడను, గందరగోళముగానుండి తుదకు

ఘట్టకుటీప్రభాతన్యాయమున, విధిలేక, పాతసిద్ధాంతమునకే వచ్చుటయు జరుగుచున్నది. సంస్కృతము బ్రాహ్మణుల భాష, ద్రావిడము బ్రాహ్మణేతరులది అని యొకవైపు చెప్పుచునే, సంస్కృతములోనికి ద్రావిడపదములు చొచ్చినవని చెప్పుచు మరల ద్రావిడభాషయు వాఙ్మయమును సంస్కృతముచేత అభివృద్ధియైన వనుచున్నారు.

"The Tamil has cartainly been greatly enriched from the Sanskrit and has barrowed from it some letters, rather, however, as a convenience than necessity. There is no reason or rejecting this aid, within proper bounds. By it the language has become copious, as before. It was precise, philosophical and energe - tic ... " (Bhavanandam Pillai, Tamil Dictionary) Vocabulary అను శీర్షికక్రింద వీరే ఇట్లు వ్రాసినారు.

"We have to consider those phases of our language that call for speedy reform; and the first of these that demands our foremost atten - tion is the vocabulary of our language. Though it is now difficult to decide what the character of the vocabulary of primitive Tamil was in those prehistoric times when the light of Sans - krit civilisation had not reached it, we have reasons to think that it indicated a life which, though not highly civilised, was surely far from being savage. Later on when the whole of Southern India was swept over by a wave of Sanskritic civilisation, which had begun to enliven every nook and corner of the land, the Tamil language very wisely and discreetly bent its head to the overwhelming force of the new influence and allowed itself to be streng - thened and vivified and improved by it. But long after, when our country was invaded and occupied by tho Mussalmans from the North and the land was flooded by a flux of new words relating to the Judicical and revenue administration of the country which these con - querors had the privilege to overhaul and manage, we find that the portals of our literary language were firmly closed against these alien words and admittance was stoutly refused. The spoken language on the other hand ... began to admit them freely into its fold ... ... a difference which has today widened into a gulf of almost impassable breadth ... ... Again, when after many centuries ... we find the same state of affairs: the literary language is obstinately as ever refusing admission to foreign words and the spoken dialect is freely adapting itself to the new environment. The question now is: How are we to make up the differnce between the spoken and the written language? There are only two courses open; one is to make the language weave out of its own bowels new compounds that would convey the new ideas now claiming expression in our language and the other is to import unhesitatingly the ready - made words from other languages" అని వ్రాసి యీ విషయమును కూలంకషముగా చర్చించి తుదకు వ్యావహారికభాషా ప్రవాహములో తత్తద్భాషానుగుణ్యమైన ఉచ్చారణను పొంది (అనగా తత్సమమో తద్భవమో ఐ) మన భాషలలో కొంతకాలమునుండియు ఊతగొని నిలిచిపోయిన పదములను గ్రహింపవచ్చునని తేల్చినారు. ఎందులకనగా, నిత్యజీవితములో జనులు, కవులును పండితులును కారుగాన, క్రొత్త వస్తువులును వానితో క్రొత్త పదములును వచ్చినప్పుడు వానికి తమ భాషనుండి నూతన పదములను కల్పించుట ఎఱుగరు. అన్యదేశ్యములనే తమ కనుకూలముగా మార్చి గ్రహింతురు. శ్రీపిళ్లెగారు ఇంకను ఇట్లు వ్రాసినారు.

"Today about 200 Urdu words and half as many English words await admis - sion into the Tamil language. A carefull analysis of few of these given below will show clearly that all of them are highly indispensable to us, and it is not possible to carry on any decent conversation or transact any daily business without them. Of words relating (1) to Law,

we have:—*cutchery*, *vakil*, *jamin*, *asal* etc., from Urdu sources; and *judge*, *magistrate*, *appeal*, etc., from English: (2) relating to Revenue:— *tahsil*, *munsif*, *sircar* etc., from Urdu; and *collector*, *clerk*, etc., from English; (3) relating to Arts and civilizasion:— *rail*, *ticket*, *station*, *motor* etc., from English."

ఇట్లువ్రాసి తమిళలిపికి సంస్కరణావశ్యకతకలదా, f అను నక్షరము fiddle, funnel మున్నగువానిని ఉచ్చరించునప్పుడు చేర్చుకొనవలదా యనుటను చర్చించి, ఆంగ్లేయులు మన అరిసిని (తమిళములో బియ్యము) rice అనియు, తంజావూరును టాంజోర్ అనియు, చోళమండలమును Coromandal అనియు మార్చినట్లే 'phonological methods' ననుసరించి మార్చిన పరవాలే దన్నారు. సంస్కృతపదములను గుఱించి.... even these words have had to pass through the process of phonological changes, we should, therefore, take the loan words as we find them used by the people, as they are modified in the current of our language wherein their pricking points are worn off, their angularities removed and their surface is polished."

కాని చివర ఖ గ ఘ ఇత్యాది, తమిళమునలేని యక్షరములను తెచ్చుకొనుట మంచిదన్నారు. తమిళక (க) కారమునకు అడుగున చుక్కలనుపెట్టి க̣ க̤ க̤̣ ఖ గ ఘ లుగా ప్రతిపాదించినారు. ఇప్పుడు చాలమంది సంస్కృత శ్లోకములను ఇట్లే వ్రాయుచున్నారు. ఇంత కన్న గ్రంథాక్షరములనుండి గ్రహించుటయే మంచిదికాదా. (గ్రం. అక్షరములకు ఈ పీఠిక చివర చూడుడు) F, f కు ఇప్పుడు తమిళులు ஃ అను తమ (అక్ - అహ్) నే వాడుచున్నారు. క వర్గమువలెనే మిగిలిన వర్గములకును ఈ పద్ధతి అనుసరింపబడుచున్నది.

ఇదంతయుచూడగా సంస్కృతము, అదెట్టిదైనను, తప్పనిసరియని తేలుచున్నది. తమిళమునకే సంస్కృతము పనికివచ్చినప్పుడు ఇతరులమాట అదెంత. మదరాసు విశ్వవిద్యాలయమువారి Tamil Composition Committee Report 1925 లో నిట్లుకలదు..—"Resolved that the borrowing of foreign words be allowed in Tamil ..... Note - In this resolution borrowing from Sanskrit is not looked upon as borrowing from a foreign source." కాని ప్రస్తుతము భాషాప్రయుక్త రాష్ట్రములు వర్ధిల్లుట కారంభించి ప్రాంతీయాభిమానము చిత్రవిచిత్రగతులను ప్రదర్శించుచుండుటచేత ఆయాప్రాంతీయులకే అర్థముకాక, దిగ్భ్రమగొలుపు పదజాలము ఉత్పత్తి యగుచున్నది. ఇందు రాజకీయముండుటచేత వానికి కొంత కాలము గడచినగాని నిఘంటువుల కెక్కు ప్రామాణికత రాదుగాన ఇట్టి పదములను ఇందు గ్రహింపలేదు.

ఇప్పుడు కొంత సంస్కృతాంధ్ర ద్రావిడ కర్ణాటక భాషలయు దేశములయు చరిత్రను దిక్ప్రదర్శనముగా చూచుట మంచిది. వాని పరస్పర సంబంధము తెలియును; శబ్దముల మూలరూపముల నన్వేషించువారికి పెద్దపెద్ద మూలాధార నిఘంటువులను చూడగోరువారికిని ఆసక్తి జనకముగా నుండును.

మన భాషలు

నేడు భారతదేశమందు ప్రధానభాషలుగా మన మనుకొను సంస్కృత ద్రావిడములలో ప్రాచీనతమము తమిళముగానే కనబడుచున్నది. ఇచ్చట సంస్కృతమనగా లౌకికసంస్కృతమునే గ్రహింపవలెను. మలయాళము మొన్నటివఱకును తమిళములో అంతర్భాగము. తమిళమునకు తర్వాత, దాదాపు క్రీ. శ. ఐదవ, లేక, ఆఱవ శతాబ్దమున కన్నడమును, ఏడవ శతాబ్దమునుండి తెలుగును కనబడుచున్నవి. వీనిలో ఎనిమిదవ శతాబ్దమునుండి కన్నడమందు వాఙ్మయమును, పదునొకండవ శతాబ్దము నుండి తెనుగునందు వాఙ్మయమును కనబడుచున్నవిగదా, ఇందులో తెలుగు ఆంధ్రమేయైయుఁడినయెడల శాతవాహనుల కాలమునుండియు దీనికి వాఙ్మయముండి యుండ

వలదా? కానరాదుగదా! మఱి, ఏయితరభాషకును కానరాని - ఆంధ్రము తెలుగు అను - రెండు పేర్లు మనభాషకెందుల కేర్పడెనో. ఇది పరిశోధింపదగినదిగదా. ప్రాచీనాంధ్ర శాతవాహనులకు ప్రాచీన తమిళులు (సంఘం వాఙ్మయమునాటివారు) సమకాలికులు కాబట్టియు, నాటికి సంస్కృతము లౌకికవ్యవహారశాసనాదులభాషగా కనబడదు కాబట్టియు ఈ కాలమునుండియే ప్రారంభించుట మంచిది.

ప్రాచీనాంధ్ర శాతవాహనులు క్రీ. పూ. దాదాపు 240 నుండి, లేదా కొందఱి ననుసరించి 270 నుండి, దక్షిణాపథమును పరిపాలించినను వారు ప్రాకృతభాషనే ఆదరించిరి గాని సంస్కృతమును ఆదరింపలేదు. కథాసరిత్సాగరములోని గుణాఢ్యుని కథను మాటవరుసకు నమ్మినను (నాకు నమ్మకము లేదు. చూ. నా వ్యాసము, 'కథాసరిత్సాగరమునకు మూలమేది? భారతి 1960 జూన్) గుణాఢ్య శర్వవర్మల ప్రతిజ్ఞలచేత సంస్కృతమందు పండితుడైన శాతవాహనమహీపతి బృహత్కథకు సంస్కృతానువాదము వ్రాయింపక, లేదా, తానైనను వ్రాయక, ఆ పైశాచీ బృహత్కథనే, యథాతథముగా, పైశాచియందే లోకమందు ప్రచారము చేయించుట ఆశ్చర్యముగదా!

లౌకిక సంస్కృతవాఙ్మయ మెప్పుడు ప్రారంభమాయెనో తెలియదు గాని, శాసనములలో మాత్రము సంస్కృతము క్రీ. శ. రెండవ శతాబ్దమునకు ముందుండిన నిదర్శనములు కానరావు. పాణినీయాది వ్యాకరణములును, కౌటిలీయార్థ శాస్త్రాదులును కొన్ని క్రీ. శ. మునకు ముందుండినవేమోగాని మిగిలిన వాఙ్మయమంతయు తర్వాతిదిగానే కనబడుచున్నది. మఱి లౌకికసంస్కృతము చాల ప్రాచీనమై యుండినయెడల అశోకుని కాలమునుండిగాని చంద్రగుప్తుని కాలమునుండిగాని ఎక్కడను మందుకొఱకైను రెండు పంక్తులు సంస్కృతము శాసనములలో కనబడదా!

సంస్కృతభాషయొక్క ప్రారంభకాలము

వైదిక వాఙ్మయమునకును లౌకిక సంస్కృతవాఙ్మయమునకును నడుమ కొన్నివందల సంవత్సరములు, బౌద్ధ జైనమత ప్రచారములచేత ప్రాకృతభాషలు వర్ధిల్లినవి. సంస్కృతభాష యొకటియుండి దానిని మాని ప్రాంతీయ భాషలలో బౌద్ధులును జైనులును ప్రచారమొనర్చిన ట్లొక దురభిప్రాయము లోకములో ఏర్పడియున్నది. ప్రాకృతాదుల సంస్కరణమే సంస్కృతభాషకు పునాది. ప్రాకృతమే మార్పుచెంది సంస్కృతమైనదని మన యాలంకారికులు చెప్పుచున్నారు.

"సకల జగజ్జన్తూనాం వ్యాకరణాదిభి రనాహిత సంస్కారః సహజ వచనవ్యాపారః ప్రకృతిః; తత్ర భవం, సైవవా ప్రాకృతమ్. 'ఆరిసవ ఆణేసిద్ధం దేవాణమ్ అద్ధమాగహో వాణీ' ఇత్యాది వచనాత్ ప్రాక్ పూర్వంకృతం ప్రాకృతం, బాలమహిళాది సుబోధం సకల భాషానిబన్ధనభూతం వచనముచ్యతే. మేఘనిర్ముక్తజలమివ ఏకస్వరూపమ్. తదేవచ దేశవిశేషాత్ సంస్కార కరణాచ్చ సమాసాదిత విశేషం సత్ సంస్కృతా దుత్తర విభేదా నాప్నోతి. పాణిన్యాది వ్యాకరణోదిత శబ్దలక్షణేన సంస్కరణాత్ సంస్కృతముచ్యతే. తథాచ ప్రాకృతమేవ కిఞ్చి ద్విశేషలక్షణా న్మాగధికా భణ్యతే .... ప్రాకృతమేవ కిఞ్చిద్విశేషాత్ పైశాచికమ్ ... ... శూరసేన్యపి ప్రాకృతభాషైవ.... ....తథాహి ప్రాకృతమే వాపభ్రంశః స ఏవాన్యై రుపనాగ రాభీర గ్రామ్యత్వభేదేన త్రిధోక్తః. తన్నిరాసార్థ ముక్త భూరిభేద ఇతి. కుతః? దేశవిశేషాత్ కారణాత్. తస్య లక్షణం లోకాదేవ సమ్య గవసేయం."

"ఇట్లు ప్రాకృతమే మార్పుచెంది సంస్కృతమాయెనని పెద్దలు చెప్పియున్నారు." అని మా తాతగారు శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు తాము వ్రాసిన 'ఆంధ్ర వ్యాకరణ సర్వస్వ తత్త్వము'లో పుట 20 లో వ్రాసియున్నారు.

సంస్కృతమును ఏకొద్దిమంది పాణిన్యాదిపండితులో వాడుకొనుచుండి, వారికడనుండి అది ఆసేతుహిమాచలము దేశవ్యాప్తముగా ఆదరింపబడుటకు కొన్నిశతాబ్దములు పట్టియుండవలెను. మనపురాణములలోని విషయములు చాల పురాతనములేయైనను అవి లౌకికసంస్కృతభాషలో క్రీ.శ. మూడవశతాబ్ద ప్రారంభముననో కొంత తర్వాతనో వ్రాయబడియుండవలెనని చరిత్రకారమతము.

మఱియొకరహస్యము బయలుపడుచున్నది. దేశమందు ప్రాకృతాదులు సర్వవ్యాప్తములుగా నుండిన కాలముననేగదా తమిళముకూడ వర్ధిల్లినది. తమిళమును ప్రాకృతాదులలో వ్యాకర్తలుగాని ఆలంకారికులుగాని చెప్పలేదు. భరతనాట్య శాస్త్రిమందలి భాషానిబంధనములో పాత్రలకు ప్రాకృతాది పాత్రోచిత ప్రాంతీయభాషాప్రయోగాది సందర్భములలో ద్రావిడభాషను చెప్పియున్నాడు. తమిళములో కూడ ప్రాకృతాదులవలె ద్వివచనములేదు. ద్రావిడ భాషలలోను లేదు, 'తెలుగుంబ్రాకృతభంగిన బలియుటచే నేకవచన బహువచనంబులగాని ద్వివచనంబులు లే'వని విన్నకోటపెద్దనాద్యాలంకారికులు చెప్పియేయున్నారు. తమిళమునుండి సంస్కృతమునకు పదములు ఎక్కియుండునని ద్రావిడభాషా పరిశోధకులు చెప్పుచున్నారు. మఱియన్ని ప్రాంతీయభాషలనుండియు గ్రహింపబడి సంస్కరింపబడియుండినది వాస్తవమైనయెడల ఇందాశ్చర్యమేమి? తమిళప్రాకృత సంబంధములు పరిశోధనార్హములు.

ఆంధ్రశాతవాహనులకు సమకాలముదిగా కనబడు సంఘం వాఙ్మయములో శాలివాహన సప్తశతిలోని భావములు చాల కనబడుచున్నవి — అహనానూరు పురనానూరు ఇత్యాదులవలె నిదియు సంకలన గ్రంథముగదా. మామూలనారను సంఘకవి శాతకర్ణులను (నూత్రువర్ కన్నర్) పేర్కొనుచున్నాడు, మౌర్యులు దుష్టులన్నాడు (వంబమోరియర్). ఇదికూడ పరిశోధింపదగినది.

భారతదేశమందు ఆసేతుహిమాచల పర్యాప్తముగా రాకపోకలు, రాజకీయాదులు, వాణిజ్యవ్యాపారములు జరుగుచుండినందున పదజాలము వ్యాపించియుండువనుటలో సందేహముండనక్కరలేదు. క్రీ. పూ. 300 ప్రాంతముననే చంద్రగుప్తమౌర్యుని యాస్థానమునకువచ్చిన గ్రీకు రాయబారి మెగాస్తనీసు, పాండ్యులను, పాండ్యకవాటమును పేర్కొన్నాడు. ఈ కవాటము పాండ్యుల రాజధాని. తమిళములో దీనిపేరు కపాడపురం. మూడుసంఘములలో రెండవసంఘము వెలసినచోటు, అశోకుడు తన శాసనములలో దక్షిణప్రాంతీయులనుగా పాండ్య చోళ కేరళపుత్ర సత్యపుత్రు లనువారిని పేర్కొనెను. క్రీ. పూ. 165 లో కళింగఖారవేలుడు తనకు పశ్చిమముననుండిన శాతవాహనులను జయించుటయేగాక, తన కాలమునకు దాదాపు వంద సంవత్సరముల నుండియు సంయుక్తరాజ్యములుగా కలసియుండి మహాసముద్రములమీద నౌకావ్యాపారము చేయుచుండిన చేరచోళపాండ్యప్రభువుల సముద్రాధిపత్యమును తన నౌకాబలముచేత ధ్వంసమొనర్చెనని శాసనము ప్రతిష్ఠించియున్నాడు. ఇదంతయు ప్రాకృత వాఙ్మయకాలము.

శాతవాహనుల పతనానంతరము క్రీ. శ. మూడవ శతాబ్దమున పల్లవులు తలయెత్తి సంస్కృతము క్రమముగా దేశవ్యాప్తమైనది. సంఘం వాఙ్మయమున పల్లవుల ప్రస్తావన బొత్తిగా లేదనియు అందుచేత వారు తలయెత్తుటకు ముందే సంఘం వాఙ్మయము పూర్తియైనదనియు తమిళ పండితుల యభిప్రాయము. అదిమొదలు దేశపర్యాప్తముగా సంస్కృతము అభివృద్ధికాగా తమిళముయొక్క పురోగమనము కొంత మందగతి చెందినది. పల్లవ మహేంద్రవర్మ వఱకును జైనులు తమిళదేశమున రాజాదరము నంది యుండిరి. అటుతర్వాత శైవులు రాజులను తమ మతమునకుత్రిప్పి క్రమముగా దేశమందు జైనమతమునకు పలుకుబడిలేకుండ జేసిరి. పల్లవుల రాజధాని కాంచీనగరము. వీరు తమిళమును ఆదరింపలేదుగదా, మఱి ఆంధ్రదేశమునుండి

తమిళదేశమునకు **వ్యాపించినవారు** వీరు. బలవంతులై చేరచోళ పాండ్యులను జయించి సింహళపర్యన్త వ్యాప్త సామ్రాజ్యమును జయించుటయేగాక ఉత్తరమున కర్ణాటకులైన చాళుక్యులతోను తూర్పున వేంగిచాళుక్యులతోను యుద్ధములు చేయుచుండిరి. వీరు తమిళులు కారనియు చేరచోళ పాండ్యులే తమిళులనియు తమిళపండితుల యభిప్రాయము. ఇట్లుండగా ఆశ్చర్యకరముగా, ద్రావిడశబ్దము ఇతరులకెవరికిని అన్వయింపక ఒక్క పల్లవులకుమాత్రమే అన్వయించుచున్నదని కీ. శే. శ్రీ ముట్లూరి వెంకట్రామయ్యగారు (నామిత్రులు) చిరకాలముక్రిందనే ప్రకటించిరి. Journal of Oriental Research ఈ విషయమునే ఇటీవల శ్రీ డా. రమేశన్‌గారు బలపఱచిరి. (చూ. హైద్రా. శాసన.) ఇది వాస్తవమైనయెడల తమిళ ద్రవిడశబ్దములు భిన్నార్థకములా యను పెద్ద సందేహము కలుగునుగదా! మనకిచట ప్రధానము పల్లవులకాలమున దేశమందు సంస్కృతము వ్యాపించి లెక్కలేని సంస్కృతపదములు తమిళములో ప్రవేశించిన విషయము.

లౌకిక సంస్కృతవ్యాప్తిని గుఱించి ఇప్పుడు వివరింపవలయును. తమిళములో ప్రవేశించిన సంస్కృతపదముల చరిత్ర పరిశోధింపదగినదే గాని సంస్కృతము మాత్రము బొత్తిగా కల్తీలేనిభాషయని జెప్పజాలము. కాళిదాసునాటికే అన్యదేశ్యములు ప్రవేశించినట్లు తెలియుచున్నది. యవనులును హూణులును కాళిదాసునకు చాలముందే మన దేశమందు ప్రవేశించిరిగదా. 'కేంద్రము', 'జామిత్రము' ఇత్యాదులు గ్రీకుపదములే. ఆంగ్లమున సింహమునకు Lion అను పదమునకు సరియైన 'లేయ' అను పదము మన జాతకగ్రంథములలో ప్రవేశించియున్నదిగదా. సింహరాశిని 'లేయ' అన్నారు. "క్రియ, తాబురు, జితుమ, కుళీర, లేయ, పథోన, జూక, కౌర్పాఖ్యాః తౌక్షిక ఆకోకేరోహృద్రోగశ్చాన్త్యభంచేత్థమ్" (వరాహమిహిరుడు.) తర్వాతకూడ మహమ్మదీయులకాలమున 'సుల్తాను' అనునవి 'సురత్రాణ' శబ్దముగా మాఱివచ్చినది. శ్రీకృష్ణదేవరాయలు 'హిందు సురత్రాణో దుష్టశార్దూల మర్దనః' అనబడినాడు. హిందూశబ్దముకూడ మనదికాదు. ఈ విషయమును కిట్టెల్ పండితుడు తన Kannada - English నిఘంటువులో నిట్లు వ్రాసియున్నాడు (Preface to the First Edition p. 28)

"Kumarila Bhaṭṭa who lived about 800 A. D., says in his Tantravarttika (see Dr. A. C. Burnell in the Bombay Indian Antiquary, No. for October, 1872) 'It is now considered (as regards) words which are not known to the inhabitants of Āryāvarta, if they have a meaning known to the Mlecha, is that to be accepted or not?' He suggests (but only to reject the notion) that by application of affixes etc, it may be passible to convert them into Samskrita words, and gives the following examples; *cor*, boiled rice (i. e. T *coru*) *nader.*, way (i. e. K. M. *nade*, T. *nadai*) *pāmp*, snake (T. *pāmbu*, K pāvu, etc.) *āl* a person (D. *āl*) she (Te.) and *vir*, belly (T. vayiru, K. *basiru*, etc.) ఇచ్చట కిట్టెల్‌గారి అధోజ్ఞాపిక - 'Of these five Dravida terms vair is probably *vera*, the body, of Samskrita Dictionnaries'). What Kumarila suggested had been done somehow before and was done so alter - wards; on the other hand there are twentyone words, the so - called Tatsamas, which, as it seems, are acknowledged by Pandits to have been introduced into Samskrita from Dravida without undergoing any alteration (పుట 29 కిట్టెల్‌గారి రెండవ యధోజ్ఞాపిక - They are the following: anka, angana, atta, kankana, kote, ganda, galla, gāla, goni, tala, torana, patta, bandi, bala, bila, manca, mani, malla, male, lata, sabala. They are different from the so - called Samskrita words) As a rule, however, the Aryas in adopting a Dravidian word changed it considerably in order to suit it to their tongue and whenever such a word was imperfectly understood or negligently reproduced, the change naturally became still greater. It is more than probable that Samskrita

borrowed a number of words also from Dravida tribes the dialects of which are unknown to us, so that in such a case it becomes very difficult and even impossible to trace their origin." (ఇచ్చట సగముపుట నిండుగ ఒక యధోజ్ఞాపికలో చాల పదముల నిచ్చినారు.)

మరల దేశచరిత్రను చూతము. పల్లవులు తొమ్మిదవశతాబ్ది ప్రారంభకాలముననో పదవశతాబ్ది కాలముననో బలహీనులై పతనమందగా చోళరాజులు తలయెత్తిరి. వీరికాలమున శైవమతము వైభవముతో వెలయుచుండగా వైష్ణవమతము తలయెత్తి మరల తమిళభాషకు ప్రాధాన్యమీయసాగినది. చోళులు క్రీ. శ. 950 ప్రాంతమునుండి 1250 వఱకు పాలించి, ఆర్యావర్తముదాక దండయాత్రలు చేసి లయమొందిరి. వీరి క్షీణకాలమున పాండ్యులు తలయెత్తిరిగాని ఇంతలో మహమ్మదీయ దండయాత్రలు దేశమును కళవళపెట్టి, గొప్పగొప్ప రాజ్యములను కూల్చి, మధురలో ఒక మహమ్మదీయ సుల్తాను రాజ్యస్థాపనకు దారితీసినవి. ఇంతవఱకు ఎందఱో రాజపుత్రులు, వారియాశ్రితులైన బ్రాహ్మణ బ్రాహ్మణేతర కుటుంబములు దక్షిణదేశమునకువచ్చి స్థిరనివాసము లేర్పఱచుకొని తమ సంస్కృతిని, నూతన పదజాలమును అన్ని భాషావర్గముల వారికిని ఇచ్చినవి.

ఈ కాలమునకు సరిగా దక్షిణాపథ చరిత్రను సంగ్రహముగా చూచుట మంచిది. ఆంధ్రులును కర్ణాటకులును ఆదిలో భిన్నులుగారు. ఆంధ్ర శాతవాహనులవలన ఆంధ్రత్వము వచ్చినట్లే వారి శాతకర్ణి శబ్దమునుండి 'కర్ణినాడు' కర్నాడు, కన్నాడు, కర్ణాటక శబ్దములు వచ్చియుండవలె వని కొందఱు ఆంధ్రులైన పెద్దల యభిప్రాయము. ఆకర్ణినాడు ఆంధ్రదేశమందలి కర్నూలు మండలాంతర్గతమని కూడ తెలుపుచున్నారు. ఇందులకు అనుగుణముగా తెనుగు తెలుగుపదములు జాతిపరముగాగాని దేశపరముగాగాని ఎచ్చటను ఈ ప్రాచీనకాలమున కానరావు. దాదాపు క్రీ. శ. పదవ శతాబ్దమువఱకు తెలుగన్నమాట వినబడదు. శాతవాహనులనుండి ఇంతవఱకు ఇన్నిశతాబ్దములకాలము ఆంధ్రభాషకును వాఙ్మయమునకును ఒక పరిణామకాలము. సాతవాహనులనాడు కన్నడమను పేరుగాని తెలుగను పేరుగాని రెండును లేవు. వారితర్వాత దక్షిణాపథమునందు తూర్పుభాగమును సాలంకాయన విష్ణుకుండిన ఇక్ష్వాకు పల్లవ ప్రభృతులు పాలించిరి. పల్లవులు కాంచీనగరమున చేరి తర్వాత గొప్పవారైనవిషయము ముందే గ్రహింపబడినదిగదా. ఇట్లే సమకాలికముగా పశ్చిమభాగమునవెలసిన రాజ్యములు నల మౌర్య కదంబ గాంగ చాళుక్య రాష్ట్రకూటాది రాజకుటుంబములవి. వీరిలో బాదామిరాజధానిగా చాళుక్యులు విజృంభించి తూర్పున కళింగమువఱకు నుండిన ఆంధ్రదేశమును జయించి, వేంగియందొక చాళుక్యరాజవంశశాఖను స్థాపించిరి. ఇది క్రీ. శ. ఏడవశతాబ్ద ప్రారంభకాలమున జరిగినది.

ఇంతవఱకును ఎక్కడను కన్నడమను పదముగాని తెలుగను పదముగాని కానరాదు. ఇది చాల విచిత్రము. కాని ఈ రెండింటిలో కర్ణాటమను పదము కొంత ముందుగా కనబడుచున్నది. అతిప్రాచీన ప్రయోగము శిలప్పదిగారములో కలదు. కాని అందలి కథనుబట్టి ఆ పదము వాస్తవముగా మూలకవి ప్రయుక్తమా లేక ప్రక్షిప్తమాయని సందేహము కలుగుచున్నది. కథలోను కొంత విచిత్రము కలదు. శేరన్ (చేర - కేరళ - దేశపురాజు) కన్నగికి శిలాప్రతిష్ఠ చేయుటకు హిమవత్పర్వతమునుండి చక్కని శిలను తెప్పించుటకు ఆర్యావర్తముమీదికి దండెత్తగా, ఆతని సైన్యములు పశ్చిమసముద్రతీరముననుండిన కరూరునుండి నీలగిరికివచ్చి అచటినుండి మహావిజయమునకు బయలుదేఱినవట. వీరికి కర్ణాటకులు, ఓవియరు(?)కుడగరు(?) సహాయపడిరట. ఆంధ్రులు దారియిచ్చిరట, మాళవపాలకులైన 'నూఱ్ఱువర్ కణ్ణర్' లు (నూటివారు కణ్ణరులు = శాతకర్ణులు) సహాయపడగా, తమిళసైన్యములు గంగను దాటి (ఎచ్చటనో ?) 'కనకన్' 'విజయన్' అను ఆర్య

రాజులను 'కుయిలాలువం' (?) అనుచోట జయించి, వారి తలలమీద కన్నగికొఱకై గ్రహించిన శిలను మోయించుచు తమిళనాడుకు తెచ్చినాడట, ఆ రాజు శేరన్ శెంగుట్టువన్ అనునతడు. ఆయూరేగింపు చోళపాండ్య రాజ్యములగుండ పోయినదట. పిదప ఆరాతిలో కన్నగిప్రతిమను చెక్కించి కరూరులో గుడికట్టించి అందులో ఆరాజు దానిని ప్రతిష్ఠించి నాడట. ఆ యువత్సవమునకు సింహళపురాజు గజబాహువు (క్రీ. శ. 177-199) వచ్చియుండినాడనుటవల్ల దీని కాల మును క్రీ. శ. రెండవ శతాబ్దముగా నిర్ణయించినారు చరిత్ర కారులు. ఇదంతయు శిలప్పదిగారపు పాటగాని (కట్టుకథ గాని) చరిత్రకాదని కొందఱి యభిప్రాయమని శ్రీ డా టి. పి. మీనాక్షిసుందరంగారు వ్రాసియున్నారు. ఇందలి కరు నాడగర్ ఎవరో? రెండవ మూడవ శతాబ్దములనడుమ దక్షిణాపథమందు శాతవాహనులుతప్ప ఇతరులు లేరుగదా. శాతవాహనుల సమకాలిక గ్రంథమైనచో చారిత్రక వివర ములు చక్కగా నుండవలదా. గజబాహువు పేర్కొన్న వాడు శాతకర్ణి ఎవడో చక్కగా తెలుపవలదా? ఈ సాక్ష్యము అనుమానాస్పదము.

చాళుక్యులు పాలించినదేశము కర్ణాటకమని కన్నడ పండితుల యభిప్రాయము. కాని వారి శాసనములలో ఈ పదము లేదు. మహాభారతమునందును పురాణములలోను కలదుగాని ప్రక్షిప్తముగా నుండును. ఆరవ శతాబ్దమున వరాహమిహిరుని బృహత్సంహితలో కలదు. దానికి సమ కాలికమైన కదంబ ప్రథమ విష్ణువర్మ శాసనమందు 'వైజయన్తీ తిలక సమగ్ర కర్ణాట భూవర్గ' అని కలదు. సంస్కృతనాటకములలో, పెక్కుగుణములలో విచిత్ర మైన, మృచ్ఛకటియందు కర్ణాటకకలహ మను పదము కలదు. తర్వాత నృపతుంగబిరుదాంచితుడైన ప్రథమా మోఘవర్షుని (క్రీ. శ. 814-877) కవిరాజమార్గములో స్పష్టముగా కావేరినుండి గోదావరి వఱకు గల దేశమందు మధురమైన కన్నడభాష కలదని చెప్పబడియున్నది. చూడగా బాదామిచాళుక్యులు పాలించిన దేశమునకు కర్ణాటక దేశమని పేరుండినట్లు తెలియుచున్నదని శ్రీ H. C. రాయ చౌదరిగారు వ్రాయుచున్నారు. (Geography of the Deccan - Early Histry of the Deccan Vol I p. 40) కాని వీరే ఇంకను చర్చించి, పైని పేర్కొన్న 'సమగ్ర కర్ణాట భూవర్గ' మేనో స్పష్టముగా చెప్పుటకు సాధ్యము కాదనియు, కొందఱు శ్రీశైలప్రాంతీయ కర్ణవిషయమే ప్రాచీన కర్ణాటకమని వ్రాయుచున్నా రనియు (శాతకర్ణ+ నాడు, కర్నాడు, కన్నాడు) కాని అది కుదురదనియు, కరినాడు అనగా 'నల్లమట్టినేల' యనియు, కొందఱు కన్నడాభిమానులవలెనే పై గ్రంథమందు వ్రాసియున్నారు.

ఈ కన్నడ విషయమును మొదట ప్రతిపాదించినవా రెవరోగాదు, మనవారే శ్రీ డా. నేలటూరు వెంకటరమ ణయ్యగారు. JOURNAL OF ANDHRA HISTORICAL RESEARCH SOCIETY Vol XI P. 89-99 లలో వీరు విపులముగా చర్చించి ఇట్లు నిర్ణయించినారు.—
The United Andhra kingdom must have acquired the name of Karnata (Kannadu) from the original home of the Satakarnis at the foot of the Srisaila mountain. It must have been in this manner that the Telugu and Kannada countries came to obtain the common name of Karnata. There is nothing improbable in this. Instances of large areas obtaining their names from small districts and ruling families are not unknown ...... Karnata, which generally denoted the Canarese country in the 14 th cen., became the designation of the whole of South India upto Rameswaram with the expansion of Vijayanagara."

కరినాడను నది నల్లమట్టినేల యనుటకు ఎక్కడను ప్రమాణము లేదు. పై రాయచౌదరిగారే ఈ క్రింది శ్లోక మును (కన్నడవాదులవలెనే) ఉదాహరించి అందలి 'కృష్ణ వర్ణము' నల్లభూమికి సంబంధపడిన దన్నారు.—

"విఖ్యాతకృష్ణ వెణ్ణా తైలస్నేహోపలబ్ధ సరలత్వే
కుంతలవిషయే నితరాం విరాజతే మల్లికామోదః"

ఇందు శ్లేషకలదు. 'మ ల్లి కా మో ద' యనునది చాళుక్య చక్రవర్తి రెండవ జగదేకమల్ల జయసింహుని బిరుదు. ఇతనికాలము 1015-1042, ఇతని తాత తైలప చక్రవర్తి. కృష్ణవేణి, కృష్ణవెర్ణ, కృష్ణవెణ్ణ, కృష్ణపెన్న ఇత్యాదులు మన కృష్ణానదికి శాసనములలో కనబడు పేళ్లు, కుంతలమనునది ప్రాచీన కర్ణాటకకుంతలము. ఒక శాతకర్ణికి 'కుంతలశాతకర్ణి' యని వాత్స్యాయన కామసూత్రమందున్నది. ఇప్పుడు శ్లోకార్థమును చూతము - మల్లికామోదము = మల్లికామోద బిరుదాంచితుడు, మల్లికాపుష్పముల పరిమళము, తైలము పూయుటచేనైన నూనెవలని సారళ్యముచేత, తైలచక్రవర్తియొక్క స్నేహసంబంధము వలని అనుకూల్యముచేత (స్నేహమనగా నూనెకూడ) తలవెండ్రుకలకు నూనెపూయుదురుగదా, కుంతలవిషయమందు - తలవెండ్రుకల కొప్పులో, కుంతలమను పేరుగల దేశమందు, ప్రఖ్యాతివహించిన కృష్ణవేణీ నదియొక్క, విఖ్యాతినందిన నల్లనిజడలో, ఎల్లప్పుడును ప్రకాశించుచున్నది. —ఇచ్చట భూమి విషయము కుంతలము. కృష్ణవర్ణముకాదు అది కృష్ణవేణి. కృష్ణపాఱుదేశమంతయు పూర్తిగా నల్లమట్టిదేశమా? ఈ పండ్రెండవ శతాబ్దపు శ్లోకమునుచూచి శ్రీ రాయచౌదరిగారు ఇంకను అపభ్రంశముగా ఇదియే తెలవాహానదియనియు వ్రాసినారు. "...the name Televaha 'oil carrier' may actually refer to the Krishnavena or the Krishna as hinted in the passage' (Early His. of the Dec p. 28)వీరినిపలువురు అనుసరించినారు. దేనికిదేనికి సంబంధమో! కర్నాటకమున ఒక్కనల్లమన్నేగాక ఎఱ్ఱమన్నుకూడ నున్నది.

శాతకర్ణులు పోయిన తర్వాత అంతటి మహాసామ్రాజ్యము కాకపోయినను దానికి ఇంచుమించు సరిపోవు సామ్రాజ్యమును సాధించిన చాళుక్యులవలన దీనికీపేరువచ్చినది కుదురునట్లైన, దానికి అనుగుణముగా చాళుక్యులను ఆంధ్రులేయనియు, మొదట వీరుండినదికూడ శ్రీశైలప్రాంతమే యనియు తెలియగలదు. చాళుక్యుల ప్రాచీనతమ శాసనమున, ఇక్ష్వాకు విరపురుషదత్తుని మహాసేనాధిపతి, మహాతలవరుడు, వాసిష్ఠీపుత్రఖండచలికి రెమ్మణకుడనువాడు - అచట పాలించుచుండెనని నాగార్జునకొండశాసనములచేత బయలుపడినది. ఈ చాళుక్యులు శాతవాహనుల సామంతులుగా నుండిరనుట చరిత్రకారుల యభిప్రాయము. వీరుండినది చాళుక్యభూమియని, నేటి రాయలసీమలోని కర్నూలుప్రాంతమని ఇటీవల చాల విశదముగా తేలినది. (చూ. శ్రీ. డా. రామేశంగారి Copper Plate Ins. of Hyderabad Museum p. 2. and 42-43; The Tummeyanuru grant of Pulakesin II.) 'It is very clear that the *Chalukya Vishaya* should have formed part of the Rayalasima districts, inclusive of Kurnool and perhaps part of the Mahaboob - nagar dt., also. The *Chalikis* or *Chalukyas* must hame been originally the inhabitants of the *Rayalasima* districts and probably were living in the neighbourhood of Srisaila and their homeland must have come to be called as Chalukya Vishaya after them." (p. 43)

ప్రాచీనాంధ్రసామ్రాజ్యము క్రమముగా .ఆంధ్రకర్ణాటకములుగా విభక్తమైనదనియు, ఒక్క సంస్కృతికి చెందిన జనులే విభక్తులైరనియు మొన్నమొన్నటివఱకు కూడ వీరికి అభేదప్రతిపత్తి యుండెడిదనియు చరిత్ర చెప్పుచున్నది. భాషాభివృద్ధినిబట్టి చూచినను ఈకాలముననే, చాళుక్యుల యభివృద్ధితో, దేశము క్రమముగా సంస్కృతమును వదలి ప్రాంతీయభాష నాదరింపసాగినది. ద్రావిడభాషలలో రెండవదిగా కన్నడము రూపుదాల్ప నారంభించినది. కవిరాజమార్గకాలమైన రాష్ట్రకూటయుగమున మహోన్నతినంది పొన్న పంప మహాకవులకు ఆశ్రయమిచ్చినది. ఇచ్చట మఱియొక యంశమును చక్కగా గ్రహింపవలెను. ఇందువలన ఆంధ్ర కర్ణాటకుల విభేద చరిత్రయొక్క పరిణామము తెలియును. వేంగినుండి మహాకవుల కుటుంబములు కన్నడ రాజాస్థానములకుపోయి రాజాశ్రయమునంది కవిత్వము చెప్పినవే. పొన్నపంప

కవులు నన్నయభట్టునకు సరిగా ఒక శతాబ్దము ముందుం డినవారు. వీరిది వేంగిదేశమందలి (గుంటూరుజిల్లాలోని) వంగిపఱ్ఱు. ఇదియే తర్వాతి వంగీపురము, పెక్కురు వైష్ణవుల స్వగ్రామము, ఇంటిపేరు. (చూ. డా. నేలటూరి వెంకటరమణయ్యగారి వేంగి చాళుక్యులు - పల్లవులు చాళుక్యులు.) అది ఆంధ్ర (తెలుగు) కవితకు పరిణామ కాలము. పద్యరచన యుండినను కావ్యములేదు. ఏదైన నేమని తెలుగువారు రెండుభాషలును తమవేగావునను, లిపి యొకటే యైనందునను కన్నడమందు కావ్యములు రచించిరి.

ఇంతవఱకును తమిళ కన్నడముల ప్రారంభచరిత్ర యైనది. ద్రావిడభాషలను మాటలాడుచుండినవారెవరోగాని భాషాసాదృశ్యము కనబడుచుండుటచేతను, వాఙ్మయసాదృశ్యము కానరానందునను కన్నడిగులును తెలుగువారును సంఘం వాఙ్మయమునకుముందే విడిపోయి యుండవలెను, మఱియొకవిషయము ఆంధ్రభాషయు తెలుగుభాషయు, ఆంధ్రులును తెలుగువారును, ఒక్కటియు ఒక్కరునుగా నుండినయెడల రెండు పేర్లేల వచ్చినవి ? మన భారతదేశ మందలి మఱి యేభాషకుగాని జనులకుగాని వ్యవహారమున రెండుపేర్లు లేవుగదా. తమిళమును ఆంధ్రులు అఱవమను చున్నారు, వారిని అఱవవారనుచున్నారు ఇతరులనుటలేదు. అట్లే తమిళులనుకన్నడమువారు 'తిగుళరు' అనుచున్నారు. కన్నడ కర్నాటకములుగాని మరాఠీ మహారాష్ట్రములుగాని వంగ బంగాళములుగాని గూర్జర గుజరాతములుగాని వేఱు వేఱు పదములుగాక ఒక్కపదమునకే మార్పులు, ద్రావిడ సంస్కృతరూపములు, మఱి తెలుగు ఆంధ్రములు బొత్తిగా సంబంధము లేనివిగదా. ఇది పరిశోధింపదగినది. ఱఅవ తిగుళ శబ్దముల యర్థమును గ్రహించి తెలుగునకు వచ్చుట మంచిది.

అఱవాళర్ అను జాతి జనులు కాంచీనగరమునకు చుట్టుపట్లనుండిన రాజ్యభాగమున కాంచిమండలమున;అనగా నేటి తొండైమండల మనబడు దేశమున - కడలూరునుండి చెంగల్పట్టుజిల్లాతోచేరి నాయుడుపేట కాళహస్తి తిరుపతుల వఱకు నుండిన దేశమున - అతి ప్రాచీనకాలపు సంఘం వాఙ్మయముకాలమున నుండినట్లు తెలియుచున్నది. వీరే టాలెమీ చెప్పిన అర్బినాయ్ అనువారు. అఱవమనగా పామని యర్థము, నాగులు. ఈ నాగులు పల్లవులకు బంధువులై తర్వాత కాంచీరాజ్యమును గ్రహించినట్లు కథలు గలవు. కంచికి అఱువావడతలై, అనగా అఱువ నాటియొక్క ఉత్తరపుభాగమునకుతల యని యర్థము - అను పేరుండెను. ఆంధ్రులో తెలుగువారో వీరితో మొదటమొదట సంపర్కముగలిగి క్రమముగా దక్షిణ దేశము నంతటిని అఱవదేశమనుట ఏర్పడినది. సంఘం గ్రంథములలో ఈ ప్రదేశమును 'కొడుంతమిళ్' (అపరిష్కృత తమిళము) మాటలాడు దేశముగా పేర్కొన్నారు. తమిళులే ఆంధ్రులను 'వడుగర్' అన్నారు, అనగా ఉత్తరపువారు. అంధ్రాపథమును 'వడుగవళి' = ఉత్తరపు మార్గము అన్నారు.

తిగుళదేశము, 'తిగుళభూములు' కన్నడదేశమునకు తమిళదేశమునకు నడుమ కొంతదేశము. కావేరీనదికి ఉత్తరమునుండి కన్నడభూమియైనదానికి దక్షిణమున కొంత. ఇచ్చట నేటికిని తిగుళజాతులవా రున్నారట. తమిళము మాటలాడెడివారుగాన తమిళుల నందఱిని కర్నాటకులు 'తిగుళ' వారనిరి. ఇది పరిశోధనీయాంశము. మఱి తెలుగు ఆంధ్రముల సంగతి చూతము.

ఆంధ్రులు ఐతరేయోపనిషత్తుల కాలమునుండియు కనబడి క్రీ. శ. దాదాపు 250 వఱకు పాలించి అస్తంగతులైన శాతవాహనులనుట తెలిసినదే. అందులోను ఆంధ్రులు లేక అంధ్రులు వేఱనియు, వారు పోయినతర్వాత వారి భృత్యులు ఆంధ్రులు (ఆంధ్రభృత్యులు లేక ఆంధ్ర భృత్యులు) పాలించిరనియు, ఈ యాంధ్రభృత్యులే శాతవాహనులనియు అభిప్రాయభేదములుకలవు. సరి, పోనిండు.

పదియవ శతాబ్దము వచ్చువఱకు తెనుగు తెలుగుపదములు కనబడవుగదా. ఇందులకు కారణము లనేకములు. ప్రాచీనాంధ్రులు తెలుగువారుకారు. వీరు మఱియొక జాతివారు; దక్షిణదేశమునుండి బయలుదేఱి క్రమముగా ఉత్తరమునకు ఎగబ్రాకి పదునొకండవ శతాబ్దమునాటికి ఆంధ్రదేశమును ప్రవేశించి ఆంధ్రులలో కలసిపోయి నన్నయనాటికి 'ఆంధ్రులే తెలుగువారు, తెలుగువారే ఆంధ్రులు' అనునంతటి ఐక్యమును సంపాదించిరి. ('తెలుగువారెవరు' అని 1969 - 70 సౌమ్య, ఆంధ్రపత్రిక ఉగాది సంచికలోని నా వ్యాసమును చూడుడు)

నేటితెనుగులో కనబడు సంస్కృతేతరపదములు, కాదా సంస్కృతప్రాకృతేతరపదములు పెక్కులు శాతవాహనులకాలమునుండియు కనబడుచునేయున్నవి. ఇవి ద్రావిడపదములా కావా తెలియదు. ప్రాకృతభాషయొక్క స్వరూప మింకను పరిశోధించి తేల్పబడలేదు. కాబట్టి, చారిత్రక సిద్ధాంతము కుదురదు. ద్రావిడపదములు బెలూచిస్థానమందలి బ్రాహూయిభాషదగ్గఱినుండి, రాజమహాలు ప్రాంతీయభాషలలోను, నడుమనడుమ దేశమందు కొన్ని పదములు, అక్కడ ఒకగుర్తు ఇక్కడ ఒకగుర్తుగాను, తెలుగుభాషాపదములవలెను, తెలుగుమర్యాదలతోనుండుట చేతను, తెనుగును ద్రావిడభాషలతో వర్గీకరించినందువలనను, ఒక కట్టడముమీద మఱియొక కట్టడముగా కట్టి, ద్రావిడులు ఆసేతు హిమాచలమందేగాక, ఇంకను దాటి ఉండిరనియు, ఆర్యులనబడువారివలన క్రమముగా దక్షిణమునకు నెట్టబడిరనియు సిద్ధాంతము లేర్పడినవి.

ఇట్లు, ఒక్కొక్కమెట్టు ఒక సిద్ధాంతముగా, సిద్ధాంతముమీద సిద్ధాంతమును నిర్మించుకొనుచు పోవుటలో ఏ చిన్నసిద్ధాంతము కదలిపోయినను మరల కట్టడమంతటిని, భూకంపముచేత పడిపోయిన ఇంటివలెనో ఊరివలెనో పూర్తిగా పునాదితో మరల నిర్మించుకొనవలసినదే. తెలుగెంతవఱకు ద్రావిడభాష, ప్రాకృత ద్రావిడముల సంబంధమెట్టిది, అసలు ద్రావిడభాషల స్వరూపమేమి, సంస్కృతము పూర్తిగా వీనికి భిన్నమా లేక కలగాపులగమా, వైదికసంస్కృతమునకును ప్రాకృతములకునుగల సంబంధమేమి-ఇవన్నియు చరిత్ర తెలియక, పదజాల వ్యాకరణాంశములమీద మాత్రమే ఆధారపడినయెడల తెలియుట కష్టము. ఆర్యులనబడువారు ఇక్కడివారే, ఎక్కడినుండియో రాలేదను పరిశోధకులును కలరు. ద్రావిడులెవరు, ఏది ద్రవిడదేశము, ద్రవిడులే తమిళులగుదురా, పల్లవులుమాత్రమే ద్రవిడులైన, చోళచేరపాండ్యు లెవరగుదురు, మఱి వీరికి నౌకాయానాది కౌశలమున్నదే, హిమాలయాది పర్వతదేశ ప్రాంతములనుండి ఎప్పుడు క్రిందికిదిగి, ఎప్పుడు నౌకాయానశక్తిని సంపాదించి రాజ్యములు నిర్మించుకొనిరి? లేక ఎచ్చటినుండియైన వచ్చిరా? ద్రావిడులు మధ్యధరాసముద్ర ప్రాంతమునుండి సముద్రయానమున మనదేశమునకు వచ్చినట్లును సిద్ధాంతములు కలవే? శాతవాహన కళింగులును నౌకాప్రయోగ కుశలులే. మఱి వారి ఆదినివాసము లెక్కడివి? - ఇట్టి సందేహపరంపరలో జాగ్రత్తగా పరిశోధింపవలసియున్నది.

మనకిప్పుడు తెలుగు ముఖ్యము. రేనాటిలో తెలుగు చోళులు తలయెత్తినది మొదలు తెలుగు తెంపులేక తిన్నగా కనబడుచున్నది. ఏడవ శతాబ్దమునుండి వర్ధిల్లి ఎనిమిది తొమ్మిది శతాబ్దములనాటికి చక్కని పరిణామము నందినది. తొమ్మిదవ శతాబ్దమునాటికే పద్యములు కనబడుచున్నవి. పూర్వము ప్రాకృత సంస్కృతశాసనము లుండినచోట తెలుగు ఎక్కువ కాసాగినది ఈ భాషావ్యాప్తికిని తెలుగు చోళరాజ కుటుంబములవ్యాప్తికిని సంబంధము కనబడుచున్నది. పదునొకండవ శతాబ్దమునాటికి తెలుగు చోళులనే ప్రత్యేకముగా తెలుగువారని చెప్పుటయు, ఇతరుల నాంధ్రులనుటయు, రాయలసీమ తెలంగాణ ప్రాంతములో కన్నడ శాసనము లుండినచోటులలో తెలుగు ప్రాధాన్యము వహించుటయు, కృష్ణానదికి దక్షిణమందుండినవారినే తెలుగువారనుటయు వేంగీ తెలంగాణములవారినే ఆంధ్రులనుటయు

వింతగానున్నది. ఈ చోళులు తాము కరికాలచోళుని వంశ స్థులమని చెప్పుకొనుటయు, కావేరిని, దానిదరియందలి ఒరయూరిని ప్రశంసించుటయు, అక్కడి కథలను ఇక్కడి ప్రదేశములకు సమన్వయించుటయు, ప్రాచీన తమిళదేశ మందలి పల్లవశాసనములలో తెలుగు బిరుదులును, తెలుగు కవిత్వములో తమిళములోవలె యతిప్రాసలు రెండును ఉండుటయు, కన్నడములో ప్రాసమాత్రముండుటయు, సంస్కృతమందు ఈ రెండును లేకపోవుటయు చూడగా తమిళదేశమునుండివచ్చిన చోళులును వారితోచేరినవారియొక్క యాశ్రితులును తెలుగువారనియు వారి భాషాప్రభావమే మన మీద నెక్కువయనియు తెలియుచున్నది. కాని తమిళదేశ ములో వీరికి తెలుగువారని పేరులేదు. ఆ పేరు రేనాటి లోను కనబడినదికాదు. తులుదేశమునుండి ఎందరో పల్ల వులకాలమున ఈ ప్రాంతములకు వచ్చి ఈ రాజుల నాశ్ర యించి ఇక్కడివారైపోయిరి. ఒకశాసనములో తెలుగునకు 'తిలు' అని ప్రయోగము కలదు. తెనుగుకన్నను ప్రాచీన రూపము తెలుగే, లకారమే ముఖ్యము. తిలు పదమే తెలు పదమైయుండునని తోచుచున్నది. గకారము తర్వాత చేరినది. ప్రాచీన మహారాష్ట్రి యాదవులు, కాకతీయ రుద్ర దేవుని 'తిల్లింగాధిపతి' యన్నారు. తిలింగ్, తిలంగ్ రూపములే ప్రాతవి. కాకతీయులు మొదట కన్నడము నాదరించి, తర్వాత రుద్రదేవునినాటికి తెనుగు నాదరింప సాగిరి. శాసనములలో మార్పు కనబడుచున్నది.

కాకతీయులు కూడ ఎక్కడివారో తెలియదు గాని 'కాకంది' వారి మూలస్థానమైనయెడల, కావేరీతీరమందలి ఒరయూరు ప్రాంతమునకే ప్రాచీన తమిళవాఙ్మయమందు 'కాకంది' యను పేరు కనబడుచున్నది. అది సముద్ర ములో మునిగిపోయినదట. (కడల్‌కొండ కాకంది) తర్వాత, నెల్లూరుజిల్లా, గూడూరుతాలూకాలోని సముద్ర తీరప్రాంతపు రాజుపాళెమునకును పూర్వ శాసనములలో 'కాకన్ది' యని కలదు. ఇట్లీ కాకందియొక్క వ్యాప్తిని చూడగా, దానికి వాస్తవముగా సంబంధపడినవారైనచో, కాకతీయులును కావేరీతీరవాసులైయుండి క్రమముగా ఆంధ్ర దేశమును ప్రవేశించియుండవలెనని తోచుచున్నది. కాని ప్రాచీనాంధ్రులు పాలించిన రాజ్యభాగమున మొదట ప్రభు త్వము స్థాపించుటచే వీరిని తొలుత ఆంధ్రులనిరి. తర్వాత తెలుగువారు తెలంగాణమంతయు వ్యాపించి తెలుగు కాక తీయుల శాసనభాషగా మారినవెనుక వీరికిని తెలుగువారని పేరువచ్చి 'తిల్లింగాధిపతు'లైరి.

ఈ సందర్భమున శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారిని స్మరింపవలెను. తెనుగు విజ్ఞానసర్వస్వము సంపు. 3, పు. 2 లో ఇట్లు వ్రాసిరి.— "క్రీ. శ. పదునాలుగవ శతాబ్దము మొదటిపాదములో ఓరుగంటి ప్రతాపరుద్రుని ఆస్థానముననుండిన విద్యానాథకవి తన ప్రతాపరుద్రీయములో ఈ దేశమును తిలింగ, తెలుంగ, తెలింగ అనికాక త్రిలింగ మని వ్యవహరించి శ్రీశైల కాళేశ్వర, దాక్షారామములలోని మూడు శివలింగములవలన ఈ దేశమునకు ఈ పేరు కలిగినట్లు

"యైర్దేశః ప్రభిరేవయాతి మహతీం ఖ్యాతిం
త్రిలింగాఖ్యయా
యేషాంకాకతిరాజకీర్తి విభవైః కైలాసశైలః కృతః
తేదేవాః ప్రసరత్ప్రసాదమధురాః శ్రీశైలకాళేశ్వర
ద్రాక్షారామ నివాసినః ప్రతిదినం త్వచ్ఛ్రేయసే
జాగ్రతు."

అని శ్లోకములో సూచించియున్నాడు. ఈ శ్లోకము శైవ మతావలంబకుడైన ప్రతాపరుద్ర చక్రవర్తిని గుఱించి చెప్పి నది. కళింగము మినహాగా ఇప్పటి యాంధ్రదేశమున కంతకును కాకతి ప్రతాపరుద్ర చక్రవర్తి ప్రభువగుటచేత శివక్షేత్రములైన శ్రీశైల కాళేశ్వర దాక్షారామములను ఉజ్జా యింపుగా ఎల్లలుగా చెప్పి, ఆ క్షేత్రములలోని శివలింగ ముల వలననే ఈ దేశమునకు త్రిలింగమను పేరు కలిగి నట్లు కవి చమత్కరించినాడు. అంతియేకాని అంతకు పూర్వ మీ దేశమునకు త్రిలింగమను పేరు ఉండినట్లు

వాఙ్మయములోకాని శాసనములలోకాని ఎందును కానరాదు....కొందఱనుకొనునట్లు త్రిలింగపదము ప్రాచీనమనుకాదు, తెలుగు - త్రిలింగ త్రికళింగ పదములనుండి గాని, తెనుగు త్రినగములనుండిగాని రాసులేదు. .... విద్యానాథుడు చెప్పిన విషయమునే అతనికి తరువాతికాలపు తెలుగు లక్షణవేత్తలు ఉటంకించినారు."

అచ్చు. ప్రతిబింబము. బెల్లము మొదలైనవాని అచ్చురూపము, బట్టలు నేయు సాధనము, ముద్రాక్షరము, అప్పు పడు, దండుగగిచ్చు.	అచ్చు, అడైయాళం, వెల్లం అచ్చు, ఉయిరెళుత్తు, బాకి ఇరుత్తల్, దండం తరుదల్.	ప్రతిమె, రూప, బెల్లద అచ్చు, బట్టెగళ నెయ్యువ సాధనము, ముద్రాక్షర, దండకొడు.
అచ్చుఁగూటము. ముద్రాక్షరశాల.	అచ్చుకూటం.	అచ్చినగూట, ముద్రాక్షరశాలె.
అచ్చుకట్టు. ఏర్పఱచు,మడిమడిగా గట్టు వేయు.	ఏర్పడుత్తల్, కరైకట్టుదల్.	మడిగళన్ను మాడు, ఒడుహాకు, తిద్దు.
అచ్చుకప్ప. ధనవంతుఁడు.	పణక్కారన్.	ధనవంత.

తెలుఁగు	తమిళము	కన్నడము
అచ్చుకొను. తానివ్వనక్కఱలేని ధనాదికమును ఇచ్చుటకు ఒప్పుకొను.	పణత్తై కొడుప్పదక్కు ఒప్పుక్కొళ్ళుదల్.	ఇన్నొబ్బర బాకి మేలెహాకికొళ్ళువుదు.
అచ్చుటెద్దు. అచ్చువేసి విడిచిన ఎద్దు.	అచ్చుపోట్ట ఎరుదు.	ముద్రెబిద్ద ఎత్తు, దన.
అచ్చుదల. అచ్చివచ్చుట.	కూడివందదు.	కలెతు బరువుదు, శ్రేయస్కర.
అచ్ఛభల్లము. ఎలుగుగొడ్డు.	కరడి.	కరడి.
అచ్ఛోదనము. వేట.	వేట్టై.	బేటె, ఆఖేట.
అచ్ఛోదము. కుబేరుని క్రీడా సరస్సు.	కుబేరనుడైయ కుళియల్ కుళమ్.	కుబేరన క్రీడా సరోవర.
అజ. ప్రకృతి, ఆడుమేక.	ఇయర్కై, పెణ్ ఆడు.	ప్రకృతి, హెణ్ణుమేకె.
అజము. మగమేక.	ఆణ్ ఆడు.	గండుమేకె.
అజగంధిక. వాయింటమొక్క.	తుళసిమరం.	తుళసిగిడ.
అజగరము. పెనుబాము.	మలైప్పాంబు, అజగరమ్.	అజగర, హెబ్బావు.
అజగర్దము. నీరుపాము.	తణ్ణీర్ పాంబు.	నీరినహావు.
అజగవము. శివునివిల్లు.	పరమశివనుడైయ విల్లు.	ఈశ్వరన బిల్లు.
అజడము. మాంద్యము లేనిది.	మందమల్లాదదు.	మాంద్య విల్లదదు, అమంద.
అజప. సగము మగపోలిక సగము ఆడుపోలికగల ఆకృతి.	పాదివరై ఆణ్ ఆడుత్త పాదివరై పెణ్ ఉరువంకొండ ఒరుఉరువమ్.	అర్ధ హెణ్ణు అర్ధగండు రూప.
అజన్యము. జన్యము కానిది. తోఁకచుక్క మొదలగు ఉత్పాతము.	వాల్ నక్షత్తిరమ్, మొదలియ కెడుదికళ్	హుట్టు విల్లదదు,ధూమకేతు,బాలచుక్కి.
అజరుఁడు. ముసలితనము లేనివాఁడు.	మూప్పు ఇల్లాదవన్.	ముదుక ఆగద ఇరువవను.
అజాండము. బ్రహ్మాండము.	మిగప్పెరియ అండమ్.	బ్రహ్మాండ.
అజాగ్రత్త. జాగ్రత్తలేమి.	జాగిరదై ఇల్లామై.	అజాగ్రత్తె.
అజాజి. జిలకఱ్ఱ.	సీరగం. జీరగం.	జీరిగె.
అజాజీవి. మేకలమేపువాఁడు.	ఆడుగళై మేయ్ప్పవన్.	మేకెమెయిసువవను.
అజాతశత్రువు. ధర్మరాజు, శత్రువులు లేనివాఁడు, సాధువు.	దరుమన్, పగైవరే ఇల్లాదవన్, సాదు.	ధర్మనందన, సాధు.
అజితము. జయింపఁబడనిది.	వెల్ల - వెట్రికొళ్ళ - ముడియాదదు.	జయిసలు సాధ్యవల్లదదు.
అజితుఁడు. బ్రహ్మ, విష్ణువు, జయింపఁబడనివాఁడు.	బిరమ్మా, పెరుమాళ్. శివన్, వెల్ల ముడియాదవన్.	బ్రహ్మ, విష్ణు. ఈశ్వర. అపజయవిల్లదవను.
అజినపత్ర, గబ్బిలము.	వవ్వాల్.	కణ్ణుకప్ప.
అజినము. తోలు.	అజినం, తోల్.	చర్మ, తొగలు.
అజినయోని. జింక.	మాన్.	చిగరి.

అజిహ్మగము. బాణము.	బాణం.	బాణ.
అజిహ్మము. కప్ప, సరియైనది.	తవళై, నేరానదు.	కప్పె, సరియాదుదు.
అజిహ్వము. కప్ప, నాలుక లేనిది.	తవళై, నాక్కు ఇల్లాదదు.	కప్పె, నాలిగెఇల్లదదు.
అజీగవము. శివునివిల్లు.	పరమశివనుడైయవిల్.	ఈశ్వరన బిల్లు.
అజీర్ణము. అన్నాదులు అరుగక పోవుట. అజీర్తి.	అజీర్ణం – శెరియామై, పశియిన్మై.	అజీర్ణ, అన్న జీర్ణవాగద, అగ్నిమాంద్య.
అజుఁడు. బ్రహ్మ, విష్ణువు, శివుఁడు, మన్మథుఁడు, ఒకానొక రాజు.	బ్రహ్మ,విష్ణు,మహేశ్వరన్, ఒరుఅరశన్.	బ్రహ్మ విష్ణు మహేశ్వర.
అజేయము. గెలువశక్యము కానిది.	వెల్లముడియాదదు.	జయిస సాధ్యవిల్లద.
అజ్ఝటా. నేలయుసిరిక చెట్టు.	నెల్లిమరమ్.	కిరునెల్లి.
అజ్ఞత. తెలివిలేనితనము.	అరియామై.	అవివేక.
అజ్ఞాతవాసము. అన్యులకు తెలియకుండునట్లు ఒకచోట వాసము చేయుట.	పిరర్ అరియాదవారు ఓరిడత్తిల్ వాసం శెయ్‌దల్.	అజ్ఞాతవాస, రహస్య నివాస.
అజ్ఞానము. తెలివిలేమి.	అరియామై, ముట్టాళ్తనమ్.	అజ్ఞాన.
అజ్ఞాని. తెలివిలేనివాఁడు.	అఱివు అట్రవన్.	అవివేక.
అజ్ఞుఁడు. మూర్ఖుఁడు.	అఱివిలాన్, మూడన్.	మూర్ఖ.
అజారము. మొగసాలె, కచేరిసావడి.	అరసాంగ అలువలగం.	దివాణ, కచేరి, సావడి.
అజ్జ. పాదము, సమయము, బళీ.	అడి, సమయమ్, బళి.	పాదహెత్తు, భళీ.
అజ్జము. కొన్నిపనసలుగల వేదభాగము.	వేదత్తిల్ వరుం శిలసార్కల్.	వేదసూక్తగళ విభాగ.
అజ్జరే. బళిరే.	ఆశ్చరియత్తైకురిక్కుమ్ ఒరుచొల్	ఆశ్చర్య సూచక.
అజ్జవాలు. కోడి.	కోళి.	కోళి.
అట. అక్కడ, అవల, అనుట.	అంగు – అందపక్కం, పిఱగు.	అల్లి, ఆమేలే.
అటకలి. నలుగుపిండి.	నలుంగుమావు.	నలుగినహిట్టు తైలహారక ద్రవ్య.
అటకాయించు. అడ్డగించు.	తడుత్తల్.	అడ్డిమాడు, తడెహాకు.
అటతాళము. తాళభేదము.	తాళభేదం.	తాళభేద.
అటని. వింటి చివర.	అంబువిన్ కోడి.	ధనుస్సిన కొనె.
అటమట. వంచన, దుఃఖము, వ్యర్థము.	వంజిప్పదు, తున్బం, వీణ్.	వృథా, వంచనె, దుఃఖ.
అటమటించు. వంచించు. అపహరించు.	వంజిత్తల్, అపహరిప్పదు.	వంచిసు, అపహరిసు.
అటమటీఁడు. మోసకాఁడు.	మోసంశెయ్‌బవన్, వంజిప్పవన్,	వంచక.
అటమరించు. అటమటించు.	వంజకం శెయ్‌దల్,ఏమాట్రు(త్తు)దల్.	వంచిసు.
అటరూషము. అడ్డసరపు చెట్టు.	ఒరువగై (మరుందుకు) తేశెప్పడుంచెడి,	కెమ్మిగె ఔషధ, (సొప్పు).

తెలుఁగు	తమిళము	కన్నడము
అటవి. అడవి.	అడవి, కాడు.	అడవి.
అట్యాట. భిక్షు లోనగువానికొఱకు తిరుగుట.	పిచ్చైక్కు తిరిందు అలైదల్.	భిక్షుగాగి సంచార.
అటిక. చిన్నకుండ.	శిరియపానై.	సణ్ణగడిగె.
అటికమామిడి. వృక్షవిశేషము.	ఒరువగై మరమ్.	ఒందు సొప్పు పల్లె.
అటుక. ఇంటి లోపల గోడల మీద కొయ్యలతో నేర్పరుపఁబడినమంచె.	వీడుగళిల్ శువఱ్ఱిల్ మరత్తినాల్ ఏర్పడుత్తియ ఒరుప్పరై.	అట్టవె, అట్ట.
అటుకులు. వడ్లు నానవేసి వేయించి కొట్టినవి.	అవల్.	అవలక్కి.
అట్ట. తలతెగిన శరీరము, చెప్పులకు అడుగున వేయు చర్మము, ఒకటిపైనొకటి అంటింపఁబడిన కాగితపు మడత.	తలై అఱ్ఱ ఉడల్, శెరుప్పుగళుక్కు అడియిల్ పోట్టు తైక్కుం తోల్, ఒన్ఱిన్ మేల్ ఒన్ఱు ఒట్టియ కాగిత మడిప్పు.	తలెకడిద ముండ, చెప్పలిఅట్టె, దప్ప కాగిదగళ జోడికె.
అట్టచెమ్మ. నాలుగు గవ్వలతో నాడెడు నొకానొక ఆట.	నాన్గు చోళిగళుడన్ ఆడుం ఒరు ఆట్టం.	నాల్కు కవడెగళ ఆట.
అట్టడి. కోటబురుజుమీఁది ఇల్లు.	కోట్టైయిన్ మేల్ వీడు.	కోటెయ బురుజిన మేలద మనె.
అట్టము. వంటకము, వంటచెఱకు, మేడ వెనుకటి ఇల్లు.	సమయల్ శెయ్ద పదార్థంగళ్, పెరియ వీట్టిర్కు పిన్నాల్ ఉళ్ళవీడు.	మహాడి హిందిన సణ్ణమనె.
అట్టహాసము. పెద్ద నవ్వు.	ఆడంబర సిరిప్పు, పెరియ నగైప్పు.	అతినగె, మనదహిగ్గు.
అట్టహాసకాఁడు. డంబము గలవాఁడు.	జంబమడిప్పవన్, డంబాచ్చారి.	డాంబిక, జంబకొచ్చువ.
అట్టాలకము. కోటబురుజునగరు.	కోట్టై మేల్ వీడు, అరణ్మనై.	కోటెయ బురుజు, అరమనె.
అట్టి. అటువంటి.	అప్పడిప్పట్ట, అందమాదిరి.	అంథ.
అట్టిక. అటిక.	శూడై.	బుట్టి.
అట్టియ. గుంపు.	గుంబల్.	గుంపు, తండ.
అట్టు. పిండివంటలోని భేదము. ఆప్రకారము.	దోసై, మావినాలాక్కియ పండమ్. అవ్వణ్ణం.	దోసె, భక్ష్య, హాగె.
అట్టుపుటానవాలు. వివరములు.	వివరంగళ్.	గురితె, వివరగళు.
అట్టుప్పు. ఒకదినుసు ఉప్పు.	ఒరువగై ఉప్పు.	కాయిసిద ఉప్పు.
అట్టెడ. పూడికయెత్తుటకు ఉపయోగించు తట్ట, జల్లెడవంటి తడికె. వంతెన.	తూర్ ఎడుప్పదర్కాగ ఉపయోగప్పడుత్తుం తట్టు, జల్లడైపోన్ఱదోర్ తడిక్కై, వారావది.	అడియిల్లిరువ (హూడు) మణ్ణు తెగెయువ తట్టి, జరడి తడికె, సేతువె.
అట్ఠము. వేదభాగము.	అట్టం, వేదత్తిల్ ఒరుపిరివు.	వేదభాగ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అడ. ముద్ద, ఆకృతి, వెండ్రుకలు జడలు కట్టుకొనుట.	అడైప్పు, కళి, ఉరువం. మూందల్ జడై కట్టిక్కొళ్లుదల్.	ముదలు, సంస్కార ఇల్లదిద్దరె హెరళాగువుదు.
అడఁకువ. వినయము.	అడక్కం, మర్యాదై.	వినయ.
అడఁగారు. అడఁగు, తగ్గిపోవు.	మరుగి పరైందుపోవదు.	అడగిరు, మరెయాగు.
అడంగు. ఉత్పత్తిస్థానము.	ఆరంబమాగు మిడమ్, ఉత్పత్తియాగు మిడం.	జననస్థాన.
అడఁగు. తగ్గు, ఉపశమిల్లు, నశించు, లోఁబడు.	అడంగిప్పోవదు, నశిప్పదు, కీల్ప్పడుత్తువదు.	ఉపశమిసు, ఒళపడు, తగ్గిసు.
అడఁగించు. అపహసించు, మోసపుచ్చు.	పరిహాసం శెయ్‌దల్, మోసమ్‌శెయ్‌దల్, వంజనైశెయ్‌దల్.	వంచనెమాడు, అపహాస్యమాడు.
అడకొత్తు. పోకొత్తు, పోకలను ముక్కలను చేయు సాధనము.	పాక్కువెట్టి, పాక్కువెట్టుం ఒరువగై సాదనం.	అడకొత్తు.
అడఁచు. చంపు, అణచు.	కొల్లు, అళి, పరైత్తు.	కొల్లు, అడగిసు.
అడచిపడు. త్రుళ్లు.	తుళ్లుదల్.	జళి, తుళి, ధట్టాసె, ఏళు.
అడజడి అలజడి, దుఃఖము.	తున్బమ్.	దుఃఖ, తాపత్రయ.
అడప. అడపముంచుకొనియుండు ఆడది.	అడపక్కారి.	తాంబూలపాత్ర ధారిణి.
అడపము. తములపాకుల తిత్తి, పాత్ర.	అడైప్పమ్, వెత్తిలైపై, అంబట్టన్పై.	తాంబూలపాత్రె.
అడపాడ, జాడ,	జాడై.	పత్తె.
అడబాల. వంటవాడు, వంటలక్క.	సమయల్ కారన్, సమయల్ కారి.	అడిగెయవను, అడిగెయవళు.
అడమానం. తాకట్టు, కుదువ.	కుదువై, అడమానం.	అడవు, ఒత్తె.
అడరించు. బాణమును ప్రయోగించు, వేయు.	అంబువెయ్‌దల్.	బాణహాకు.
అడరు, అతిశయించు, కలుగు, పూను, త్వరపడు, వృద్ధిపొందు, వ్యాపించు అధిక్యము. ఎగిరిపడు.	అదిశయిత్తల్, ఉండాక్కిరదు, మేల్కొళ్, విరుత్తియడైవదు, వియాపిత్తల్, అదిర్చ్చి, మిగైప్పదు, కోవిత్తుక్కొళ్లు.	అతిశయిసు, హోరు, కార్యారంభ, వ్యాప్తి, జగి, తుళి.
అడలగొట్టు. భయపడునటులఁ గొట్టు.	బయప్పడుంబడి అడిప్పదు.	భయగొళిసు.
అడలు. ఏడ్చు, దుఃఖించు, శోకము, భీతి, భయపడు.	అడల్, వలి, శోకిత్తుక్కొళ్, బయప్పడుదల్.	శోకిసు, భయగ్రస్తనాగు.
అడవి. అరణ్యము.	కాడు, కోలై, కూట్టం, కుడుకాడు,	అడవి, సుడుగాడు.
అడవికాపు. వానప్రస్థుఁడు.	కాట్టైకాప్పోన్, తుఱవి.	వానప్రస్థ.
అడవికుక్క, తోడేలు.	ఓనాయ్.	తోళ, వృక.

తెలుఁగు	తమిళము	కన్నడము
అడవితిరుగుడు. కోఁతి.	కాట్టిల్ తిరియుం విలంగు, కురంగు.	కోతి, వనచర.
అడవియగు. వ్యర్థమగు.	అవవియాగుదల్, వీణాగుదల్.	వృథాయాగువుదు.
అడసాల వంటయిల్లు.	శమయకల్ కట్టు, అడుగలం, శమైయల్ శెయ్యుం పాత్రం, అడుప్పంగరై.	అడిగెమనె.
అడిగంటు. దుర్మార్గుఁడు.	కెట్టకన్.	దుష్ట.
అడిగము. ఎడ్లమీద వేయు కంట్లముల లోని భేదము.	అణ్ణాందాళ్, కళుత్తిరుక్కుమ్ కాలుక్కుం పూట్టుం కయఱు.	కంఠి, కొంళిగె కాలిగె హాకికట్టువ హగ్గగళు.
అడ్డగట్టు. పాదుక.	పాదుకై,	పాదుకె.
అడిగొట్టు. అడిగొంటు, కుత్సితుఁడు.	కుత్సితన్, ఏదో ఒరుకెడుదల్ శెయిదు కొండిరుక్కుమ్ తన్మైయుళ్లవన్.	కుత్సిత, అడిగొంటు.
అడిచిపాటు. త్వర.	వేగమాగ, అవసరప్పడు.	త్వరె, అవసర.
అడితి. వర్తకములో నూటికింతయని పుచ్చుకొనెడు తఱుగు.	వ్యాపారంగళిల్ నూట్రుక్కు ఇవ్వళ వెన్రువాంగుం తఱుగు.	అడితి, శేకదాదర తఱుగు.
అడిత్రాగుడు. కఱవు, దుర్భిక్షము.	కరుప్పు, పంజం.	క్షామ, దుర్భిక్ష.
అడిదపుమెకము. ఖడ్గమృగము.	గాండామృగం.	ఖడ్గమృగ, గేండామృగ.
అడిదము. ఖడ్గము, కత్తి.	వాళ్, కత్తి,	కత్తి.
అడిబీరము. కావరము.	కొళుప్పు.	సొక్కు, గర్వ.
అడిమె. సేవకుఁడు, దాసత్వము.	అడిమై, సేవగన్, దాసన్.	దాసత్వ సేవక.
అడియరి. కింకరుఁడు, లోభి.	సేవగన్, కంజన్.	కింకర, ఆళు, లోభ.
అడియాస. అర్థాశ, దురాశ.	దురాశై.	అత్యాశె, దురాశె.
అడియొత్తు. పాదుక.	పాదుకై,	పాదుక.
అడిసాట. తిరుగు బేరము, అనామతు బేరము.	అడిసాట్టై, అనామత్ బేరం.	అనామత్తు వ్యాపార, హిందిరువ ఉద్దిమె.
అడుకు. దొంతిగనిడు, దొంతి, భయము, అటుకులు.	అడుక్కు, వరిసై, అడుక్కుచ్చాల్, శేర్మానం (అళవు), అవుల్.	కప్పె, ఒదుగువపాత్రెగళు, భయ అళతిపాత్ర, అవులక్కి.
అడుగంటి. వట్టిపోవు.	వరండు పోదల్, వట్టిపోదల్.	బత్తిహోద, కుష్క.
అడుగంట్లు. అడుగున నిలిచినవి.	అడియిల్ నిన్రవై.	తళదల్లినింత నీరు.
అడుగడుగు. మాటిమాటికి.	అడిక్కడి,	అడిగడిగె.
అడుగు. ప్రశ్నముచేయు, యాచించు, క్రిందుపాదము. పాదప్రమాణము.	కేళ్ విక్కేళ్, పిచ్చైక్కేళ్, పాదం, పాదప్రమాణం.	కేళు, యాచిసు, పాదప్రమాణ, హెజ్జె.
అడుగుకొను. ప్రార్థించు, యాచించు.	కేట్ప్పదు, యాశిప్పదు, పిరార్థిప్పదు.	ప్రార్థిసు, యాచిసు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అడుగుకోలు. ప్రార్థన, యాచన.	ప్రార్థనై, యాచనై,	యాచనె.
అడుగుపడు. అధమమగు.	మిగవుం కేవలమాన.	కేవలవాదుదు, హీనవాదుదు.
అడుచు. కొట్టు, పలుపు.	అడిప్పదు, అళిప్పదు.	హుడెయువదు.
అడుజు. ఒకజాతిదేగ, అణుజు.	ఒరువగైపరుందు,	ఒందుకడెగె మలుగు.
అడుప. పశువులకు కాళ్లయందు కల్గు రోగము.	మాట్టిన్ కాల్గళిల్ ఉండాగుం ఒరువగై వ్యాధి.	దనగళ కాలినరోగ.
అడుపు. దెబ్బ. పొయ్యి.	అడి, అడుప్పు.	దెబ్బె, హొలె, ఒలె.
అడువ. ప్రాంత.	పళ్ళై.	హాళెయదు, పరివాగి.
అడుసు. బురద.	సేర్.	కెసరు.
అడ్డంకి. అడ్డి, ఆటంకము.	అణై, తడై.	అడ్డి, ఆటంక.
అడ్డకట్ట. నీళ్లుపోకయుండుటకు కట్టెడు కట్ట.	అణైకట్టు, తణ్ణీర్ పాయామల్ ఇరుప్పదర్కాగ కట్టుం ఒరు అణై.	నీరిగె, కట్టె, అణెకట్టె.
అడ్డకత్తి. ఆయుధవిశేషము.	కురుక్కువాళ్.	అడ్డకత్తి.
అడ్డకమ్మి. ద్వారబంధపులక్ష్మికమ్మి.	కురుక్కుకంబి.	బాగిలద అడ్డకంబి, లక్ష్మికంబి.
అడ్డకొడమి. చేపలను పట్టు ఒకానొక సాధనము.	మీన్గళై పిడిప్పదర్కాగ ఉపయోగపడుత్తుం ఒరు కరువి,	మీనుహిడియల్లి ఉపయోగవాద సాధన.
అడ్డగించు. నిలుపు, నిరోధించు.	అడైప్పు, తడై.	నిరోధిసు, నిల్లిసు.
అడ్డనము. డాలు, కేడెము.	డాల్. కేడయమ్.	ఢాలు, హారిగె.
అడ్డపాప. శిశువు.	కుళందై.	ఎళెమగు, కూసు.
అడ్డెపట్టె. మడి, చదును పఱచెడి పలక.	కళుత్తిల్ అణియుంవగై, పట్టప్పలగై.	గద్దెగళన్ను ఒందేసమమాడువ హలగె.
అడ్డుపడు. అడ్డమువచ్చు, ఆలస్యపఱచు, మధ్యప్రవర్తించు.	అణై పోడుదల్, నిదానప్పడుత్తల్.	అడ్డిమాడు, తడెయువుద నడువె, మధ్యవర్తియాగు.
అడ్డబాస. స్త్రీలు ముక్కున పెట్టుకొను నగ, బులాకి.	పెణ్గళ్ మూక్కిల్ అణియుం ఓర్వగై బులాక్కు.	బులాకి, హెంగసరమూగిన నగ.
అడ్డమాడు. విరుద్ధముగా పలుకు.	ఒరువనుక్కు నేర్ ఎదిరాగ పేశుదల్.	విరుద్ధమాతనాడు.
అడ్డమాను. అడ్డపట్టె.	కళుత్తు పట్టై.	అడ్డపట్టె.
అడ్డము. నిరోధము.	నిరోదం, తడుప్పు.	అడ్డ.
అడ్డరిక. పోళీ, ఒకవిధమైన పిండివంట.	పోళి, ఒరువగై భక్షణం.	హోళిగె.
అడ్డవాట్లు. అభ్యంతరములు.	తడైగళ్, అభ్యంతరంగళ్.	తడెగళు, అభ్యంతర.
అడ్డవాతియమ్ము. ఒకదినుసు బాణము.	ఒరువగై బాణం.	ఒందు బగెయ బాణ.
అడ్డవేగము. పామునడకవంటి గుజ్జుపు నడక.	పాంబిన్ నడైపోన్ర కుదిరై నడై.	కుదురెనడెగళల్లి హావిననడెరీతి ఇరువ నడె.

తెలుఁగు	తమిళము	కన్నడము
అడ్డసరము. అటరూషము, ఒకానొక చెట్టు.	అటరూషం, ఒరువగై చెడియిన్ పెయర్.	కెమ్మిగె, ఔషధి.
అడ్డసారెలు. పాచికలు.	పగడైకాయ్‌గళ్.	పగడె.
అడ్డాదిడ్డి. అక్రమము.	అడ్డాదిడ్డి, అక్రమమ్, మిగతుడుక్కుతనం.	అక్రమ.
అడ్డి. అడ్డంకి.	తడై.	అడ్డి, తడె,
అడ్డిగలు. స్త్రీలు మెడనుంచుకొను నెడి నగ.	అడ్డిగై, కళుత్తణిగలమ్.	కంఠాభరణ.
అడ్డు. అడ్డగించు.	తడుప్పు.	అడ్డగిసు.
అడ్డుగ. రూకలో సగము.	ఒరు (రూక) దుడ్డిల్ పాది.	ఎరడుపైసె, అర్ధదుడ్డు.
అడ్డుగడ్డ. అడ్డగడ్డ, గడియమ్రాను, విఘాతము.	తడుప్పుక్కళి, తడుప్పు.	అడ్డగోలు. తడెమర, ద్వారబంధన.
అడ్డెడు. రెండు మానికలు.	అళవుకణి.	అరుసేరిన అళతెపాత్ర.
అణకుఁడు. నికృష్టుఁడు, అల్పుఁడు, అధముఁడు.	అల్పన్, అదమన్.	అధమ, హెడ్డ.
అణగారు. అడఁగారు, ఉపశమిల్లు.	ఇళైప్పారు, అడంగు, కరైందుపోగు.	అడగు, ఉపశమిసు.
అణకువ. అడకువ.	అడక్కం.	నమ్రతె.
అణఁగు. నశించు, తగ్గు, లోఁబడు, ఉపశమిల్లు. నమ్రమగు.	అణంగు, నశిత్తల్, కరైవదు, ఉళ్‌పడువదు, ఇళైప్పారు, అడక్కమాగ.	తగ్గు, నాశవాగు, ఉపశమిసు, నమ్రవాగు.
అణఁచు. అడఁచు, అణగించు.	అడక్కువదు.	అణగిసు.
అణా. రూపాయలో పదియాఱవవంతు.	అణా, ఒరురూపాయిల్ పదినారాం భాగమ్.	అణె.
అణి. అంచు, ఇరుసు, తుది చీల.	అణి, కరై, వండికడైయాణి, అళగు, కూట్టం, అడుక్కు, అలంగారం, పడైవగుప్పు,	అంచు, ఇరవిన కడె చీల, అణి.
అణిమ. అణుత్వము, ఒక యైశ్వర్యము.	అణువాగ, సురుంగుదల్, ఒరువగై సిత్తి.	అణిమా ఎంబ ఒందు ఐశ్వర్య.
అణీయము. మిక్కిలి అణువు.	అణీయం, మిగవుం చిన్న అణువు.	అతిసూక్ష్మ.
అణువు. చిఱువడ్లు, లేశము, అల్పము.	అణు, చిరియ అరిశి, చిన్నదు, అల్పం.	అణు, అల్ప, సణ్ణ భత్త.
అణుజు. ఒకవిధమైన డేగ.	ఒరు పరవై యినం, పరుందు.	పారివాళవన్ను బేటెయాడువ పక్షి, (డేగె).
అణ్యము పుణ్యము ఎఱుఁగని. మంచి చెడ్డలు తెలియని.	నల్లదు కెట్టదు తెరియాద.	అనఘు, ఏనూ తిళియాదవ.
అతంత్రము. అస్వతంత్రము.	సుదందిర మిల్లామై.	స్వతంత్రవిల్లద.

తెలుఁగు	తమిళము	కన్నడము
అతఁడు. ఆయన, అతఁగాడు.	ఆవర్, అవన్.	అత.
అతకరించు. క్రిందపఱచు, అతిక్రమించు.	అళవు మీరుదల్.	అతిక్రమిసు, మీరు.
అతగుఁడు. దుర్బలుఁడు.	బలమట్రవన్.	బలహీన.
అతనుఁడు. మన్మథుఁడు.	అతనన్, మన్మథన్, ఉయర్ందవన్.	మన్మథ.
అతర్క్యణము. నేరము, దుర్మార్గము.	తప్పిదం, దుర్మార్గం.	అపరాధ.
అతలకుతలము. నలుగుట, శ్రమ, చెదరి పోవుట.	అతలకుతలం, నసుంగుదల్, చెయ్దు కెట్టుపోదల్, కలగం.	గలిబిలి, అస్తవ్యస్త, గొందల.
అతలము. భూలోకమునకు క్రిందిలోకము.	అతలం, మణ్ణులగత్తిర్కు, అడియిల్ ఉళ్ల ఉలగం.	భూలోకద కెళగిన లోక.
అతలస్పర్శము. మిక్కిలి లోతైనది.	అతలస్పర్శం, మిగ ఆళమానదు.	అగాధ.
అతసి. అగిసె చెట్టు.	అవిదిచెడి.	అగిసెగిడ.
అతాంతము. వాడని.	అతాంతం, వాడాద.	కుమ్కవాగద ఇద్దదు.
అతి. మిక్కిలి, అధికమైన.	అతి, మిగై, అధిగమాన.	అతి, హుస, హెచ్చాగి.
అతికించు, అంటించు, చేర్చు.	ఒట్టు, చేర్కై.	అంటిసు, సేరిసు.
అతిక్రమము. మీఱుట, దుర్మార్గము.	అదిక్రమం, క్రమత్తైమీరుదల్. దుర్మార్గం.	దుర్మార్గ, అతిక్రమణ.
అతిక్రమించు. మీఱు.	అదిక్రమిప్పదు, మీఱుదల్.	మీఱు.
అతిక్రాంతము. మీఱినది.	అదిక్రాంతం, మీఱివిట్టదు.	మీరిదదు.
అతిగండము. ఒకయోగము, దొడ్డచెంప గలది.	అతిగండం, ఒరుయోగం, పెరియతాడై యుళ్లదు.	ఒందు యోగ, దొడ్డకెన్నె యిరువదు.
అతిగంధము. విశేషవాసనగలది. గంధకము.	అతిగందం, విశేషవాసనై యుళ్లదు, గందకం.	విశేషవాసనెయుళ్ల గంధక.
అతిచర. మెట్టదామర.	అతిచరం, నిలత్తామరై.	స్థలకమల.
అతిచ్ఛత్ర. సదాపమొక్క.	ఒరువగై చెడి.	సదాప.
అతిచ్ఛత్రము. గుడ్డికామంచిమొక్క.	ఒరువగై కొడి.	కురుడుకామంచి, మెణసిన తక్కాళి.
అతిజనము. కాపురములేనిది.	కుడిత్తనం ఇల్లాద.	సంసారవిల్లద, శాల్వె ఇల్లదవళు.
అతిథి. విందు, ధర్మార్థము, ఇంటికి వచ్చిన యాచకుఁడు.	విరుందాళి, వీట్టిర్కు యాచకైక్కు వందవన్.	అతిథి, మనెగె బందవను.
అతిపథము. మంచిత్రోవ.	అతిపథం, నల్లవళి.	సత్పథ.
అతిపాతము. అతిక్రమము.	అతిపాతం, పెరుం అక్రమం.	ఒళ్లెయదారి.
అతిబల. ఒకదినుసు మొక్క, విశ్వామిత్రుఁ డుపదేశించిన ఒక విద్య, మిక్కిలి బలముగలది.	అతిబల, ఒరువగై చెడి, విశ్వామిత్తిరన్ ఉపదేశంశెయ్ద మందిరం, మిగవుం బలంగొండదు.	ఒందు ఔషధి, రామనిగె విశ్వామిత్రను ఉపదేశిసిద మంత్ర.

తెలుఁగు	తమిళము	కన్నడము
అతిమధురం. ఒక తియ్యని మందు, మంచి రుచి గలది.	అతిమధురం, ఒరు ఇనిప్పు మరుందు, నల్ల రుచియుళ్లదు.	సిహియాదమద్దు, అతిమధుర.
అతిమాత్ర. అధికమందు.	అతిమాత్రై, అధికమానదు.	అతిమాత్ర, అధికవాగి.
అతిమానము. లెక్కింప శక్యముకానిది.	అతమానం,ఎణ్ణిక్కైక్కు అప్పార్ పట్టదు.	ఎణిసలు సాధ్యవిల్లదుదు.
అతిముక్తము. పువ్వుల గురివింద చెట్టు, కూడిక లేనిది.	అతిముక్తం,మలరుగళుండాన కుందుమణి కొడి ఎణ్ణిక్కైక్కు అదిగమానదు.	అతిముక్తలత. కూడి బారదదు, మాధోటి యల్లిల్లదద.
అతిరథుఁడు. పెక్కు విలుకాండ్రతో పోరెడి యోధుఁడు.	అతిరథన్, అనేక పోర్ వీరర్ గళుడన్ పోరిడుం పోర్ వీరన్.	అతిరథ, అనేకయోధరన్ను ఒందేసారి సోలిసువను.
అతిరభసము. విశేష వేగము, తొందర.	విశేష వేగం, దురిదమ్.	అతిరభస, అతివేగ, తొందరె.
అతిరసము. భక్ష్యవిశేషము, అరిసె.	అతిరసం, శిట్రుండివగై.	అతిరస, భక్ష్యవిశేష.
అతిరిక్తము. హెచ్చునది.	అదిగమాగుదల్.	అధికవాగిరువుదు.
అతిరూపము. రూపము లేనిది, మిగుల నందమైనది.	అతిరూపం, ఉరువం ఇల్లాదదు, మిగవుం అళగియ.	బహళ చెలువాదుదు, రూపవిల్లదు.
అతిరేకము. ఆధిక్యము, అధికమైనది.	అతిరేకం, అదిగమాగియ మేంబాడు.	ఆధిక్య.
అతిరోగము. క్షయరోగము.	క్షయనోవు.	క్షయ.
అతివ. ఆడుది.	పెణ్.	హెణ్ణుమగళు.
అతివస. ఒకమందుదినుసు, అతివిష.	అతివసై, ఒరువగై మరుందుదినుసు, మరుందు వగై.	ఒందు మద్దు.
అతివృష్టి. దేశమునకు హానికరమైనవాన.	పెరుమళై, అళవుక్కుమీరియ మళై.	హానికరవాద, అధికమళె.
అతివేలము. అతిశయము.	అళవుక్కు మీరియదు.	అతిశయ, మానాతీత, అళతె మీరిద్దు.
అతిసర్జనము. ఈవి, కోల.	పుగళి.	అతిదాతృత్వ.
అతిసారము. అతిసార రోగము.	అతిసారం ఎనప్పడుం నోయ్. ఉష్ణబేది.	అతిసారవ్యాధి, ఉష్ణభేది.
అతీంద్రియము. ప్రత్యక్షముకానిది.	అతీంద్రియము. నేరిల్ కాణాదదు.	అతీంద్రియ, యోగిగళిగె, ప్రత్యక్షవాగువుదు.
అతీతము, కాలము గడిచినది.	అతీతం, కాలమ్కడందదు, ఎట్టాదదు, కడవుళదోర్తన్మై.	కాలమీరిదుదు, కళెదవను మీరిదవ.
అతీతుఁడు. కడచినవాఁడు, పాశములను త్రెంచుకొన్నవాఁడు.	అతీతన్, కడందవన్, పాశత్తినిన్రు విడువిక్కప్పెట్రవన్.	పాశగళన్ను హరకొండు ఇరువను.
అతుకు. అంటుకొను, అతికినకావు.	ఒట్టిక్కొళ్, ఒట్టియయిడమ్.	అంటిసిరువ తేపె.
అతుకుబడి. గుత్తకిచ్చుట.	గుత్తైక్కు తరుదల్.	గుత్తిగెగె గొడు.
అతుకుల బ్రతుకు. కోవెలవంటి పరప్రేష్య జీవనము.	అతుకుల బ్రతుకు, పిరరైఅండి పిళైత్తల్.	పరాశ్రయ, అస్వతంత్రద బాళు.

తెలుగు	తమిళము	కన్నడము
అతులము. సరిలేనిది.	అతులం, శేర్ (సమానం) ఇల్లామై.	సాటి ఇల్లదదు.
అతులితుడు. అసమానుఁడు.	అతులితన్, సామాన్యమాగాదవన్.	సామాన్యనల్ల.
అతేజస్కము. కాంతివిహీనమైనది.	అతేజస్కం, ఒళి ఇల్లామై, తేజస్సు ఇల్లామై.	కాంతివిహీన.
అత్త. మగనియొక్క తల్లి, భార్యయొక్క తల్లి, తండ్రిసోదరి, మేనమామభార్య.	అత్తై, కణవనిన్ తాయ్, మనైవియిన్ తాయ్, తగప్పనిన్ సగోదరి, తాయ్ మామన్ మనైవి.	అత్తె, గండన తాయి, హెండతియ తాయి, అప్పన తంగె, అక్క, మావన హెండతి.
అత్తపత్తి. తాకితే ముడుచుకొను ఆకులు గల మొక్క.	తొట్టాల్ శురుంగి.	తొట్టరె సంకోచిసువ సస్య.
అత్తమిల్లు. అస్తమించు, ఒఱగు, శయనించు.	అత్తమిప్పదు, ఉఱంగు, శయనిప్పదు.	అస్తమిసు, నిద్దెమాడు.
అత్తము. అరటిపండ్ల గెల.	వాళైప్పళత్తిన్ గొలై.	బాళెహణ్ణిన గొనె.
అత్తరము. త్వర, ఆత్రము.	దురిదం, ఆత్రం.	త్వరె.
అత్తరు. అత్తరువు, సుగంధతైలము.	అత్తర్, వాసనైతైలం.	అత్తరు, సుగంధతైల.
అతళము. అత్తళము.	అత్తలం, ఈట్టి.	అతల.
అత్తి. ఏనుగు, హస్తి, మేడిచెట్టు, కూడి.	అత్తి, యానై, హస్తి, అత్తిమరం, ఎలుంబు, అత్తి, తిప్పిలి, కడల్.	హస్తి, ఆనె.
అత్తిక. నాట్య పరిభాషయందు అక్క.	అత్తిక, భరతనాట్య పరిభాషైయిల్ అక్కాళ్.	అత్తి, అంబార, నాట్యపరిభాషయల్లి అక్క.
అత్తు. కలియు, కూడు.	అత్తు, శేరు, కూడువదు.	కూడు, సేరు.
అత్తెము. డేగ కాలిగోళ్లు తగులకుండు నటులఁజేతికి గట్టుకొను చర్మము, హస్తకవచనము.	అత్తెం, పరందు కాల్ విరల్ గళ్ పడామలిరుక్క కైయిల్ కట్టిక్కొళ్లుం తోల్, హస్తకవచము.	డేగెగ చేటియల్లి హస్తకవచ.
అత్తెసరు. గంజివార్చకుండ, అన్నములో కలిసిపోవునట్లు పెట్టెడి ఎసరు.	అత్తెసరు, కంజితణ్ణి, వడియామల్ శాదత్తుడన్ కలందు వెక్కుం అరిశి.	ఎసరిననీరు, గంజివణసిదె సాకాదనీరు నిట్టు బెయిసువుదు.
అత్యరాళము. మిక్కిలి వంకరైనది.	అత్యరాళము, మిగవుంకోణలాగ ఉళ్లదు.	బహళవక్రవాదుదు.
అత్యాకారము. తిరస్కారము.	ఏశుదల్.	తిరస్కార, ధిక్కార.
అత్యాశ. పేరాస.	అత్యాశై, పేరాశై.	అత్యాశె, దురాశె.
అత్యాహితము. మిక్కిలి వెఱపు, కూడఁబడినది.	అత్యాహితము, మిగవుం భయంకరమాన, శేర్కప్పట్టదు.	బహళభయంకరవాదుదు.
అత్యుగ్రము. మిక్కిలి భయంకరమైనది. ఇంగువ.	మిగవుం బయంకరమానదు, పెరుంగాయం.	బహళ భయంకర, హింగు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అదంత్రము. స్వాతంత్ర్యము తప్పినది. అతంత్రము.	సుదందిరమిల్లామై, తవరిదుదు.	పరాధీన, వశవల్లదదు.
అదంభము. మోసములేని, మరియాద.	మోశం ఇలాద, మరియాదై.	మోసవిల్లద, మరియాదె.
అదక. ప్రాత చెప్పు.	పళయ చెరుప్పు.	హళెయ చెప్పలి.
అదటు. గర్వము, మదము.	గర్వం, మదం.	మద, సొక్కు,
అదనబదవ. చెక్కుచెదరకుండ, పోడిమిగా.	ఇరుప్పదుపోల్, శెల్వత్తుడన్.	పరాక్రమదింద, తలెయల్లి హువాదరు, బాడదంతె, సుఖదింద.
అదనము. అధికము.	అదిగం.	అధిక.
అదను. సమయము.	తక్కతరుణం.	అవకాశ.
అదపు. మర్యాద, వినయము.	అమప్పు, మరియాదై, వినయం, అడక్కం.	వినయ, మర్యాదె.
అదపు. వాపు.	వీక్కం.	బావు ఊత
అదభ్రము. ఎక్కువది, విస్తారమైనది.	అదిగమానదు, విస్తారమానదు.	విస్తారవాదుదు.
అదమాయించు. భయపడుచు, గద్దించు.	భయప్పడుత్తువదు, దబాయిప్పదు.	గదరిసు.
అదయుఁడు. దయలేనివాఁడు.	దయైయిల్లాదవన్.	దయవిల్లదవను.
అదరంటు. చురుకుపట్టు.	పిడిప్పు ఉండాగువదు.	ఉరియూత, ఉళుకు.
అదరము. పెదవి, అధరము.	ఉదడు, కీళుదడు.	తుటి.
అదరిపడు. త్రుళ్లిపడు.	అదరివిళుదల్, తుణుక్కుఱువదు.	అదరిబీళు.
అదరిద్రుఁడు. భాగ్యశాలి.	అదరిద్దిరన్, శెల్వన్.	అదరిద్ర, భాగ్యశాలి.
అదరిపాటు. గర్వము, ఏమరుపాటు.	గరువం, (అదర్ కోళ్) దారిదోపిడి.	గర్వ.
అదరు. చలించు, చలనము, భయము, కంపము, మిడుగుఱులు, కనుబొమ్మలు.	చలిప్పదు, చలనం, బయం, కంపం, మినుక్కుప్పూచ్చిగళ్.	కంపిసు, కంప, భయ, కణ్ణిన హుబ్బు.
అదర్శనము. చూడమి, కల.	అదర్శనం, పార్క్కుముడియామై, కనవు.	దర్శనవిల్ల, అదర్శన.
అదలించు. బెదరించు, గద్దించు.	అదట్టుదల్, బయముఱుత్తల్.	బెదరిసు.
అదవ. అడ్డె.	అదప్పై, వీట్టువాడగై.	మనె బాడిగె,
అదవదపడు. కలఁతపడు.	వ్యాగులపడుదల్.	గొందలబీళు.
అదవదలు. తాఱుమాఱులు.	తారుమారాగువదు.	తారుమారాగు.
అదవెట్టుట. మొఱపెట్టుట.	మొఱైయిడుదల్.	మొరెహీడు.
అదాచేయు. ఆచరించు, చెల్లించు.	ఆచరిత్తల్, శెలుత్తల్.	సల్లిసు, ఆచరిసు.
అదాటు. అకస్మాత్తు.	అకస్మాత్, తిర్ చెయల్.	అకస్మాత్తాగి.
అదారుఁడు. భార్యలేనివాఁడు.	మనైవి యట్రవన్.	విధుర.
అది. అవస్తువు, తదర్థము.	అదు. అంద.	అదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అదిగో. ఒకవస్తువును చూపుట.	అదో. ఒరుపొరుళైకాట్టుదల్.	అదునోడు, అల్లినోడు.
అదితి. దేవతల తల్లి.	తేవదైగళిన్ తాయ్.	అదితి, దేవతెగళ తాయి.
అదితినందనుఁడు. అమరుఁడు, దేవతలలో నొకఁడు.	అదితిమగన్, అమరన్, దేవదైగళిల్ ఒరువన్.	దేవతెగళు, ఇంద్రముంతాదవరు.
అదిర. అద్దిరా, ఔరా, ఆశ్చర్యార్థకము.	అడడా! ఆచ్చర్యకుఱిప్పు.	ఆశ్చర్యార్థక.
అదిరిపడు. ఉలికిపడు.	తుళ్లివిళుదల్.	బెచ్చిబీళు,
అదిరిపాటు. తటాలున, ఉన్నట్టుండి.	కిడీరెన, ఇరుందాప్పోల్ ఇరుందు.	ఇద్దకాగి.
అదుకు. అతుకు, చేర్చు.	ఒట్టు, శేర్పదు.	తేపె, అంటిసు, సేరిసు.
అదుటు. గాఢమైన, చిక్కటి.	ఆళమాన, అడర్త్తియాన.	గాఢవాద, గట్టి.
అదును. చూ. అదను.	శేరంపార్త్తు.	సమయనోడి.
అదుము. అణఁచు.	అముక్కు.	అదిము.
అదుముడు. అదుముట, ఒత్తుట, నొక్కుట.	అముక్కువదు, అళుత్తువదు, అడైప్పదు.	ఒత్తు.
అదురు. చలించు, భయపడు. (చూ. అదరు).	బయప్పడుదల్.	భయబీళు.
అదురుగుండియ. భయపడుస్వభావము గలవాఁడు.	బయత్తినాల్ ఇదయం అడిత్తుక్కొళ్ళుదల్, బయప్పడుం స్వభావముళ్ళవన్.	అనురుగుండె, అంజుబురుకపెట్టు. (అదిరిసుపెట్టు).
అదురువేటు.	అదిర్వెడి.	భయంకరశబ్ద, అదిరిసుపెట్టు, పెట్టు.
అదువ. అస్థిరము.	స్థిరమిల్లామై, వాడ్గై.	బాడుగె, తెరువు, అస్థిర.
అదృశ్యత. కనఁబడకపోవుట.	కాణామల్ పోవదు.	మాయవాగువదు.
అదృశ్యము. కనఁబడనిది.	కాణాదదు, కణ్ణుక్కు ఎట్టామై.	కాణిసద ఇరువుదు.
అదృష్టము. భాగ్యము, కనఁబడనిది, చూడబడనిది.	అదిరుష్టం, బాగ్యం, పార్క్కముడియాదదు, కాణముడియాదదు.	భాగ్య, దైవ.
అది, అదిగో.	అదో.	అదునోడు.
అద్దకము. వస్త్రమునకు రంగువేయుట.	సాయంపోడుదల్.	బణహాకు.
అద్దగోడ. సగముగోడ, మఱుగుగోడ.	కుఱుక్కుచువరు, మఱైవుచువరు.	అడ్డదగోడె, మరెగోడె.
అద్దమరేయి. అర్ధరాత్రి.	పాదిరాత్తిరి, నడుఇరవు.	నడివిరాతిరి.
అద్దము. గాజుబిళ్ల.	కణ్ణాడి, కణ్ణాడివిళ్లై.	కన్నడి.
అద్దరి. ఆదరి.	అక్కరై.	ఆచెబడ్డు,
అద్ది. అది.	అదు.	అదు.
అద్దిర. అద్దిరా, ఔరా! చూ అదిర.	అప్పడియా, ఆచ్చర్యకుఱి, అనుదాపకుఱి.	అహుదో.
అద్దిరపడు. ఆశ్చర్యపడు.	అదిర్చ్చి, ఆచ్చరియం.	ఆశ్చర్యబీళు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అద్దు. రంగువేయు, అదుము.	కాయంపోడుదల్, అముక్కు.	బణఅద్దు, అదిము.
అద్దుముద్దు. బిడ్డచేష్టలు.	కుళందైగళిన్ విళైయాట్టుగళ్.	మక్కళముద్దుచేష్టె.
అద్దె. బాడుగ.	వాడగై.	బాడిగె.
అద్భుతము. ఆశ్చర్యము.	అఱ్పుదం, ఆచ్చర్యం.	ఆశ్చర్య.
అద్రి. కొండ.	మలై.	బెట్ట.
అద్రిరాజము. హిమవత్పర్వతము.	ఇమయమలై.	హిమాలయపర్వత.
అద్రుచు. కంపించు.	అదరల్..	కంపిసు.
అద్వంద్వుఁడు. తత్త్వజ్ఞుఁడు.	తత్తువజ్ఞన్.	తత్వజ్ఞ, సమదర్శి.
అద్వితీయుఁడు. సాటిలేనివాడు.	ఎణైయఱ్ఱవన్.	సాటిఇల్లదవను.
అద్వితీయము. అసమానము.	సరినిగర్ ఇల్లామై.	సాటిఇల్లద, సర్వప్రథమ.
అద్వైతము. జీవేశ్వరుల కైక్యము చెప్పెడి మతము.	అద్వైతం, ఒరువగైమదం.	జీవేశ్వరర ఐక్య.
అధఃకరణము. తక్కువపఱచుట.	తాళ్వు (కేవలం) పడుత్తువదు.	కడిమెమాడు.
అధమము. తక్కువది, నీచము.	అదమం, కుఱైందదు, నీచమానదు.	హీనవాదుదు.
అధరము. చూ. అదరము.	ఉదడు.	తుటి.
అధర్మము. ధర్మముకానిది.	ధర్మమిల్లాదదు.	అధర్మ.
అధర్వము. అధర్వణవేదము.	అదరువణవేదం, నాన్గువేదంగళిల్ ఒన్రు.	అథర్వణవేద.
అథవా. లేకపోయినయెడల.	ఇల్లామల్ పోనాల్.	అథవా, ఇల్లదిద్దరె.
అధికప్రసంగి. అనవసరముగ మాటలాడువాఁడు.	అనావశియమాగ పేశువవన్.	అధికప్రసంగి.
అధికము. ఎక్కువ.	అదిగం.	అధికవాదుదు.
అధికారము. ప్రక్రియ, దొరతనము.	అదికారం, అరశాంగం.	దొరెతన, అధికార.
అధికారి. దొర, ఉద్యోగి.	అధికారి, అరశాంగ ఉద్యోగి.	అధికారి, కామదార దొరె, ఉద్యోగి.
అధిపుఁడు. గొప్పవాఁడు.	అదిపన్, ఉయర్ందవన్.	దొడ్డవను.
అధికృతుఁడు. అధికారి.	అధికారి.	అధికారి.
అధిక్షేపము. ఆక్షేపించుట.	ఆక్షేబిప్పదు.	ఆక్షేపణె, నిందెమాడు.
అధిగమము. చదువుట.	పడిప్పదు.	విద్యాభ్యాస.
అధిపతి. ప్రభువు.	పిరబు, అరశన్.	దొరె.
అధిష్ఠాత. ముఖ్యుఁడు.	ముక్కియమానవన్.	ముఖ్యాధికారి.
అధిష్ఠించు. ఆశ్రయించియుండు.	ఆశ్రయిత్తిరుప్పదు.	ఏరు, ఆశ్రయిసు.
అధీతము. చదువఁబడినది.	పడిక్కప్పట్టదు.	ఓదిల్పట్ట.

తెలుఁగు	తమిళము	కన్నడము
అధీనము. స్వాధీనము.	సువాదీనం.	అధీన.
అధీరము. పిఱికితనము.	దీరమిల్లామై, దైరియం ఇల్లాద.	భీతి, అధీరతె.
అధీశుఁడు. రాజు, ప్రభువు.	అదీశన్, అరసన్, పిరబు.	అరసు, అధీశ.
అధీశ్వరుఁడు. చక్రవర్తి.	అదీశువరన్, చక్కరవర్తి.	చక్రవర్తి.
అధైర్యము. ధైర్యము లేకుండుట.	దైరియమిల్లామై.	భీరుతె.
అధోక్షజుఁడు. విష్ణువు.	అదోక్షజన్, పెరుమాళ్.	మహావిష్ణువు.
అధోగతి. తక్కువస్థితి, నాశము.	అదోగతి, నాశం, పళ్లం, నరగమ్.	అధోగతి.
అధోభువనము. పాతాళము.	పాదాళం.	పాతాళ.
అధోముఖం దిగువచూపుగలది.	అదోముగం, కీళ్ పార్వై యుళ్ళదు.	కెళగెమొరెహాకిద.
అధ్యక్షించు, ఏలు, పరిపాలించు.	ఆళుగై, ఆట్చి.	పరిపాలిసు.
అధ్యక్షుఁడు. అధికారి, ప్రత్యక్షమైనవాఁడు.	అధిపతి, అధ్యక్షన్, మేల్విచారణైక్కారన్, తలైవన్.	అధికారి, అధ్యక్ష.
అధ్యయనము. గురుముఖమున వేదము చదువుట.	అద్యయనం, వేదం ఓదువదు.	గురుముఖదింద విద్యాభ్యాస.
అధ్యాత్మ. జీవాత్మ, పరమాత్మ.	జీవాత్మా	జీవాత్మ, పరమాత్మ.
అధ్యాత్మము. జ్ఞానము, ఆత్మసంబంధమైనది.	అద్యాన్మికం, జ్ఞానం.	జ్ఞాన, ఆత్మసంబంధవు.
అధ్యాపకుఁడు. వేదమును చదివించువాఁడు.	అద్యాబకన్, (వేదఁగళై) ఓదుబవన్.	వేద ఓదిసువను.
అధ్యాయము. గ్రంథభాగవిశేషము, ప్రకరణము.	అద్యాయం, అధికారం, నూలిల్ ఒరు పిరివు.	గ్రంథద భాగ, ప్రకరణ, అధ్యాయ.
అధ్యాసనము. ఆక్రమించుట.	ఆక్కిరమిత్తల్.	ఆక్రమణె.
అధ్యావాహనికము. పుట్టినింటనుండి అత్తవారింటికిఁ బోవునపుడీయఁబడునట్టి స్త్రీధనము.	పెణ్గళుక్కు తాయార్ వీట్టిలిరుందు పుక్కగం చెల్లుంబోదు కొడుక్కప్పడుం పొరుళ్.	అరణ, అత్తెయమనెగె కళుహిసువ సందర్భదల్లి కొట్ట స్త్రీధవ.
అధ్యూఢ. మొదటిపెండ్లాము.	ముదర్మనైవి.	మొదలనె హెండతి.
అధ్యూఢుఁడు. శివుఁడు.	పరమశివన్.	పరమశివను.
అధ్యేత. చదువువాఁడు.	వేదం పడిప్పవన్.	వేదం ఓదువను.
అధ్యేషణ. సత్కారపూర్వకముగా నొకనిని ఒకపనియందు నియోగించుట.	గౌరవిత్తు ఒరువనై ఒరు వేలైయిల్ అమర్తుగిరదు.	గౌరవవిట్టు కార్యభారవన్నిడు.
అధ్రువము. స్థిరముకానిది.	నిలైయట్రదు.	స్థిరవల్ల.
అధ్వ. మార్గము.	పాదై.	దారి, మార్గ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అధ్వగుఁడు. దారినడచువాఁడు, సూర్యుఁడు.	వళిశ్చెన్, శూరియన్.	మార్గగామి, పథిక, సూర్య.
అధ్వనీనుఁడు. దారినడచువాఁడు.	వళిపోక్కన్.	దారియల్లి నడెయువను.
అధ్వము. త్రోవ, కాలము.	పాదై, కాలం.	దారి, కాల.
అధ్వరము. యాగము.	వేళ్వి.	యజ్ఞ.
అధ్వర్యుఁడు. ఒకవసువు, యజ్ఞమునందు యజుర్వేదతంత్రమునునడుపువాఁడు.	ఒరువసువు, వేళ్విగళిల్ యజుర్వేద తంతిరంగళ్ నడత్తుబవన్.	యజ్ఞదల్లి యజుర్వేద తంత్ర నడెసువను.
అధ్వాన్నము. అమార్గము.	అద్వాన్నం, కెట్టుపోనదు.	అధ్వాన్న, హాళాగిరువుదు.
అనంగము. ఆకాశము, హృదయము.	ఆగాయం, ఇదయం.	ఆకాశ, హృదయ.
అనంగుఁడు. మన్మథుఁడు, అంగములేనివాఁడు.	అనంగన్, మన్మదన్, అంగమిల్లాదవన్.	మన్మథ, అంగహీన.
అనంత. భూమి, పార్వతి, ఉసిరికచెట్టు, తిప్పతీగ.	అనంత, భూమి, పార్వతి, నెల్లిమరం, ఇలుప్పైకొడి.	భూమి, పార్వతి, నెల్లిగిడ, తిప్పెబళ్ళి.
అనంతము. ఆకాశము, మేరలేనిది, సంఖ్యాపరిమాణము.	అనంతం, ఆగాయం, ముడివఱ్ఱదు.	ఆకాశ, మేరె ఇల్లదదు, సంఖ్యా పరిమాణ.
అనంతవిజయము. ధర్మరాజుయొక్క శంఖము, లెక్కకు మీరిన జయములు కలది.	అనంతవిజయం, ధర్మరాజరుడయ శంగు, ఎణ్ణిక్కైక్కు మీరియ వెఱ్ఱిగళై క్కొండదు.	ధర్మరాజన శంఖు, లెక్క ఇల్లద విజయకారి.
అనంతరము. పిమ్మట, వెనుకటిది.	అనంతరమ్, అదఱ్కు అప్పాల్ ప్పట్టదు.	ఆమేలె, హిందినదు.
అనంతుఁడు, ఆదిశేషుఁడు, విష్ణువు, తుదిలేనివాఁడు.	అనంతన్, ఆదిశేడన్, పెరుమాళ్, శివన్, తిరుమాల్, ఆదిఅంతమఱ్ఱవన్.	ఆదిశేష, విష్ణువు, తుది ఇల్లద.
అనగ్ని. అగ్నికార్యములు మానినవాఁడు	అగ్నికారియంగళై శెయ్యాదవన్.	అగ్నికార్య బిట్టవను.
అనకట్ట. అణకట్ట. అడ్డకట్ట.	అణైకట్టు, అణైకట్టువదు, కరుక్కాగ కట్టువదు.	అణెకట్టు, నీరొడ్డు.
అనక్షము. ఇరుసులేని బండి.	అనక్షం, ఇరుసు పోడాదవండి.	ఇరుసిల్లదబండి. (గాడి).
అనఘము, నిర్మలము, రమ్యము.	అనగం, నిర్మలమానదు, రమ్యమానదు.	నిర్మల, రమ్యవాదదు.
అనఘుఁడు. పాపరహితుఁడు.	పావం శెయ్యాదవన్.	పాపరహిత.
అనడ్వాహము. ఎద్దు.	ఎరుదు.	ఎత్తు, బసవ.
అనతి. కొద్దిపాటిగానుండు.	కొంజమాగ ఇరుత్తల్.	స్వల్పవాదదు.
అనన్యగతికుఁడు. వేరేగతి లేనివాఁడు.	వేరొరుగతి ఇల్లాదవన్.	అన్య, (బేరె), గతిఇల్లదవను.
అనపత్యుఁడు. బిడ్డలులేనివాఁడు.	కుళందైగళ్ ఇల్లాదవన్.	మక్కళిల్లదవను.
అనపరాధి. అపరాధికానివాఁడు.	నిరపరాది.	నిరపరాధి.

తెలుంగు	తమిళము	కన్నడము
అనపాయము. అపాయములేనిది.	అపాయమిల్లాదదు.	అపాయవిల్లదదు.
అనపాయన్. చోళరాజు, పరమశివన్.	అనపాయన్, చోళరాజన్, శివన్.	చోళరాజ, పరమశివ.
అనరు. సంకటము.	సంగటం.	సంకట.
అనరులు. జీవస్థానము.	జీవత్తిన్ ఇడం.	జీవస్థాన.
అనశనత్వము. అన్నము తినక యుండుట.	అన్నత్తై బుజియా దిరుప్పదు.	అన్న తింబద ఇరువుదు.
అనర్గళము. అడ్డంకిలేనిది.	తడంగల్ ఇల్లామై	అడ్డవిల్లదదు.
అనర్ఘము. వెలలేనిది.	విలైమదిప్పిడముడియాదదు.	అమూల్య. బెలెకట్టలారదదు.
అనర్థకము. పరస్పరాన్వయములేనిది.	ఒన్రుక్కొన్రు సరియిల్లాదదు.	నిష్ఫల.
అనర్థము, కీడు, అర్థములేనిది.	అనర్థం, కెట్టదు, అర్థమట్రదు.	ప్రమాదకర, అనర్థ, అర్థవిల్లదు.
అనర్హము, అర్హముకానిది.	యోగ్యతై యిల్లాదదు.	అయోగ్య.
అనలము. అగ్ని.	అనలం, అగ్గిని, ఉష్ణం.	అగ్ని.
అనలుఁడు. అగ్నిదేవుఁడు, అష్టవసువులలో నొకఁడు.	అనలన్, అగ్గిని, ఎట్టువసుక్కళిల్ ఒరువన్.	అగ్ని, అష్టవసుగళల్లి ఒబ్బను.
అనవద్యము. నింద్యముకానిది, లోపములేనిది.	కుట్రై ఇల్లాదదు, తవరిల్లాదదు.	నింద్యవల్ల.
అనవద్యాంగి. సుందరి.	అళగి, సుందరి.	సుందరి.
అనవరతము. ఎల్లప్పుడు, ఎడతెగని.	అనవరదం, ఎప్పొళుదుం.	సర్వదా, ఎడబడద, సతత.
అనవర్యార్థము. ముఖ్యము.	ముక్కియమానదు.	ముఖ్యవాదదు.
అనవసాదము. అలుపులేని.	అలుప్పుఇల్లామల్.	దణెయద, శ్రమ ఇల్లద.
అనవస్కరము. కడిగి శోధింపఁబడినది.	తణ్ణీరాల్ అలంబి ఆరాయప్పట్టదు.	తొళెదు శోధిసిదల్పట్టదు.
అనవస్థ. అనిశ్చయము.	నిచ్చయమిల్లామై.	అనిశ్చయ.
అనవ్యాహత. అడ్డములేని.	ఇడైయూరిల్లామల్.	అడ్డిఇల్లద.
అనవుడు. చెప్పగా.	పిఱగు.	హేళిదాగ.
అనశ్వరము. నశింపని.	అళివు యిల్లామై.	నాశవిల్లద.
అనస్సు. బండి.	వండి.	గాడి.
అనాకారము. సురూపములేనిది, కురూపము.	అళగు అట్రదు, కురూపం.	కురూప.
అనాకారి. కురూపి.	కురూపి, వికారమానదు.	కురూపి.
అనాగతము. భవిష్యత్కార్యము.	నడక్కవేండియదై.	ఇన్ను బరలిల్ల, ముందిన కర్తవ్య.
అనాగతార్తవ. సమర్తాడని పడుచు.	వయదిక్కువరాద పెణ్.	రజస్వలె యాగదిరువకన్యె.
అనాచారము. ఆచారములేమి, దుర్నడత.	అనాచారం, ఒళుక్కమిన్మై	ఆచారవిల్లదదు, దుష్టనడతె.

అనుగమనము. వెంబడించుట. సహగమనము.	తన్ కణవనుడన్ ఉడన్ కట్టై ఏఱుదల్.	సహగమన.
అనుగమించు. వెంబడించు.	పిన్ తొడరువదు.	అనుసరిసి హోగు.
అనుగుణము. తగినది.	తగుందపడి.	తక్క, సరియాద.
అనుఁగుదనము. స్నేహభావము.	నట్పు.	స్నేహభావనె.
అనుగ్రహము. కరుణ.	కిరుబై, కరుణై.	కరుణె.
అనుగ్రహించు. దయచేయు, సహాయము చేయు.	ఉదవిపురి, సగాయంచెయ్వదు.	దయెమాడు, సహాయమాడు.
అనుచరుఁడు. సహాయుఁడు, దాసుఁడు.	ఉదవిశెయ్బవన్, దాసన్.	అనుచర దాసను.
అనుచితము. ఉచితముకానిది.	తగుదియిన్మై.	ఉచితవాగదె ఇరువుదు.
అనుజీవి. సేవకుఁడు.	పణియాళ్.	సేవకను.
అనుజుఁడు. తమ్ముఁడు.	తంబి.	తమ్మ.
అనుజ్ఞ. ఆజ్ఞ.	కట్టళై.	ఆజ్ఞె.
అనుజ్ఞాతుఁడు. ఆజ్ఞాపింపఁబడినవాఁడు.	కట్టళై ఇడప్పట్టవన్.	అప్పణెపడెదవను.
అనుతర్షము. ఆశ, కల్లుత్రాగు ఆశ.	ఆశై, కుడిక్క ఆశైకొళ్ళుదల్.	ఆశె, హెండద మేలె ఆశ.
అనుతాపము. పశ్చాత్తాపము.	అనుదాబమ్, పశ్చాత్తాపం.	పశ్చాత్తాప.
అనుత్తమము. ముఖ్యము, మిక్కిలి శ్రేష్ఠము.	ముక్యం, మిగవుం శ్రేష్టమానదు.	సాటిఇల్లదదు, ముఖ్య.
అనుదాత్తము. వేదమునందలి స్వరవిశేషము.	వేదత్తిల్ వరుం ఒరు స్వరవిశేషం.	వేదస్వరవిశేష.
అనుదినము. ప్రతిదినము.	ఒరునాళైప్పోల్ ఒరునాళ్.	ప్రతిదిన.
అనునయము. ఊఱట. దుఃఖోపశమనము. వేడుకొనుట.	తేత్రికొళ్ళుదల్, దుఃఖత్తిలిరుందు తేత్రికొళ్ళుదల్, వేండుదల్.	అనునయ, దుఃఖోపశమన, బేడికొళ్ళువుదు.
అనునయించు. ఊఱడించు, వేఁడుకొను.	తేత్రికొళ్ళుదల్, వేండికొళ్.	బేడికో, ఉపశమిసు.
అనునీతుఁడు. ఊఱడింపఁబడినవాఁడు.	తేత్రపట్టవన్.	సమాధాన పడిసల్పట్టవను.
అనుపదీన. కాలికి కొద్దియైన చెప్పులు.	కాల్ గళుక్కు పోరాదశిరియ చెరుప్పుగళ్	కాలిగెసాలదిరువ చెప్పలి.
అనుపపత్తి. ఉపపత్తిలేమి, అననుకూలము.	అనుకూలమిల్లామై, ఒత్తుమైయిల్లామై.	అనుకూలవిల్లదుదు.
అనుపమ. నైరృతిమూలయందలి యాఁడేనుఁగు, మేలైనది.	నిరురుది మూలైయిన్ పెణ్యానై.	నైరుతిమూలెయ హెణ్ణుఆనె, ఉత్తమ.
అనుపమము. ఉపమానరహితము.	ఉపమానమేయిల్లాదదు, సరిసమానమిల్లాదదు.	ఉపమానరహిత.
అనుపయుక్తము. ఉపయుక్తముకానిది.	ఉదవాదదు, పిరయోజనమఱ్ఱదు.	నిరుపయోగ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అనుపరి. సుంకముతీయువాడు.	వరివసూలు శెయ్గిరవన్.	సుంకవసూలు మాడువను.
అనుపల్లవి. పల్లవివెంబడి చరణము.	కీర్తనైయిన్ ఇరండామ్ ఉఱుప్పు.	పల్లవికొనెగె చరణ.
అనుపసూది. గుండుసూది.	గుండూసి.	గుండుసూజి.
అనుపానము. మందుతోఁగూడ చేర్చి పుచ్చుకొనెడివస్తువు, అన్నముతోఁ గూడ తినఁదగిన కూర మొదలగు సాధనము.	మరుందుడన్ సేర్త్తు సాప్పిడుం ఒరు పొరుళ్, సాప్పాడుడన్ కూడతొట్టు క్కొళ్ళుంపొరియల్ ముదలియవై.	ఔషధియల్లి సేరిసువ మూలికె, అనుపాన, అన్నసాధక
అనుపు. ఆజ్ఞాపించు, సుంకము, పంపు, పొంచియుండుతావు.	కట్టళైయిడల్, వరి, అనుప్పుదల్, ఒళిందుకొండిరుక్కుమిడం.	ఆజ్ఞాపిసు, సుంక, కళుహిసు, గుట్టాదస్థళ.
అనుప్లవుఁడు. అనుచరుఁడు, తోడు.	తోళన్, తుణై.	అనుచర.
అనుబంధకము. సంబంధము, చుట్టఱికము. వెక్కిళ్లు.	తొడర్బు, వరవు, విక్కల్.	అనుబంధ, సంబంధ, బంధుత్వ, బిక్కలు.
అనుబంధము. చేర్చినది.	ఇణైప్పు, పిన్ శేర్కై.	అనుబంధ.
అనుభవము. అనుభవించుట. ఇంద్రియములకుఁ దెలియుట.	అనుబవం, ఇందిరియంగళుక్కు సుఖం అల్లదు తున్బం తానాగ అఱిందుకొండదు.	అనుభవ, ఇంద్రియజ్ఞాన.
అనుభవపరుఁడు. వాడుకపడినవాఁడు.	అనుబవం నిఱైందవన్, తానాగ అఱిందుకొండవన్.	అనుభవశాలి.
అనుభవించు. అనుభవము చేయు, భోగించు.	అనుబవి.	భోగిసు.
అనుభావము. నిశ్చయము. ప్రభావము.	నిశ్చయం, శెల్వాక్కు.	నిశ్చయ, ప్రభావ.
అనుభుక్తి. అనుభవము.	అనుబవం	అనుభవ.
అనుభూతము. అనుభవింపఁబడినది.	అనుబవిక్కప్పట్టదు.	అనుభూత, అనుభవవాద.
అనుభూతి, అనుభవము.	తాన్ కండదై మఱ్ఱవరుక్కు చొల్లముడియాద ఒరునిలమై.	అనుభవ, ఎనిసికె.
అనుభోగి. మంచిభోగ మనుభవించువాఁడు.	సుగవాసి, నన్రాగ వాళ్బవన్.	సుఖవాసి, ఒళ్లెభోగి.
అనుమఁడు. హనుమంతుఁడు.	అనుమన్, హనుమంతన్.	హనుమ, ఆంజనేయ.
అనుమతము. సమ్మతింపఁబడినది.	అనుమతం, అంగీకరిక్కపట్టదు.	సమ్మతిపొందిరువుదు.
అనుమతి. సమ్మతి.	అనుమతి, అంగీకారం.	సమ్మతి, అంగీకార.
అనుమరణము. ఒకరిచావుతో అనుసరించి చచ్చెడిచావు, సహగమనము.	ఉడన్కట్టై ఏఱుదల్, సగగమనం.	సహగమన.

తెలుఁగు	తమిళము	కన్నడము
అనుమానపడు. సందేహపడు.	అనుమానం, సందేహంకొళ్ళుదల్.	సంశయిసు.
అనుము. అనపకాయ.	అవరైక్కాయ్.	అవరె.
అనుములు. ధాన్యవిశేషము.	దానియంగళిల్ ఒన్రు.	అవరెకాళు.
అనుమేయం. ఊహింపఁదగినది.	ఊగిక్కత్తగుందదు.	ఊహిసతక్కదు.
అనుమోదము. సంతోషము. సమ్మతి.	సంతోషప్పడువదు, సమ్మతిత్తల్, ఒప్పుక్కొళ్ళువదు.	సంతోష, సమ్మతి.
అనుయాయి. వెంబడించువాఁడు.	తొడరుబవన్, పిన్వరుబవన్.	హింబాలిసువను.
అనుయుక్తము. అడుగఁబడినది.	కేట్కప్పట్టదు.	కేళల్పట్టదు.
అనురక్తము. అనురాగముగలది.	ప్రియం, ఆశై.	అనురాగవుళ్ళదదు.
అనురక్తుఁడు. ప్రీతిగలవాఁడు.	ఆశైయుళ్ళవన్.	ప్రీతిసువను.
అనురాధ. పదునేడవనక్షత్రము.	నక్షత్రిరంగళిల్ పదినేళావదు.	హదినేళనెయ నక్షత్ర.
అనురూపము. అనుగుణము.	తగుందార్ పోల్.	అనుగుణవాదుదు.
అనులేపనము. పూఁత.	మేల్పూచ్చు.	లేపిసిన మేలెపూసు.
అనులోమము. ఆరోహణక్రమముగలది.	ఆరోగణ క్రమముళ్ళదు.	అనులోమ.
అనువదించు. ఒప్పుగాఁజేయు; ఒకరు చెప్పినదానిని మఱలఁజెప్పు, భాషాంతరీకరించు.	ఉయర్వాగశెయ్దల్, మొళిపెయర్త్తల్, మరుబడియుం చెప్పుదల్.	అనువదిసు, భాషాంతరిసు, సరిమాడు. ఉరుహాకు, పునఃహేళు, భాషాంతరీకరిసు.
అనువయించు. గుడ్డలు నేయు.	తఱిసెయ్దల్.	బట్టెనేయు.
అనువరి. ఉపాయశాలి.	ఉపాయం తెరిందవన్.	ఉపాయశాలి.
అనువర్తనము. అనుసరించుట.	అనుసరిత్తల్, తొడర్ందు నడప్పదు.	అనువర్తనె.
అనువాదము. ఒకరుచెప్పినవానిని మరల చెప్పుట; భాషాంతరీకరణము.	మొళిపెయర్ప్పు.	అనువాద.
అనువు. తగినది.	తగున్దదు.	అనుకూలవాదుదు.
అనుశయము. మరలనిద్రించుట.	మఱుబడియుం తూంగువదు.	నిద్రిసిదమేలె నిద్రిసువుదు.
అనుశాసనము. కట్టడ.	కట్టళై.	అప్పణె, శాసన.
అనుశ్రుతము. నిరంతరము.	ఎప్పొళుదుం.	సర్వదా.
అనుశ్రుతి. వినికి.	వదన్తి, ఊర్పేచ్చు.	హేళికె, కేళికె.
అనుషంగము. చేరిక, దయ.	శేయరైక్క.	దయె, సేరికె.
అనుషక్తుఁడు. ఆశగలవాఁడు.	ఆశైయుళ్ళవన్.	ప్రీతియుళ్ళవను.
అనుష్ఠానము. ఆచారము, నడవడి.	ఆచారం, ఒళుక్కం, అనుష్టానం.	నడవళికె, ఆచార.
అనుసంధానము. కూర్పు, మోక్షగ్రంథములను చదువుట.	తొగుప్పు, పునిదనూల్గళై పడిత్తల్.	రచనె, మోక్షగ్రంథ పఠనె.

తెలుఁగు	తమిళము	కన్నడము
అనుసరణ. చేరుట, కూడపోవుట.	శేరుదల్, కూడిప్పోదల్.	సేరిరువుదు, హిందెహోగువదు.
అనుసు. ఇనుపకడియము.	ఇరుంబువళైయం.	కబ్బిణబళె.
అనుస్మరణము. తలఁపు.	నినైవు.	స్మరణె.
అనుస్యూతము. ఎడతెగనిది.	ముడివిల్లాదదు.	గంటిల్లదె, హొల్లిదిరువ, అంటిసిద.
అనుస్వారము. బిందువు, సున్న.	సున్నం. (సైఫర్)	సున్నె.
అనుహారము. అనుకారము. పోలిక.	చాయల్.	హూలికె.
అనూకము. కులము, పూర్వజన్మము, స్వభావము.	కులం, పూర్వజన్మం, స్వభావం.	కుల, స్వభావ, పూర్వజన్మ.
అనూచానము. వినయము.	వినయం, ఇనత్తిన్ మర్యాదై.	సంప్రదాయబద్ధ.
అనూచానుఁడు. సాంగవేదాధ్యయనము చేసిన బ్రాహ్మణుఁడు, వినయముకల వాఁడు.	నన్రాగ వేదాధ్యయనంకట్ర అందణన్, అడక్కం ఉళ్లవన్, మరియాదై ఉళ్లవన్.	సాంగ వేదాధ్యాయన మాడిరువ, వినయభూషిత బ్రాహ్మణ.
అనూఢ. పెండ్లిలేనిది.	కన్నియాగ ఇరుప్పవళ్.	కన్యె, మదువె ఇల్లదవళు.
అనూనము. అంతయు, వెలితిలేనిది.	ఎల్లాం, ఊనం ఇల్లాదదు, కుఱైవుఅట్రదు.	ఎల్లా, కడిమె ఇల్లదదు.
అనూపము. ఎనుబోతు, జలసమృద్ధిగల నేల.	ఎరుమై, తణ్ణీర్ నిరంబియ ఇడం.	మహిష, జలసమృద్ధక్షేత్ర.
అనూర్జితము. అస్థిరము.	స్థిరమిల్లాదదు.	స్థిరవిల్లదదు.
అనృజుఁడు. శఠుఁడు, మోసకాఁడు.	మోశక్కారన్.	శఠ, మోసమాడువవను.
అనృతము. అసత్యము. కృషి.	సత్యమిల్లాదదు.	అసత్య.
అనేకపము. ఏనుఁగు.	యానై.	ఆనె.
అనేడమూకుఁడు. చెవిటి మూఁగ.	ఊమైయుం సెవిడుం.	బధిరమూక.
అనేహస్సు. సమయము.	సమయం, నేరం.	సమయ.
అనోకహము. చెట్టు.	సెడి (శెడి)	మర, గిడ.
అన్న. అగ్రజుఁడు. ఆశ్చర్యార్థకము (అన్నా!)	అణ్ణన్, తెలింగిల్ ఆచ్చరియక్కురి.	అణ్ణ (అగ్రజ) తెలుంగినల్లి ఆశ్చర్యార్థక.
అన్నగళె. (అన్నగళి) (నపుంసకుఁడు).	పేడి, ఆణుం ఇల్లై పెణ్ణుం ఇల్లాదవన్.	హేడి, నపుంసక.
అన్నప్రాశనము. శిశువులకు అన్నము పెట్టుటకు ప్రారంభించు శుభకార్యము.	కుళందైగళుక్కు అన్నం పుగట్టువద ర్కాగ తువక్కుం ఒరునల్లకారియం.	అన్నప్రాసన, శుభకార్య.
అన్నభేది. ఒకదినుసుమందు.	ఒరువగైమరుందు.	అన్నభేది, మసిమాడువుదురల్లి ఉపయోగిసువ ఔషధి.

తెలుఁగు	తమిళము	కన్నడము
అన్నము. ఆహారము, కూడు.	అన్నం, ఉణవు.	ఆహార.
అన్ని. అంతయు, సమస్తము.	ఎల్లాం.	ఎల్లా, సమస్త.
అన్ను. ఒక్లెలుఁగమి, స్త్రీ, మత్తు.	పెణ్, ప్రజ్ఞైయట్రనిలమై, మైకం.	మైమేలె సెనపిల్లదగుణ, స్త్రీ, మత్తు.
అన్నుకొను. మత్తిల్లు, పరవశమగు.	పరవసమాగువదు.	మత్తు, పరవశవాద.
అన్నువ. అల్పము.	అల్పం,	అల్ప.
అన్నువు. పారవశ్యము.	పరవశమావుదల్.	పారవశ్య.
అన్నెకాఁడు. అన్యాయకారి.	న్యాయమిల్లాదవన్.	అన్యాయకారి.
అన్నెము. అన్యము, ఇతరము, అన్యాయము.	పిఱ, అనీది, మట్ర.	అన్యాయ, ఇతర, బేరే.
అన్యతమము. అనేకములలో నొకటి.	అనేకత్తిల్ ఒన్రు.	ఎల్లాదరల్లి ప్రథమ.
అన్యతరము. రెంటిలో నొకటి.	ఇరండిలే ఒన్రు.	ఎరడరల్లి ఒందు.
అన్యథా. వేఱువిధముగా.	మట్రొరువిదమాగ, వ్యత్యాసమాగ.	అన్యథా, అపార్థవాగి.
అన్యము. చూ. అన్నెము.	పిఱ, మట్ర.	అన్నెము, కెళగినఅర్థ.
అన్యాదృశము. మఱియొకదానితో సమానము.	మట్రొన్రోడు సమానమాగుదల్.	మత్తొందు వస్తువిగె సమానవాదుదు.
అన్యాయము. న్యాయముకానిది, నీతికానిది.	న్యాయమిల్లాదదు, నీతియట్రదు.	న్యాయవల్లదుదు.
అన్యుఁడు. ఇతరుఁడు.	ఇతరన్, అన్నియన్.	ఇతరను, అన్య.
అన్యోన్యము. పరస్పరము, స్నేహము.	స్నేహభావం, ఒరువరుక్కొరువర్.	స్నేహ, పరస్పర.
అన్వయము. కులము, పొందిక, అర్థము.	కులం, పొరుత్తమానదు.	కుల, హొందికె, అర్థ.
అన్వర్థము. (అన్వర్థకము) సార్థకము.	అర్థముళ్లదు, పొరుళుక్కు శరియానదు, ఏట్రదు.	సార్థక, అర్థవంత.
అన్వవాయము. వంశము.	వంశం, పెరియోర్గళిన్ పరంపరై.	వంశ.
అన్వితము. కూడుకొనినది.	శేర్ందుకొండదు.	బెరసిద, సేరిరువుదు.
అన్విష్టము. వెదకఁబడినది.	తేడప్పట్టదు.	హుడికిహిడిదదు.
అన్వేష్ట. వెదకెడివాఁడు.	తేడుబవన్.	హుడుకువను.
అప్ప. తండ్రి, తల్లి, అక్క, విరుద్ధార్థక ఉపసర్గ.	తాయ్, తగప్పన్, అక్కాళ్.	తందె, అక్క, విరుద్ధార్థక.
అపకర్షము. ఆకర్షణము. తక్కువపాటు.	ఆకర్షణం, ఇళుప్పు, కవర్చి, కురైవు.	ఆకర్షణె, హిందెజగ్గువుదు, ఇళికె, హాని, హీనతన.
అపకారము. కీడు.	అపకారం, తీంగు, కెట్టదు.	అపకార.

తెలుఁగు	తమిళము	కన్నడము
అపకారి. అపకారము చేయువాఁడు.	అపకారం, కెట్టదుశెయ్‌బవన్.	అపకారి.
అపకృష్టము. అధమము.	అదమం, కుఱైందదు. మట్టమానదు.	అధమ.
అపక్రమము. క్రమభంగము, యుద్ధమునుండి పాఱుట.	క్రమమిల్లాదదు, వరిశైయాగ వరాదదు, పోర్‌లిరుందు ఓడుదల్.	క్రమభంగ, యుద్ధదింద పలాయన.
అపక్రోశము. తిట్టు.	తిట్టువదు.	తిట్టు, బయ్గళు.
అపక్వము. పండని, పచ్చి.	పళుక్కాదదు.	అపక్వ, హణ్ణాగదె ఇరువుదు.
అపఖ్యాతి. అపకీర్తి.	కెట్టపెయర్.	అపఖ్యాతి.
అపగతము. పోయినది, మృతము.	ఇఱందదు, పోనదు.	మృత, తీరిద.
అపఘనము. శరీరము, అవయవము.	ఉడల్, అవయవం.	శరీర, అవయవ.
అపచయము. తక్కువపూజ. పువ్వులఁగోయుట.	పూపఱిత్తల్.	పూజెగె హూవుకోయు.
అపచయించు. పువ్వులఁగోయుట.	పూపఱిప్పదు.	హూవుగళన్ను కూడిసు.
అపచాయితుఁడు. పూజింపఁబడినవాడు.	పూజైక్కురియవన్.	పూజిసల్పట్టవను.
అపచారము. పెద్దలయెడఁ జేసినతప్పు.	అపచారం, పెరియవర్గళిడత్తిల్ సెయ్‌ద తవఱు.	అపచార, దొడ్డవరబళిగె అపచార.
అపచితి. హాని, పూజ.	కేడు, పూజై.	హాని, పూజె.
అపచితుఁడు. పూజింపఁబడినవాఁడు.	పూజిక్కప్పట్టవన్.	పూజిసల్పట్టవను.
అపచుడు. చేతకాని వంటవాఁడు.	శమైయల్ తెరియాద శమైయర్‌కారన్.	అసమర్థవాద అడిగెవను.
అపజయము. పరాజయము, ఓటమి.	తోల్వి, అపజయం.	పరాజయ, సోతుహోగువదు.
అపటి. తెర.	తిరైశీలై.	తెరె.
అపటుడు. బాలుఁడు.	బాలన్.	బాల.
అపతల్పకము. అర్ధచంద్రాకారమైన తలగడ.	పిఱైచ్చందిరన్ వడివల్ ఉళ్ల తలైగాణి.	అర్ధచంద్రాకారదల్లిరువ తలెదింబు.
అపతోక. ఈచుకపోయిన యావు.	వట్టిప్పోనపసుమాడు.	కుమ్క ఆకళ.
అపత్నీకుఁడు. భార్యపోయినవాఁడు.	మనైవియై యిళందవన్.	విధుర.
అపత్యము. సంతానము. బిడ్డ.	కుళందై పేరు, కుళందై.	సంతాన, మగు.
అపత్రప. పరులవలన గలిగిన సిగ్గు. సిగ్గు	వెట్కమిల్లామై.	
అపమాలినతనము.	అవమానం, లజ్జై, వెట్కం.	అవమాన.
అపత్రపిష్ణువు. సిగ్గుగలవాఁడు.	మిగవుం సంకోచి.	సంకోచ, స్వభావవుళ్లవను.
అపథము. తప్పుత్రోవ.	తవఱియ పాదై.	తప్పుదారి.
అపథ్యము. పథ్యముకానటువంటిది.	పత్తియమిల్లామై.	అపథ్యతిన్నబారదదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అపదానము. కడచినపని. సద్వృత్తి.	నడందుపోనవేలై.	ముగిసినదకెలస.
అపద్ధార్థము. శూన్యత.	వెరుమై.	శూన్యతె.
అపదిశము. రెండు దిక్కులకు మధ్య భాగము.	ఇరండు దిక్కుగళుక్కుం నడువిల్ ఉళ్ల బాగం.	ఎరడు దిక్కుగళ నడివిన స్థళ.
అపదూఱు. దూషణ, నింద.	నిందై, తిట్టు.	దూషణె.
అపదేవత. పిశాచము.	పిశాశు.	పిశాచు.
అపదేశము. నెపము, నిమిత్తము, కపటము.	శాక్కు, కారణం, కపడం, నిమిత్తం	నిమిత్త, నెప, కపట.
అపధ్వస్తుఁడు. తిరస్కరింపఁబడినవాఁడు.	ఏశిపేశప్పట్టవన్.	తిరస్కరిసల్పట్టవను.
అపనమ్మకము. (అపనమ్మిక) అవిశ్వాసము.	అవనంబిక్కై.	అపనంబికె.
అపనయనము. తొలఁగించుట.	తొలైత్తల్.	అవిశ్వాస, తొలగిసువుదు.
అపనయము. కీడు, మరణము.	తీమై, మరణం.	కేడు, మరణ, మృత్యు.
అపనయించు. తొలగించు, పోఁగొట్టు.	తొలైత్తల్, ఎడుత్తల్.	హోగాడిసు.
అపనింద. వృథాదూషణ.	నిందై.	నిందె, అపవాదు.
అపనీతము. తొలగింపఁబడినది.	తొలైక్కప్పట్టదు.	తొలగిసు.
అపనోదము. తొలగించుట.	నీక్కివిడల్.	తొలగిసువుదు.
అపన్యాయము. అధర్మము.	అదర్మం.	అధర్మ.
అపపాడి. అన్యాయము.	న్యాయమట్రదు.	అన్యాయ.
అపప్రథ. చెడ్డపేరు.	కెట్టప్పెయర్.	చెడ్డపేరు.
అపప్రదానము, లంచము.	లంజం.	లంచ.
అపభ్రంశము. అపశబ్దము, జాఱుట, ఒకభాష.	తవరానశొల్, కొచ్చైచ్చొల్, కెట్టదు. ఒరువగై మొళి.	అపశబ్ద, జారువుదు, అపభ్రంశభాషె.
అపమార్గము. పక్కలనుండు త్రోవ, కాళ్లుపిసుకుట,	పక్కత్తిల్ పోగుంవళి, నేరానవళిఅల్ల, కాల్గళై ఒత్తుదల్.	అడ్డదారి, పక్కదారి, కాలుమాలిశు.
అపమృత్యువు. అకస్మాత్తుగా చావు, గండము.	శడదిమరణం, అకాలమరణం, గండం.	అపమృత్యు, సావు, గండ.
అపయశము. అపఖ్యాతి.	అపఖ్యాది, కెట్టప్పెయర్, పళి.	అపఖ్యాతి.
అపయానము.	తవరిపోనవళి, వళితవరియదు, శేనై.	దండు, తప్పిద దారియల్లి, హోగు.
అపరగిరి. అస్తాద్రి. పడమటిదిక్కున నుండు కొండ, క్రుంకుమెట్ట.	మేర్కుమలై, సూరియన్ అస్తమిక్కుం దిశై.	అస్తాచల.

తెలుఁగు	తమిళము	కన్నడము
అపరము. ఇతరము, క్రిందిది, మీఁదిది, తర్వాతిది.	మట్రొన్రు, పిన్నాల్, కీళే, మేలే, అప్పాల్.	అపర, ఆమేలినదు, హిందె బరువుదు.
అపరకర్మ. మరణానంతరకర్మ, కర్మాంతరము. (అపరాలు)	మరణత్తిన్ పిఱగు శెయ్యుం కిరియైగళ్, కర్మాంతరం.	మరణానంతరకర్మ.
అపరంజి. బంగారము.	పశుంపొన్.	అప్పటబంగార.
అపరనామము. రెండవపేరు.	ఇరండావదు పెయర్, మట్రొరు పెయర్.	ఎరడనెయ హెసరు.
అపరపక్షము. కృష్ణపక్షము.	కృష్ణపక్షం, ఇరండామ్పక్షం.	కృష్ణపక్ష.
అపరభాగము. వెనుకటిభాగము.	పిన్ భాగం.	హిందినభాగ.
అపరరాత్రి. అర్ధరాత్రి. (అపరాతిరి)	పిన్నిరవు.	సవాకొత్తు.
అపరవము. కలహము, అపకీర్తి. అప్రతిష్ఠ.	కలగం, అపకీర్తి, కెట్టప్పెయర్.	కలహ, అపకీర్తి, అప్రతిష్ఠె, అపఖ్యాతి.
అపరస్వరము. ఎడతెగనిక్రియ.	తొడర్ందుకొండే వరుంవేలై.	నిరంతరకార్య, తడయదెఇరువ క్రియె.
అపరాంగము. దేహమునకు వెనుకటి భాగము.	ఉడలుక్కు పిన్ భాగం.	దేహదహిందెభాగవు.
అపరాజిత. పరాజయములేనిది.	తోల్వియే యరియాదదు.	సోలిల్లద.
అపరాజితము.	పశుంపొన్.	ఒందు వనఔషధ.
అపరాజితుఁడు.	పెరుమాళ్.	మహావిష్ణు.
అపరాధము. తప్పు, దండుగ, దండన.	కుట్రం, పావం, దండనై.	తప్పు, దండన, అపరాధ.
అపరాధి. తప్పుచేసినవాఁడు, నేరస్థుఁడు.	కుట్రవాళి.	తప్పుమాడిదవ.
అపరాద్ధము. తప్పినది, అపరాధియైనది.	కుట్రవాళియానదు, తవఱువదు.	తప్పిదె.
అపరాహ్ణము. దినము మూఁడుపాళ్లలో చివరిది.	పగల్ వేళైయిల్ మూన్రాంభాగం.	మధ్యాహ్నదమేలిన హొత్తు.
అపరిమితము. ఎక్కువ, పరిమితము కానిది.	అదిగం.	అధిక, మితిఇల్లదదు.
అపరిహార్యము. పోఁగొట్టకూడనిది.	తొలైత్తుక్కొళ్ళాదదు.	హోగలిసలారదదు.
అపరూపము. వికృతాకారము.	వికారమాన ఉరువం.	వికృతాకార.
అపర్ణ. పార్వతి.	పారువతి, ఉమైయాళ్.	పార్వతి.
అపలపించు. మఱుగుపుచ్చు.	మఱైత్తుక్కొళ్ళుదల్.	మరెయిడు, బచ్చిడు.
అపలితంకరణౌషధము. తెలనెరయనీయని మందు.	తలైముడి నెరైయామల్ శెయ్యుం ఒరు మరుందు.	కూదలు నరెయువదన్ను సరిమాడు ఔషధ.
అపవనము. తోఁట.	తోట్టం.	తోటె, తోపు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అపవరకము, లోగది.	ఉళ్ వీడు.	ఒళగిన కోణె, కొట్టడి.
అపవర్గము. మోక్షము, ఈవి.	మోక్షువీడు, వళ్లలాగవళంగు తన్మైయుడయ గుణం.	మోక్ష.
అపవర్జనము. విడుపు, మోక్షము, ఈవి.	విడుదల్.	బిడువుదు, మోక్ష, దాతృతె.
అపవర్తనము. మిక్కిలి తక్కువ పనుల నుండి మరలుట.	మిగవుం కుఱైంద వేలైగళిరుందు తిరుంబుదల్.	నీచఅభ్యాసగళింద బిడుగడె.
అపవాదము. దూఱు, నింద.	నిందై, పళి.	దూరు, అపవాద, నిందె.
అపవారణము. మఱుగు.	మఱైదల్.	మరె, తడికె.
అపవిత్రము. పవిత్రముకానిది.	పునిదమాగాదదు.	ప్రవిత్రవల్ల.
అపసవ్యము. కుడిభాగము, ప్రతికూలము.	వలదుపుఱం, నేరుమారానదు.	ప్రతికూల, బలభాగ.
అపస్కరము. రథములో యేదోయొక అవయవము.	తేరిన్ ఏదో ఒరుపగుది.	రథ (తేరిన) భాగ.
అపస్నాతుఁడు. చావునిమిత్తము స్నానముచేసినవాఁడు.	శావుక్కుపోయి అందకారణత్తినాల్ కుళిత్తవన్.	సావిసలవాగి స్నానమాడిదవను.
అపస్మారము. దుఃఖాదులచేఁ గలిగెడియావేశము, రోగవిశేషము.	కాక్కావలి, తెళివు ఇల్లామై	అపస్మార, మూర్ఛెరోగ, అతిదుఃఖావేశ, రోగదల్లిఆవేశ.
అపస్వరము. తప్పుస్వరము, శ్రావ్యముకానిది.	అపశురం, తవఱియస్వరం, ఇనిమైయక్కుఱంబానదు.	తప్పుస్వర, ఇంపిల్లదస్వర.
అపహరణము. మోసపుచ్చి తీసికొనిపోవుట.	మోసంశెద్దు, అపగరిత్తుపోదల్.	అపహరణె, ఎత్తికొండు హోగువదు.
అపహర్త. అపహరించువాఁడు.	అపహరిప్పవన్.	అపహారి.
అపహసించు. నవ్వు, గేలిచేయు.	గేలిశెయ్యల్, సిరిప్పు.	గేలిమాడు.
అపహసితము. అపహాసము.	సిరిప్పు.	అపహాస.
అపాంగము. కడకన్ను.	కడైక్కణ్.	అపాంగ, కటాక్ష వీక్షణ.
అపాటవము. అసక్తి.	అశై.	అసక్తతె.
అపాత్రము. అయోగ్యము.	యోగ్యదైయిల్లాద.	అయోగ్యను.
అపాత్రుఁడు. అయోగ్యుఁడు.	అయోగ్గియన్.	అయోగ్యను.
అపాదానము. ఎందుండిపాయునో అది.	ఎంగిరుందు పాయుగిరదో అదు.	ఎదింద బిడలారదుదో అదు.
అపానము. ఊపిరి లోనికిదీయుట.	శ్వాసం ఉళ్లే ఇళుత్తల్.	ఉసిరు ఉళక్కె ఎళియువురు.
అపానవాయువు. పిత్తు.	కుసువు, అపానవాయు.	హూసు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అపామార్గము. ఉత్తరేణి చెట్టు.	ఉత్తరేణిచెడి, చప్పాతి.	ఉత్తరేణి, ఒందు ఔషధద మూలికె.
అపాయము. హాని, చెఱుపు.	ఆబత్తు, మోసం, వంజగం.	అపాయ, కేడు.
అపారపారము, సముద్రము, దరిలేనిది.	కరైకాణాదదు, కడల్.	ఒడ్డుకాణిసువుదిల్లదు, అపార.
అపార్థము. తప్పర్థము.	తవఱాన ఊఱై.	తప్పిన అర్థ.
అపావృతము. కప్పఁబడినది.	మూడప్పట్టదు.	హొదిసిరువదు, ముచ్చిరువుదు.
అపావృతుఁడు. స్వతంత్రుఁడు.	విడుదలైప్పెట్రవన్.	స్వతంత్ర.
అపాశ్రయము. ఒఱగుదిండు.	ఉఱంగువదర్కు సాదగమాన తలైఅణై.	తలెఆణె, బిద్దుకొళ్లువుదక్కె ఆణె.
అపాపనము. వధము.	కొల్లువదు.	వధె, కొల్లువుదు.
అపురూపము. అపూర్వము.	అరియదు.	అపూర్వ, అపురూప.
అపువ్వము. మేడిచెట్టు.	ఇళిందంబళమ్.	ఉదుంబర.
అపూర్వము. అపురూపము.	అపూర్వం.	అపురూప.
అపూర్వవాది. మీమాంసకుఁడు.	అరింజన్.	మీమాంసక.
అపూర్వులు. క్రొత్తవారు.	పుదియవర్గళ్.	హొసదవరు.
అపేక్ష. కోరిక.	ఆశై, అవా, కోరిక్కై.	అపేక్షె.
అపేక్షించు. కోరు.	కోరుదల్.	అపేక్షిసు, కోరు.
అపేక్షితము. కోరఁబడినది.	కోరప్పట్టదు.	కోరిరువుదు.
అపేక్ష్యము. కోరఁదగినది.	కోరతగుదియుళ్లదు.	కోరతక్కుదు.
అపోహము. లేనిది ఊహించుట.	ఇల్లాదఒన్ఱై ఊగిప్పదు.	ఇల్లదద్దన్ను, ఊహిసువదు.
అప్ప. తల్లి, తండ్రి, అక్క, ఆశ్చర్యమును తెలుపునది.	తగప్పన్, తాయ్, అక్కా, ఆచ్చర్యత్తై కుఱిప్పదు.	అప్ప, తందె, అక్క, ఆశ్చర్యసూచక, అబ్బ!
అప్పగించు. ఒప్పగించు.	ఒప్పువిత్తల్.	అప్పిసు.
అప్పచ్చి. అపూపము.	అప్పం, ఒరువగై పణియారం.	అప్పచ్చి, అప్ప, ఒందుతరభక్షణ.
అప్పటము. కలపటములేనిది.	అప్పటం, కలప్పడమిల్లాదదు.	కల్తిఇల్లదదు, అప్పట.
అప్పడము. భక్ష్యవిశేషము.	అప్పళం, తిన్నప్పడుం పండం.	అప్పడ, హప్పళ.
అప్పళించు. భుజముతట్టు, కొట్టు, యత్నించు, చెఱచు, కప్పు, గ్రహించు, తుడుచు, మెత్తు.	తోళైతట్టుదల్, అడి, యత్నిత్తల్, కెడు, మూడు, తొడై, మెత్తు.	అప్పళిసు, యత్నిసు, కెడుహిసు, హొదిసు, తగు, తొంబళి, మెత్తు.
అప్పాటన్. ఆప్రకారము.	అందమాదిరి, అత్తుడన్.	ఆరీతి.
అప్పళింత. చఱపు.	కన్నైక్కి శవాల్ పోడుదల్.	అప్పళిసువుదు.
అప్పు. ఋణము, జలము.	కడన్, తణ్ణీర్.	సాల, నీరు.
అప్పుడు, ఆకాలము.	అప్పొళుదు.	ఆనాగె.

తెలుఁగు	తమిళము	కన్నడము
అప్పులకాపు. (అప్పులపోతు) అప్పు పుచ్చుకొన్నవాఁడు.	కడన్ వాంగియవన్.	యావాగలు సాల తెగియువను.
అప్పులవాఁడు. అప్పిచ్చినవాఁడు.	కడన్ కొడుత్తవన్.	సాలకొట్టవను.
అప్పువడు. ఋుణపడు.	కడన్ పడువదు.	ఋణగ్రస్తనాగు.
అప్పుసప్పులు. స్థితి, ఋణములు.	కడన్ పకు, కడనో ఉడనో.	కంవాయా, స్థితి, ఋణ.
అప్రతికారము. కృతఘ్నత.	నన్రియిల్లామై.	కృతఘ్నతె.
అప్రతిగ్రాహకుఁడు. దానము పుచ్చుకొననివాఁడు.	దానంపిడిక్కాదవన్.	దానహిడియదవను.
అప్రతిద్వంద్వుఁడు. అసమానుఁడు.	మేంబట్టన్.	అసమాన.
అప్రతిష్ఠ. అగౌరవము.	ఇగళ్, అగౌరవము.	అపకీర్తి, అగౌరవ.
అప్రతిహతము. అనివార్యము, ఎదురుదెబ్బలేనిది.	సరినిగర్ ఇల్లాదదు.	అనివార్య, ఎదురిల్లదద్దు.
అప్రతిహతుఁడు. అడ్డములేనివాఁడు.	నిగర ఇల్లాదవన్.	అడ్డిఇల్లాదవను.
అప్రదక్షిణము. ఎడమప్రక్కగా చుట్టుట.	ఇడదు పుఱమాగవలం వరుదల్.	ఎడగడెయింద సుత్తువుదు.
అప్రమాణము. తప్పుప్రమాణము, నిరాధారము.	తప్పు ప్రమాణం, శాన్రిల్లాదదు.	తప్పుప్రమాణ, ఆధారవిల్లదదు.
అప్రమేయము. మితిచెప్పఁదగినది, అగోచరము. తలుగనిది.	కణ్ణుక్కు తెరియాదదు, కణ్ణయాదదు.	అగోచర, మితిఇల్లదదు.
అప్రయోజకుఁడు. ప్రయోజకుఁడుకాని వాఁడు, కొఱమాలినవాఁడు.	పయనిల్లాదవన్, వేలైయట్రవన్, 'ఉదవాక్కరై'.	అప్రయోజక, కెలసక్కె బారదవను.
అప్రయోజనము. ప్రయోజనములేమి.	పయనిల్లాదదు.	అప్రశస్త.
అప్రసక్తము. అడుఁగబడనిది.	వేండాదదు.	అక్కరె ఇల్లదసుద్ది.
అప్రసిద్ధము. ప్రసిద్ధము కానిది.	పిరసిద్దమిల్లాదదు.	అప్రసిద్ధవస్తు.
అప్రాప్యము. పొందశక్యముకానిది.	కిడైక్కముడియాదదు.	పడెయలు అసాధ్యవాదుదు.
అప్రామాణికుఁడు. ప్రామాణికుఁడు కానివాఁడు.	శాస్తిరత్తై అనుసరిత్తు పోగాదవన్.	అప్రామాణిక.
అప్రాచ్యుఁడు. పంక్తియందు భుజింపఁదగనివాఁడు.	ఎల్లోరుడన్ సమానమాగ పుశిక్కతగుదియట్రవన్.	పంక్తియల్లికూడువ అర్హతె ఇల్లదవను.
అప్సరస. దేవవేశ్య, అప్సర, అచ్చర, స్త్రీ, అందగత్తె.	అప్సర స్త్రీ, దేవవేశై, అళగి.	దేవవేశ్యె, సుందరి.
అఫలము. ఫలములేనిది.	పలం తరాదదు, నిసైత్తదై తరాదదు.	ఫలమిల్లదె ఇరువుదు.
అబందర. క్రమములేనిది.	కిరమమాగాదదు.	అక్రమవిషయ.

అబంసుబం. శుభాశుభములు.	నల్లదు కెట్టదు అరియామై.	శుభాశుభ.
అబక. కొయ్యతెడ్డు.	అబక్కై.	కట్టిగెతెడ్డు.
అబద్ధము. అనృతము, అసత్యము, అనర్థకము.	పొయ్యిపేశుదల్.	సుళ్ళు, అసత్య, అనర్థ.
అబల. స్త్రీ.	అబలై, పెణ్.	స్త్రీ.
అబాధము. అడ్డపాటులేనిది.	ఉబాదై ఇల్లామై.	అబాధిత, తడెయిల్లదదు.
అబాధితము. నిరాక్షేపమైనది.	తడైయిల్లాదదు.	ఆక్షేపరహిత, తడెఇల్లదదు.
అబిసీలు. షికారు, వాహ్యాళి.	వెళియే శుట్రివరుదల్.	విహార, వాహ్యాళి.
అబోధము. తెలివిలేనిది, అర్థముకానిది, మేలుకొననిది.	అఱివట్రదు, మూళైయిల్లాదదు, విళిత్తిరాదదు.	మూర్ఖతె, అర్థవాగాదదు, నిద్రిసువదు.
అబోధవేళ. అపరరాత్రి, అనధ్యయనవేళ, మేలుకొననివేళ.	పిన్ ఇరవు, పాదిరాత్రి, వేదియర్ ఓదాదవేళై.	సవాహొత్తు, అపరరాత్రి, అనధ్యయనవేళె, హెచ్చరికెఇల్లదవేళె.
అబ్జుఁడు. బ్రహ్మ.	పిరమ్మన్.	బ్రహ్మ.
అబ్జబాంధవుఁడు సూర్యుడు.	సూర్యన్, కదిరవన్.	సూర్య.
అబ్జము. తామర, ఉప్పు, శంఖు.	తామరై, ఉప్పుశంగు.	తామరె, శంఖ.
అబ్జయోని. బ్రహ్మ.	పిరమ్మన్.	బ్రహ్మ.
అబ్జారి. చంద్రుఁడు.	చందిరన్, మది.	చంద్ర.
అబ్జిని. సరస్సు.	కుళం.	హూగొళ, కమల, సరోవర.
అబ్జుఁడు. చంద్రుఁడు.	చందిరన్.	చంద్ర.
అబ్దము. సంవత్సరము, ఏడు, అద్దము, మబ్బు.	వరుషం, ఆణ్డు	సంవత్సర, సాల, కన్నడి, మోడ.
అబ్ధి. సముద్రము.	కడల్.	సముద్ర.
అబ్ధికఫము. నురుగు.	నురై.	బురుగు.
అబ్ధిజ. లక్ష్మీదేవి.	తిరుమగళ్.	లక్ష్మీదేవి.
అబ్ధిజుఁడు. చంద్రుఁడు.	చందిరన్.	చంద్ర.
అబ్ధిమేఖల. భూమి.	బూమి.	భూమి.
అబ్బ. తండ్రి, బాధను ఆశ్చర్యమును తెల్పుమాట, అద్భుతము.	అప్పన్, అప్పా, ఉబాదయై అఱివిక్కుంచొల్, ఆచ్చరియం.	అప్ప, అబ్బ! హెడ్డ, ఆశ్చర్య, అద్భుత.
అపారము.	ఆచ్చరియం, అపారం, అధికం.	ఆశ్చర్య, అపార.
అబ్బాటు. జనసమ్మర్దమునఁ గలిగెడు ఉక్క.	పుళుక్కం.	సెకె.

తెలుఁగు	తమిళము	కన్నడము
అభినిరతి. రుచి, చొరవ.	పట్రు, ఆశై.	రుచి, నుగ్గువుదు.
అభినివేశము. చొరవ, ప్రవేశము, కొంత జ్ఞానము.	తొళిలిల్ ప్రవేశిత్తల్.	ప్రవేశ, జ్ఞాన, నుగ్గినదెవుదు.
అభినుతము. స్తుతింపఁబడినది.	తుదిక్కప్పట్టదు.	స్తుతిసల్పట్టదు.
అభినుతి. స్తుతి.	తుది.	స్తోత్ర.
అభినుతించు. స్తుతించు.	తుదప్పదు.	స్తుతిసువుదు.
అభిపాతము. పడుట.	విళువల్.	పతిన, బీళువుదు.
అభిప్రాయము. తాత్పర్యము, తలఁపు.	అభిప్రాయము, ఎణ్ణం, నినైప్పు.	తాత్పర్య. అభిప్రాయ.
అభిప్రేతము. సమ్మతము, తలఁపఁబడినది.	సమ్మదం, నినైక్కప్పట్టదు.	సమ్మత, యోచనె.
అభిభవము. తిరస్కారము, అవమానము, భంగము.	అవమదిప్పు.	తిరస్కార, అవమాన, గర్వభంగ.
అభిభవించు. తిరస్కరించు.	అవమదిత్తల్.	తిరస్కారమాడు.
అభిభూతము. తిరస్కరింపఁబడినది.	అవమదిక్కప్పట్టదు.	తిరస్కరిసల్పట్ట.
అభిమంత్రణము పిలుపు, ఆహ్వానము.	అళైప్పు, ఆహ్వానము, కూప్పిడుదల్.	నిమంత్రణె.
అభిమతము. సమ్మతి.	సమ్మదం, ఒప్పుదల్.	సమ్మద.
అభిమర్దనము. యుద్ధము.	యుద్ధం, పోర్.	కాగళ, పోరు.
అభిమానము, గర్వము, అజ్ఞానము, ప్రేమ.	ఆశై, గర్వం, అజ్ఞానం.	గర్వ, అజ్ఞాన, ప్రేమ.
అభిమాని. అభిమానము గలవాఁడు.	ఆశైయుళ్లవన్.	ఆత్మాభిమాని, కోపిష్ట.
అభిమానించు. గొప్పపరచు.	అభిమానిత్తల్.	అభిమానిసు.
అభిముఖము. ఎదురుముఖమైనది, తనకు అనుకూలమైనది.	నేర్ ముగమాగ ఇరుప్పదు. తనక్కు అనుకూలమానదు.	ఎదురుబదురు, అనుకూలవాదుదు.
అభియాతి. శత్రువు.	పగైవన్.	విరోధి.
అభియోగి. (యోగి). పిర్యాది.	ఫిర్యాదు శెయ్బన్.	ఫిర్యాదిగార.
అభిరతి. అపేక్ష.	కోరిక్కై.	అపేక్షె.
అభిరామము. అందమైనది, ఒప్పిదమైనది.	అళగానదు, ఇన్బమానదు.	చెలువాదదు.
అభిరుచి. ఆత్యాసక్తి.	ఆదిక పిరియమాయిరుత్తల్.	అత్యాసక్తి.
అభిలషించు. కోరు.	వేండు.	కోరు.
అభిలాపము. శబ్దము.	సత్తం.	శబ్ద.
అభిలాష. కోరిక.	కోరిక్కై.	కోరికె.

తెలుఁగు	తమిళము	కన్నడము
అభివందనము. నమస్కారము.	నమస్కరిత్తల్, వణక్కంశెలుత్తల్.	నమస్కార.
అభివంద్యులు. పూజ్యులు.	పూజైక్కురియవర్గళ్.	గౌరవనీయరు.
అభివాదనము. మ్రొక్కుట, గోత్రాదులు చెప్పి పాదములు తాకి చేయు నమస్కారములు.	తలైయిల్ మండియిట్టు గోత్తిరం చొల్లి పాదంగళై తొట్టు వణంగుదల్.	కైముగియువుదు, ప్రవరగోత్రవన్ను హేళి కివిగళుముచ్చి సాష్టాంగమాడువుదు.
అభివృద్ధి. పెంపు.	పెరుక్కుదల్.	బెళవణిగె.
అభివ్యక్తము. స్పష్టము, ప్రకటము.	తెళివు, విళంబరం.	స్పష్టవాదదు, ప్రకటవాగిరువుదు.
అభిశంసనము. నింద.	నిందై.	నిందె.
అభిశస్తి. దూఱుట, వేఁడుట.	తిట్టు, వేండు.	దూరువుదు, బేడువుదు.
అభిశస్తుఁడు. నిందింపఁబడినవాఁడు.	నిందిక్కప్పట్టవన్.	నిందిత.
అభిశాపము. అపదూఱు.	నిందై.	అపవాదు.
అభిషంగము. అవమానము, తిట్టు.	అవమానం, తిట్టు.	అవమాన. నిందె.
అభిషవము. కల్లు, స్నానము, యజ్ఞము.	కళ్, కుళిత్తల్, వేళ్వి.	హెండ, స్నాన, యజ్ఞ.
రింగులు. చీరకుచ్చెళ్ళు.	సేలైయిల్ మడిప్పుగళ్.	సీరెయ నిరిగెగళు.
రికాబు. గుఱ్ఱముసెక్కు మెట్టువంటిది.	కుదిరైమేల్ ఏరుకదక్కు పడి.	కుదురెయ రికాబు.
రిక్క. నక్షత్రము.	నట్చత్తిరమ్, మీన్, కాడు, వెఱుమై.	నక్షత్ర.
రిక్తము. వట్టిది, అడవి.	వెఱుమై, కాడు.	ఏనూఇల్లద, అడవి.
రిక్తుఁడు. దరిద్రుఁడు.	ఏళై.	దరిద్ర.
రిత్త. వట్టి, అసత్యపు, ఊరక.	పోలి, పాయ్నిరైన్ద.	సుళ్ళు, బరి, సుమ్మనె.
రిత్తవోవు. వ్యర్థమగు, వృథాయగు.	వీణాగుదల్.	వ్యర్థవాద, వృథాఆద.
రిపువు. శత్రువు.	పగైవన్.	శత్రు.
రిమ్మ. తెవులు, ఉన్మాదము.	పైత్తియమ్.	తెగులు, ఉన్మాద.
రివాజు. వాడుక.	వాడిక్కై, వళక్కమ్.	వాడికె.

రీ

తెలుఁగు	తమిళము	కన్నడము
రీతి. విధము, తెఱగు, పద్ధతి, ఒక కావ్య రచనాశైలి.	విదమ్, ముఱై, కాప్పియమ్, ఎళుదుమ్ ఒరుముఱై.	బగె, తరహా, రచనాశైలి.

రు

తెలుఁగు	తమిళము	కన్నడము
రు. బహువచన, మర్యాదార్థక ప్రత్యయము. (మీరు, వారు)	'కన్మై' యినై కఱిక్కుం సొల్.	నీవు, అవరు, బహువచనార్థక ప్రత్యయ.
రుంజ. ఒకవిధమైన చర్మవాద్యము.	ఒరు తోల్ వాద్దియత్తిన్ పెయర్.	చర్మవాద్య.
రుండము. తెగిన తల.	అఱున్ద తలై.	రుండ, కడిద తలె.
రుగ్ణత. రోగము, వ్యాధి, నొప్పి.	నోయ్, వియాది.	రోగ, నోవు, వ్యాధి.
రుచి. నోటికి తెలియు చవి, ఇచ్ఛ, అభిరుచి, రంగు, కాంతి, కమ్మదనము.	రుసి, ఒళి, కోరిక్కై.	రుచి, సవి, ఇచ్ఛె, రంగు, కాంతి.
రుచిరము. ఒప్పిదమైనది, తగినది.	తగున్దదు.	ఒప్పిరువుదు, ఉచితవాదుదు.
రుచ్యము. తియ్యనిది.	ఇనియదు.	సవియుళ్లదు.
రుజ. బాధ, రోగము.	ఉబాదై, నోయ్.	బాధె, రోగ.
రుజూవు. నిరూపణ, దృష్టాంతము, సాక్ష్యము.	శాన్రు, సాట్చియమ్.	నిరూపణె, దృష్టాంత, సాక్ష్య.
రుజూవుచేయు. నిరూపించు.	నిరూపిత్తల్.	నిరూపిసు.
రుతము. పశుపక్ష్యాదుల కూత, అఱుపు, ధ్వని.	పఱవైగళ్ ముదలియవట్రిన్ ఒలి.	పక్షిగళ ధ్వని.
రుదము. ఏడ్పు.	అళుగై.	అళువుదు.
రుదితము. ఏడ్పు, రోదనము.	అళుగై.	రోదన.
రుదురాక్ష. రుద్రాక్ష.	రుద్దిరాట్చై.	రుద్రాక్షి.
రుద్దు. తోము, మర్దించు.	తేయ్.	మర్దిసు, ఒరసు, ఉజ్జు.
రుద్దుడు. తోమకము, మర్దనము.	తేయ్ప్పు, తుడైప్పు.	తిక్కువుదు.
రుద్రభూమి. శ్మశానము.	సుడుకాడు.	శ్మశాన. మసాణ.
రుద్రము. భయంకరమైనది; శివస్తోత్రము.	బయంగరమానదు, శివపెరుమానిన్ తోత్తిరమ్.	భయంకర, శివస్తోత్ర.
రుధిరము. నెత్తురు, ఎఱుపురంగు.	ఇరత్తమ్, సివప్పునిఱమ్.	రక్త, కెంపు బణ్ణ.
రుద్ధము. నిరుద్ధము, అడ్డగింపఁబడినది, చుట్టఁబడినది.	తడుక్కప్పట్టదు, సుట్రప్పట్టదు.	తడెసిద, నిరుద్ధ, సుత్తిరువుదు.
రుబ్బు. ఱోటిలో మెత్తగా జావయగునట్లు నూఱు.	అరై, రుబ్బువదు.	మసెయు, నూఱు.
రుబ్బుడుగుండు. రుబ్బుపాత్రము, రుబ్బుఱాయి.	అరైక్కుంకల్.	మసెగల్లు, ఉరుళుకల్లు.

తెలుఁగు	తమిళము	కన్నడము
రుబ్బుడుఱోలు. రుబ్బుటకు తగినపల్లము గల ఱోలు.	ఉఱల్.	ఒరళు.
రుమాలు. పైపంచ, తలపాగ గుడ్డ, రుమాలువు.	మేల్ కుట్టై, తలప్పాగై కుట్టై.	మేల్పంజె, రుమాల బట్టె.
రువ్వు. విసరు, చిమ్ము.	విట్టుఎరి, వీశు.	ఎసె, చల్లు.
రుసుము. చెల్లింపవలసిన పైకము.	కట్టవేండియ పణం.	సల్లిస తక్క రొక్క.

రూ

తెలుఁగు	తమిళము	కన్నడము
రూక. చిన్నము ఎత్తు నాణెము, వెండి గాని బంగారముగాని.	వెళ్లి అల్లదు తంగనాణయమ్.	బెళ్ళియ, బంగారద నాణ్య.
రూడి. రూఢి, గట్టి, దృఢము, ఊర్జితము, ప్రసిద్ధి, నిశ్చయము.	కరార్, గట్టి.	రూఢి, గట్టి, దృఢ, ఊర్జిత, ప్రసిద్ధి.
రూఢము. రూఢియైనది, మెలకెత్తినది.	నన్రాగ తెరిందదు, ముళైత్తదు.	ప్రసిద్ధవాదదు, మొళెయిట్టదు.
రూపకము. నాటకము, ఒక అర్థాలంకారము, రూపము, ఒక తాళము.	నాటకమ్, ఇశైయిన్ తాళత్తిన్ పెయర్, ఓర్ అణి, అలంగారం.	నాటక, అర్థాలంకార, రూప, ఒందు తాళ.
రూపము. ఆకారము, ఆకృతి, అందము, సౌందర్యము, విధము, పోలిక, ప్రతిబింబము, రూపు.	ఉరువమ్, అళగు, ఎళిల్, ముఱై.	ఆకృతి, రూప, చెలువు, ప్రతిబింబ, సొగసు.
రూపరి. రూపసి, అందగాఁడు, అందగత్తె, రూపవంతుఁడు, చక్కనివాఁడు.	అళగన్, అళగి, పార్పదర్కు నన్రాగ ఇరుప్పవన్.	రూపవంత.
రూపఱు. చచ్చు, నశించు, రూపము చెడు, అంగహీనమగు, రూపడఁగు. (రూపడచు, చంపు)	ఇఱన్దువిడు, ఉరువంకెడు.	సాయు, బాడి ఉదురు, అంగహీనవాగు, రూపకెడు.
రూపలావణ్యము. అందము, చక్కని ఆకారమువలని సౌందర్యము.	ఎళిల్, అళగు.	చంద, ఒళ్ళెశరీర, నిర్మాణ.
రూపాజీవ. వేశ్య, నటి.	విలైమాదు.	వేశ్యె, నటి.
రూపాయి. రూపిక.	రూపాయ్.	రూపాయి.
రూపించు. నిరూపించు.	నిరూపిత్తల్.	నిరూపిసు.
రూపు. రూపము.	ఉరువమ్.	రూప.
రూపుమాపు. చంపు, వికార మొనర్చు.	కొల్, వికారమాక్కు.	కొల్లు, వికారమాడు.

తెలుఁగు	తమిళము	కన్నడము
రూపుచెడు. వికారమగు, నశించు, రూపము చెడు.	వికారమాగుదల్, నశిత్తల్.	వికారవాగు, నాశనవాగు.
రూప్యము. రూపాయ.	రూపాయ్.	రూపాయి.

రె

తెలుఁగు	తమిళము	కన్నడము
రె. ప్రశంస, ఆశ్చర్యములను తెలుపును, బళిరె, అరరె, రే.	ఆచ్చరియ శ్కుఱి.	ప్రశంసె, భళిర.
రెండు. సంఖ్య, భేదము.	ఇరండు.	ఎరడు, వ్యత్యాస.
రెంబ. రెమ్మ.		రెమ్మ.
రెక్క. తెక్క, పక్షులరెక్క, చేయి.	ఇరక్కై, కై.	గరి, కై, రెక్కె.
రెక్కొను. వర్ధిల్లు.	వాళ్దల్.	బాళు.
రెచ్చు. విజృంభించు, కోపాదులు ఎక్కువయగు.	రెచ్చిప్పోగుదల్, కోపం ముదలియవై అదిగమాగుదల్.	విజృంభిసు, కోపహెచ్చాగు.
రెట్ట. భుజము; పక్షుల మలము.	పఱవైగళిన్ మలమ్.	తెక్కె, తోళు, హక్కియ మల.
రెట్టి. ఇబ్బడి, రెట్టింపు.	మడంగు.	ఇమ్మడి, ఎరడరష్టు.
రెపరెప. నిప్పురగులు చప్పుడు, సన్నగా చక్కఁగా ఎదుగు, ఆకలి.	నెరుప్పు మూట్టుకొళ్ళుం ఒలి, పసి.	సీయధ్వని, మెల్లక్కె వృద్ధియాగు, హసి.
రెప్ప. కంటిరెప్ప.	ఇమై.	కణ్ణిన రెప్పె.
రెమ్మ. చెట్టుయొక్క చిన్నకొమ్మ.	మరత్తిన్ సిఱుకొడి.	రెంబె, హిండు, కిత్తు.
రెమ్ము. ఒడిసికొను, తటాలున లాగికొను, పెఱుకు.	ఇళుత్తుక్కొళ్, పిడింగిక్కొళ్.	కసిదుతెగె, కివుదు, బళెసి కొళ్ళు.
రెయి. రేయి, రాత్రి.	ఇరవు.	ఇరుళు.
రెల్ల. రెళ్ళ, మెతుకు, ఆకులతోడి చెట్టు పుల్ల.	కోత్తుపరికై, ఎలైగళుళ్ళ శిరుకిళై.	ఎలెగళ జతెయల్లిరువ టొంగె.

రే

తెలుఁగు	తమిళము	కన్నడము
రే. రేయి, అరే!	ఇరవు, ఆచ్చరియ శ్కుఱి.	రాత్రి, అరే.
రేగు. ఉద్రేకించు, రేగుచెట్టు.	తూణ్డు.	ఉద్రేకిసు, బోరెగిడ.
రేచు. రెచ్చగొట్టు, రేపు.	తూణ్డివిడుదల్.	హెచ్చె, ఎబ్బిసు.

తెలుఁగు	తమిళము	కన్నడము
రేక. జాబు, రేఖ.	కడిదమ్.	లేఖె, రేఖె.
రేకు. లోహముతో చేయఁబడిన అట్టవంటిది.	తగడు.	లోహద తగడు.
రేకెత్తు. వర్ధిల్లు.	వాళ్.	వర్ధిసు.
రేఖ. పంక్తి, గీఱ, ఆకృతి, రూపురేఖలు.	వరిసై, ఉరువమ్, రేకై.	పంక్తి, రేఖె, ఆకృతి, రూపురేఖె.
రేఖాగణితము. క్షేత్రగణితము.	నిలక్కణక్కియల్.	క్షేత్రగణిత.
రేగడ. రేగడి, రేవడ, బంకమన్ను.	కళిమణ్.	ఎరె, జిగుటుమణ్ణు.
రేచకము. ఊపిరి విడుచుట.	ఇరేశకమ్, పిరాణాయామమ్.	ప్రాణాయామ, ఉసురు బిడు.
రేచనము. విరేచనము.	బేది.	విరేచన.
రేచీకటి. రాత్రి కన్ను తెలియకయుండుట.	ఇరవిల్ కణ్ తెరియామై.	రాత్రిపరుడు.
రేణము. దూడపేడ.	కన్రిన్ శాణి.	కరు సగణి.
రేణు. రేణువు, మిక్కిలి చిన్నతునుక, దుమ్ము.	తుళి, దూసి.	ధూళి.
రేతము. రేతస్సు, వీర్యము, ఇంద్రియము.	వీరియమ్, పులన్.	రేతస్సు, వీర్య, ఇంద్రియ.
రేతిరి. రాత్రి.	ఇరవు.	ఇరుళు.
రేదొర. చంద్రుడు.	చన్దిరన్.	నిశాకర.
రేద్రిమ్మరి. రాత్రి తిరుగువాఁడు, దొంగ, రాక్షసుఁడు.	ఇరవిల్ తిరిబవన్, తిరుడన్, అరక్కన్.	రాత్రితిరుక, కళ్ల, నిశాచర, రాక్షస.
రేను. రేగుచెట్టు.	ఇళందమరం.	బోరెగిడ.
రేపకడ. ప్రాతఃకాలము, తెల్లవాఱుజాము.	కాలై నేరమ్, విడియర్ కాలై.	ప్రాతఃకాల, బెళగ ముంజావె.
రేపు. ప్రాతఃకాలము, మధ్యాహ్నమునకు ముందరిపగలు, పూర్వాహ్ణము, మఱుసటిదినము.	కాలై నేరమ్.	ప్రాతఃకాల, పూర్వాహ్ణ, మారనెయ దిన.
రేపులుగు. వెన్నెలపక్షి, చకోరము.	చకోరమ్.	చకోర.
రేఫము. రవర్ణము.	‘ర’ ఎన్నుం ఎళుత్తు.	‘ర’ వర్ణ.
రేయి. రాత్రి. (రూ. రె. రెయి)	ఇరవు.	రాత్రి.
రేయు. విజృంభించు, రేచు.	పాయ్దల్.	విజృంభిసు, రేగు.
రేయెండ. వెన్నెల.	వెన్నిలా.	బెళదింగళు.

తెలుఁగు	తమిళము	కన్నడము
రేరాయఁడు. రేరాజు, రేఱేఁడు, చంద్రుఁడు.	చన్దిరన్, మది.	చంద్ర.
రేవఁడు. రేవులోనుండువాఁడు, చాకలి, కుత్సితుఁడు.	వణ్ణాన్, కయవన్.	అగస, కుత్సిత.
రేపగలు. రేవగలు, రేయింబవళ్ళు, అహోరాత్రము, ఎల్లప్పుడు.	ఇరవుం పగలుమాగ, ఎప్పొళుదుమ్, ఎల్లా నేరంగళిలుమ్.	హగలిరుళు, యావాగలు.
రేవు. నదులలో, చెఱువులలో, సముద్రములలో దిగుటకుగాని ఓడలను నిలుపుటకుగాని అనువైనచోటు.	ఆట్రిలుమ్, కడలిలుం ఇఱంగత్తక్క వసదియాన ఇడం రేవు.	రేవు.
రేవుపట్టణము. రేవుగల సముద్రతీర నగరము, ఎగుమతి, తిగుమతిచేయు పట్టణము, కరవాకపట్టణము.	తుఱైముగపట్టినమ్, ఏట్రుమది ఇఱక్కుమది శెయ్యుం ఇడమ్.	రేవుపట్న, నౌకాశ్రయ స్థళ.
రేవెలుగు. చంద్రుఁడు.	చన్దిరన్, తణ్ కదిరవన్.	చంద్ర.

రై

తెలుఁగు	తమిళము	కన్నడము
రై. ధనము, విడిముడి.	పణమ్.	సంపత్తు, వదులు కుణికె.
రైక. ఱవిక, కంచుకము.	ఇరవిక్కై.	రవికె, కంచుక.
రైతు. పంటకాపు, రయితు, కృషీవలుఁడు, వ్యవసాయము చేయువాఁడు.	ఉళవన్, వివసాయి.	రైత, ఊళువను.

రో

తెలుఁగు	తమిళము	కన్నడము
రో. రో, స్త్రీలను సంబోధించునప్పుడు చేర్చునది, అమ్మరో; పురుషుల కేక వచనము, ఏమిరోవు.	పెణ్గళై కూప్పిడుంపొళుదు సేర్క్కుం సొల్, ఆణ్గళుక్కు అడా ఎన్నుం చొల్.	హెంగుసర కరెదు సంబోధిసువమాతు, పురుషరిగె ఏకవచన సంబోధనె.
రోంజుడు. ప్రలాపము.	పిదట్రల్.	ఒణహారటె, గుణుగుట్టు.
రోండి. నడుములో ప్రక్కభాగము.	ఇడుప్పిన్ ఒరుపక్కమ్.	నడువిన పార్శ్వ.
రోండు. రోజు, శ్వాసరోగము, ఆయాసము.	మేల్మూచ్చి వాంగుదల్, ఆయాశమ్.	శ్వాసరోగ, ఆయాస.
రోంప. పీనసరోగము, జలుబు, పడిసెము.	జలదోషమ్, శళి.	నెగడి, చళి.

తెలుఁగు	తమిళము	కన్నడము
రొంపి. బురద, అొంపి.	సేఱు.	కెసరు.
రొంపిదుక్కి. అడుసులో దుక్కి నీటి బురదలో దున్నుట.	సేట్రిల్ ఉళుదల్.	కెసరినమడకె, కెసరినల్లే రంటె హొడెయు.
రొక్కము. ధనము, డబ్బు, వెల, సమూహము.	రొక్కమ్, పణమ్, విలై, సమూగమ్. (ముదల్ పణమ్)	రొక్క, హణ, బెలె, గుంపు.
రొట్ట. చిన్నకొమ్మ, మండ.	సిఱుకిళై.	రెంబె, మండె.
రొట్టియ. రొట్టె, భక్ష్య విశేషము.	రొట్టి, తిన్ బండమ్.	రొట్టి, భక్ష్య.
రొడ్డు. రొండు, ఎక్కువ. (పులుపు రొడ్డు)	అదికమ్. (పుళిప్పు అదికమ్)	అతి, గొడ్డుహుళి.
రొద. పక్షులు,మనుష్యులు చేయు కలకల ధ్వని, సహింపరానిధ్వని, చింత.	పరవైగళుం, మనిదర్గళుం సెయ్యుం ఒలి, కవలై.	కలకలశబ్ద, గలాటె, చింతె.
రొదాళము. చూ. రొద.	శత్తం.	కలకల శబ్ద.
రొప్పు. రొజుచు కోపించు, ఎక్కువగా కోపించు, అఱచు.	మూచ్చు వాంగుదల్, సినం కొళ్లుదల్.	పంగిసు, గుణుగుట్టు, జబ్బరిసు.
రొమ్ము. అొమ్ము, ఉరము.	మార్బు.	ఎదె.
రొయి. రొయ్యి.	చెమ్మీన్.	మీనిన తరహ.
రొయ్య. ఒకవిధమైన చేప.	చెమ్మీన్. (ఎరా)	ఒందు తరహ మీను.
రొల్లు. ప్రలాపము.	ఉళరు, పిదట్రు.	ప్రలాప.
రొష్టు. చూ. గలబ, తొందర, గలభా. కలఁత, అల్లరి.	తొందరవు, కవలై.	తొందరె, ధావంత, చింతె, గలాటె.

రో

తెలుఁగు	తమిళము	కన్నడము
రోయి. రో, చూ. రోధనము, విలువ.	పణమ్, విలై.	హణ, బెలె, కట్టిలద.
రోకటిబండ. దంచుటకు తగిన తాయి, పొన్ను లేని రోకలి, ఒక పురుగు.	ఉలక్కై, ఒరుపుళు.	ఒనకె, ఒందుహుళు.
రోకలి. ముసలము, దంచెడు లావు పొడుగు కొయ్య.	ఉలక్కై.	ముసల, ఒనకె.
రోగము. వ్యాధి, తెవులు.	నోయ్, వియాది.	వ్యాధి, తెగులు.
రోగి. వ్యాధిగ్రస్తుఁడు.	నోయాళి.	వ్యాధిగ్రస్త.
రోచకము. దీపనము, ఆకఁలి పుట్టించునది, రోచనము.	పసియై ఉండాక్కువదు.	దీపన, హసివు హుట్టిసువ.

తెలుఁగు	తమిళము	కన్నడము
రోచనము. గోరోచనము.	గోరోజనమ్.	గోరోచన.
రోజు. నిట్టూర్పు, శ్వాసనిరోధము, దినము.	నాళ్.	నిట్టుసురుబిడు, శ్వాసనిరోధ, దిన.
రోత. జగుప్స.	కడ్వాప్పి.	జగుప్సె.
రోదనము. ఏడ్పు, కన్నీరునించు.	అళుగై.	అళువుదు.
రోదసి. భూమ్యాకాశముల నడిమి చోటు.	విణ్ వెళి.	భూమి ఆకాశద నడువినస్థళ.
రోధకము. నిరోధకము, అడ్డునది, ఆపునది.	తడుప్పదు.	నిరోధక. (బిరకు)
రోధస్సు. నదీతీరము, గట్టు, అంతరిక్షము.	ఆట్రుంగరై, ఆకాయమ్.	నదీతీర, ఒడ్డు, అంతరిక్ష.
రోపణము. ఆరోపణము, మోపుట.	ఆరోపిత్తల్, శుమత్తల్.	ఆరోపణ, హేరువదు.
రోపము. బాణము.	అంబు.	బాణ.
రోమంథము. పశువులు నెమరువేయుట.	మాడు అశైపోడుదల్.	దనగళు మెలుకు హాకువుదు.
రోమకూపము. రోమరంధ్రము.	మయిర్ తుళై.	రోమగళ రంధ్రగళు.
రోమము. వెండ్రుక.	మయిర్.	కూదల్.
రోమరాజి. నూగారు, రోమలత, రోమావళి.	మయిర్ సమూగమ్.	రోమావళి.
రోమాంచము. గగుర్పాటు, రోమహర్షణము.	మయిర్ సిలిర్తల్.	రోమాంచ, మైజుమ్మెన్ను జల్లెన్నోణ.
రోయి. నింద, ఎరవు, చేబదులు, కుదువ, వేశ్యాశుల్కము.	నిన్దై, కైబదిల్, అడగు.	నిందె, ఎరవు, కైబదులు, బత్తిదు, వేశ్యాశుల్క.
రోయు. రోతపడు.	అసింగప్పడు.	' ఛీ ' యన్ను.
రోలంబము. తుమ్మెద, భృంగము.	తేనీ.	తుంబి, భృంగ.
రోవెల. వేశ్యకిచ్చెదనని ఒప్పుకొన్న డబ్బు.	దాశిగళుక్కు తరుం పణమ్.	వేశ్యగె గొత్తుమాడిద బెలె.
రోవెలది. వేశ్య.	విలైమాదు.	వేశ్యె.
రోషము. కోపము, రోషగాఁడు, కోపగాఁడు, కోపి.	కోవమ్, రోషమ్.	కోప, రోష, కోపిష్ఠ.
రోసము. రోషము.	రోషమ్.	రోస.
రోహణము. ఆరోహణము, ఎక్కుట.	ఏఱుదల్.	ఏరువుదు.

రౌ

తెలుఁగు	తమిళము	కన్నడము
రౌతు. సాది, రవుతు, గుఱ్ఱము నెక్కువాఁడు.	కుదిరై వీరన్.	స్వార. అశ్వారోహక.
రౌద్రము. భయంకరము, తొమ్మిది రసములలో నొకటి.	ఒన్బదు రసంగళిల్ ఒన్రు, అచ్చం తరువదు.	భయంకర, ఒందురస.

ఱ

తెలుఁగు	తమిళము	కన్నడము
ఱంకు. జారత్వము, తంట.	ఒళుక్కు, కేడు.	జారత్వ, తంటె.
ఱంకు(గు)లరాట్నము. (రంగులరాట్న మనుటసరి).	రంగరాట్టినమ్,కుళందైగళ్ విళైయాడుం రాట్టినం.	బణ్ణదరాట్న.
ఱంకె. ఎద్దుయొక్క అఱపు.	ఎరుదిన్ ఒలి.	ఎత్తిన 'మూ' ఎంబదని.
ఱంతు. రొద, గోల, నింపు.	కూచ్చల్, శత్తమ్, నిందై.	గొడవె, నిందె.
ఱంపము. కొయ్యను కోసెడు పనిముట్టు.	రంప.	రంప, కరగస.
ఱట్టు. నింద, అపకీర్తి, ఱవ్వ.	కెట్టపెయర్, ఇగళ్చ్చి.	రట్టు, నిందె, అపఖ్యాతి.
ఱప్ప. చిన్నఱాయి.	సిరియకల్.	సణ్ణకల్లు.
ఱయిక. ఱవిక, రవిక, జాకెట్టు.	ఇరవిక్కై.	కుప్పస.
ఱవరవ. రవరవ, మనస్తాపము, అసూయ.	పొఱామై, మనత్తాపమ్.	రవరవె, మనస్తాప, మత్సర.
ఱవ్వ. చూ. ఱట్టు.	కెట్టపెయర్.	రట్టు.

ఱా

తెలుఁగు	తమిళము	కన్నడము
ఱా. రాయి.	కల్.	కల్లు.
ఱాచు. నలుపు, రుద్దు, రాచు.	నశుక్కు, తేయ్ప్పదు.	ఉజ్జు, తిక్కు, ఒత్తిడు.
ఱాతిగుండె. కఠినహృదయము.	కల్ నెంజు.	కల్లుఎదె.
ఱాపు. నలుపు, అదుము, రాయిడి, గలభా.	ఒరాయిదల్, గలాట్టా.	కప్పు, ఒరెసు, గలాటె, అముకు.

ఱి

తెలుగు	తమిళము	కన్నడము
ఱిక్క. పశువులను తోలు ధ్వని.	మాడుగళై ఓట్టుమ్, శత్తమ్.	దనగళన్ను హొడెయువాగ ధ్వని.
ఱిక్కు. నిక్కు, ఱిక్కించుకొని, నిక్కి.	నిక్కుదల్, నిక్కి, నీట్టికొండు.	ఉద్ధవాగు, ఉబ్బు, హిగ్గు.
ఱిచ్చ. ఎక్కువ ఆశ్చర్యము, నిశ్చేష్టత.	అధికమాన వియప్పు.	తుంబ ఆశ్చర్య.
ఱిచ్చపడు. నిశ్చేష్టపొందు.	వియప్పడైదల్.	నిశ్చేష్టనాగు.
ఱిచ్చపాటు. ఱిచ్చ.	వియప్పు.	నిశ్చేష్టతె.

ఱు

తెలుగు	తమిళము	కన్నడము
ఱువ్వు. రువ్వు, రాతిని విసరు, ఱువ్వను ధ్వని.	వీశు, కల్ వీశు.	ఎసెయు, ఎసెయువ ధ్వని.

ఱె

తెలుగు	తమిళము	కన్నడము
ఱెక్క. రెక్క, పక్షుల పక్షము, తలుపులలో నొకటి, భుజము.	ఇఱక్కై, కదవుగళిల్ ఒన్ఱు.	రెక్కె, గరితోళు.
ఱెప్ప. కనుఱెప్ప.	ఇమై.	కణ్ణిన రెప్పె.
ఱెప్పపాటు. కంటిఱెప్పను మూయుట, నిమేషము.	ఇమైయిన్ మూడుదల్.	రెప్పెహొడెయువ కాల, క్షణ.
ఱెమ్మ. చిన్నకొమ్మ.	సిఱుకొడి.	రెంబె.
ఱెల్లు. ఒకవిధమైన గడ్డి, కుశము.	ఒరువగై ప్పుల్, దరుప్పై.	ఒందు తరహ హుల్లు.

ఱే

తెలుగు	తమిళము	కన్నడము
ఱేడు. రాజు, దొర, భర్త.	అరశన్, కణవన్.	అరస, దొర, బడెయ, యజమాన.
ఱేక. మొలక.	ముళై.	మొలకె.
ఱేకెత్తు. వృద్ధియగు, మొలకెత్తు.	ముళైత్తల్; తుళిర్త్తల్.	వర్ధిసు, అంకురిసు.
ఱేపకడ. ప్రొద్దున, ప్రాతఃకాలము.	కాలై నేరమ్.	బెళగ్గె.
ఱేపు. ప్రాతఃకాలము, తర్వాతిదినము.	కాలైపొళుదు, నాళైయదినమ్.	ప్రాతఃకాల, మేలినదిన.

ఱేపుమాపు. రేపుమాపు, రాత్రియు పగలును.	ఇరవుం పగలుమ్.	హగలిరుళు.
ఱేయి. ఱేచు, విజృంభించు, కలహించు, అతిశయించు.	తూణ్డివిడు, శణ్డైపోడు.	విజృంభిసు, రేగు, కలహామాడు, అతిశయిసు.
ఱేవు. రేవు, ఓడలు నిలుచుచోటు.	తుఱైముగమ్.	రేవు, హడగుగళ నిల్దాణ.

ఱొ

ఱొచ్చు. రొచ్చు, బురద, మాలిన్యము, సందడి, తిరస్కారము.	సేఱు, అళుక్కు.	కొచ్చు, కెసరు, తిరస్కార.
ఱొడ్డు. ఎక్కువ. (ఱొడ్డు పులుపు)	అదికమ్.	అధిక.
ఱొమ్ము. వక్షము.	మార్బు.	వక్ష.

ఱో

ఱోలు. రుబ్బుడుఱోలు.	ఉరల్.	ఉరళు.
ఱోలుగాలి. పెద్దగాలి.	పేయ్ కాట్రు.	దొడ్డగాళి.

ల

లంక. ద్వీపము, దివి, లంకాపట్టణము.	తీవు, ఇలంగై.	లంకె, ద్వీప.
లంకణము. రోగులు చేయు ఉపవాసము.	నోయాళి ఉణ్ణామల్ ఇరుత్తల్.	రోగిమాడువ ఉపవాస, లంఘనె.
లంకించు. తగులు, పట్టుకొను.	పిడిత్తుక్కొళ్ళుదల్.	తగులు, హిడికె.
లంకించుకొను. తగులుకొను, గట్టిగా పట్టుకొను.	పిడిత్తుక్కొళ్.	గట్టియాగి అంటిసు.
లంకె. తగులుకొను, పట్టు.	పిడి.	హిడికో, బిగిహిడిత.
లంగరు. ఓడలు నిలుపుటకు వేసెడు నాగేలువంటి బరువైన ఇనుము.	లంగర్.	హడగుగళు నిలువుదక్కె కట్టిహాకిద కబ్బిణగుండు.
లంగోటి. పెద్దగోచి.	పెరియకోమణమ్.	లంగోటి, కౌపీన.
లంఘు. దాటు, లంగ.	దాణ్డు.	దాంటు, లంఘిసు.
లంఘనము. దాటుట, దుముకుట, నేరము, తిరస్కారము.	దాట్టుదల్, తవఱు, నేరమ్.	హారువుదు, ధుముకు, తిరస్కార, అపరాధ.

తెలుగు	తమిళము	కన్నడము
లంఘించు. దాటు, దూకు. అతిక్రమించు. (ఉల్లంఘించు)	దాణ్డు, మీఱు.	హారు, నెగె, అతిక్రమిసు.
లంచము. రహస్య పారితోషికము, అక్రమధన ప్రదానము.	లంజమ్, ఊళల్.	లంచ, అక్రమధనప్రదాన.
లంచగొండి. లంచము తీయువాఁడు, అక్రమ పారితోషికగ్రహీత.	లంజం వాంగుబవన్.	లంచహిడుక, అక్రమరహస్య పారితోషికగృహీత.
లంజ. జారిణి, ఉంపుడుకత్తె, వేశ్య, రూ. లంజియ, లంజెత.	విలైమాదు, వేశియై.	హాదరగిత్తి-ల్లె.
లంజరికము. వేశ్యయొక్క వృత్తి లేదా పురుష వశీకరణము.	విలైమాదువిన్ తొళిల్.	హాదరితన, హాదర.
లంజెకాఁడు. విటుఁడు,దొంగ మొగుఁడు.	విటన్.	విట, మిండ.
లండి. కచ్చితురాలు.	కచ్చితమాన పెణ్, మోళక్కారి.	కచ్చిత. (మోస) వుళ్లవళు.
లంద. లావు. పొట్టివాఁడు.	పరుమన్, కుళ్ళన్.	గిడ్డ, దప్ప.
లంపట. ఆయాసము, శ్రమము.	శిరమమ్.	ఆయాస, త్రాస.
లంపటుఁడు. ఎక్కువఆసక్తిగలవాఁడు.	మిగవుం పట్రుళ్లవన్.	అతికాముక.
లంబనము. వ్రేలాడునది, లంబమానము.	తొంగువదు.	జోలాడు, నేతాడు.
లంబము. వ్రేలాడు, నిలువుగీటు, అక్షాంశము, దీర్ఘము, విశాలము.	తొంగివిడు, తొంగువదు, మాలై, కగోళత్తిల్ కూరుం ఓర్ పాగైయళవు, నిలుతిట్టమ్.	నేతాడు, నీటాదరేఖె, అక్షాంశ, దీర్ఘ, విస్తర.
లంబు. స్థౌల్యము.	పరుమన్.	స్థౌల్య.
లంభనము. పొందుట, సంపాదించుట, తిట్టుట, దూషించుట.	అడైయువదు, సంపాదిప్పదు, తిట్టువదు, తవరు చొల్లువదు.	హొందువుదు, సంపాదిసువుదు, బయ్యువుదు.
లకోటా. కవరు, కాగితపు చిన్నసంచి.	కాగితప్పై.	కాగదద చీల, కవరు.
లక్క. బంక, జాబులమీఁద ముద్ర వేయుట కుపయోగించు వస్తువు, జంతువు.	గోన్దు, అరక్కు, విలంగు.	అరగు, (అగరు) అంటు.
లక్కనము. లక్షణము.	ఇలక్కణం, లచ్చణం.	లక్షణ.
లక్కపిడత. లక్కపూసిన పిడత.	ఇరక్క పూసిన పాదుల్.	అరగిన లేపనమాడిద మణ్ణుపాత్ర.
లక్షణము. గుఱి, గుఱుతు, శాస్త్రము, పేరు, అందము, గుణము, శ్రేష్ఠము, కారణము.	ఇలక్కణమ్, అడైయాళమ్, శాత్తిరమ్, అళగు, గుణమ్, తన్మై, కారణమ్.	గురి, గురుతు, శాస్త్ర, హెసరు, చెలవు, శ్రేష్ఠ, గుణ, కారణ.

తెలుఁగు	తమిళము	కన్నడము
లక్షము. గఱి, గుఱుతు, నూరు వేలు, లక్ష్మము.	అడైయాళమ్, నూరాయిరమ్, లట్చమ్.	గురి, లక్ష, చిహ్న.
లక్ష్యము. గుఱుతుచే తెలియఁదగినది, చూడఁదగినది, మర్యాద.	ఇలక్కియమ్, కుఱియినాల్ అఱియత్తక్కదు, మరియాదై.	గురి, మర్యాదె.
లక్ష్యముచేయు. గఱిపెట్టు, మర్యాద చేయు. (అలక్ష్యము, అమర్యాద, అవమానము)	కుఱివై, మరియాదై శెయ్ (అలట్చియమ్)	గురియిడు, లెక్కమాడు, మర్యాదెయిడు, అలక్ష్య, అవమాన.
లగాము. గుఱ్ఱముయొక్క కళ్లెము. (చూ. కళ్లెము)	కడివాళమ్.	కడివాణ. అదు మొదలు, ఆరంభ.
లగాయతు. మొదలుకొని, ఆరంభము.	ముదల్ కొండు, తువక్కమ్.	ప్రారంభ, మొదలు.
లంగించు. పట్టుకొను, సరిపడు, ఇముడు.	పిడిత్తుక్కొళ్, అడంగు.	హిడికో, సరియాగు, అణగు.
లగ్గ. నిచ్చెన, కోట నెక్కుటకు వేసిన తాటినిచ్చెన.	ఏణి.	హగ్గద ఏణి.
లగ్నము. తగులుకొన్నది, ముహూర్తము.	ముగూర్త నేరమ్.	తగిలిరువుదు, ముహూర్త.
లఘువు. శీఘ్రము, ద్రుతము, చులకనైనది.	విరైవు.	శీఘ్ర, ద్రుత, హగురు.
లఘుశంక. మూత్రము విడుచుట, అల్పాచమనము చేయుట.	మూత్తిరం పెయ్దల్.	మూత్రబిడువుదు, అల్పాచమాన, కాలు మడియువుదు.
లఘుహస్తుఁడు. లాఘవము గలవాఁడు, నేర్పరి.	కైయిన్ లాగవం ఉడైయవన్, గెట్టిక్కారన్.	చటువటికె ఇద్దవను, జాణ.
లఘ్వక్షరము. ఛందస్సులో హ్రస్వాక్షరము, తేలిపలుకఁదగిన యక్షరము.	యాప్పిల్ ఒరు మాత్తిరైవుళ్ల ఎళుత్తు. (ఉదా. ర, మ, న)	ఛందస్సినలి, లఘువు.
లచ్చనము. లక్షణము.	ఇలక్కణమ్.	లక్షణ.
లజ్జ. సిగ్గు.	వెట్కమ్.	నాచికె.
లజ్జాళువు. సిగ్గరి.	వెట్కం వుళ్ళవళ్.	నాచికయుళ్ళవ.
లటకుఁడు. మోసకాఁడు, దుర్మార్గుఁడు.	మోసక్కారన్, కెట్టవన్.	మోసగార, దుర్మార్గ.
లటపటము. జగడము.	కలగమ్, శణ్డై.	జగళ.
లటము. మోసము, లోపము, తప్పు.	మోసమ్, తవఱు.	మోస, లోప, తప్పు.
లత. తీగ, లతిక.	కొడి.	బళ్లి.
లతాంతము. పుష్పము.	పూ.	హువ్వు.
లత్తుక. లాక్షారసము.	అరక్కు.	అగరినరస.

తెలుగు	తమిళము	కన్నడము
లద్ది. లద్దె, గుఱ్ఱము, గాడిద మున్నగు వాని మలము.	శాణమ్, కుదిరైయిన్ మలం.	లద్ది, కుదురె కత్తె ఇత్యాదిగళ మల.
లపటాయించు. అపహరించు, కొల్లగొట్టు.	తిరుడుదల్, కొళ్ళై అడిత్తల్.	అపహరిసు, దరోడెమాడు.
లప్పము. కొయ్యల సందులలో పెట్టు ఒకదినుసు సున్నము.	లప్పమ్.	కట్టిగె తూతుగళు తుంబువ మేణద అంటు.
లబ్ధము. గుణింపగా వచ్చిన లెక్క.	పెరుక్కప్పట్ట తొగై.	హెచ్చిసిద మేలె బందఫల, గుణఫల.
లబ్ధి. లాభము, ప్రాప్తి, సంపద.	లాబమ్, సెల్వమ్.	ప్రాప్త, లాభ, సంపత్తు.
లయ. సంగీతమందు తాళముయొక్క కాలము, మోసము.	లయై, మోసమ్.	లయె, మోస, సంగీతదల్లి తాళక్కె బేకాద కాల.
లయకాఁడు. పాటపాడువాఁడు.	పాట్టుప్పాడుబవన్, పాడగర్.	హాడుగార.
లయకారి. మోసగాఁడు.	మోసక్కారన్.	మోసగార.
లయము. వినాశము, మరియొకదానితో కలసిపోవుట, యతిస్థానము.	నాశమ్, శేర్కై, మోనై.	వినాశహొందు, కూడ సేరి హోగువుదు, యతిస్థాన.
లలన. స్త్రీ, మేలైన ఆడుది, నాలుక.	పెణ్, సిఱంద పెణ్.	హెణ్ణు, నాలిగె, ఒళ్ళెయ హెణ్ణు.
లలనము. ఆట.	ఆట్టమ్.	ఆట.
లలాటము. నొసలు, నుదురు, ఫాలభాగము.	నెత్తి.	లలాట, నొసలు, హణె.
లలాటికము. పాపటబొట్టు, తలసామానులలో నొకటి.	తలసామానిల్ ఒండ్రు.	పాపటెఇంద జారిసిద పతక, తల ఒడవె.
లలామము. గుఱుతు, జెండా, నొసటిబొట్టు, శ్రేష్ఠము.	అడైయాళమ్, నెత్తియిల్ బొట్టు, సిఱంద్దు.	గుర్తు, బావుటా, నొసలిన పతక, శ్రేష్ఠ.
లలాముఁడు. శ్రేష్ఠుఁడు.	సిఱందవన్.	శ్రేష్ఠ.
లలితము. అందమైనది, స్త్రీల శృంగారచేష్టలలో నొకటి.	అళగానదు, పెణ్గళిన్ అళగు ముత్తెగళిల్ ఒన్రు.	చెలువ, స్త్రీయర శృంగారచేష్టె.
లవంగము. కరాంబువు.	లవంగమ్.	లవంగ.
లవణము. ఉప్పు.	ఉప్పు.	ఉప్పు.
లవము. లేశము, తునక.	లేశమ్, తునుక్కు.	లేశ, తుంను.
లవలేశము. చాల తక్కువ.	మిగవుం కుఱైచ్చల్.	బహళకడిమె తుసు.
లవిత్రము. కొడవలి.	అరువామనై.	కుడుగోలు.
లశునము. వెల్లుల్లి, కెంపునందలి ఒక దోషము.	పూణ్డు, ఇరత్తిన దోషం.	బెళ్ళుళ్ళి, కెంపుమణియల్లి దోష.

తెలుఁగు	తమిళము	కన్నడము
అవక్కారు. దండు.	పడై.	దండు.
అనిక. ఉమ్మి.	ఎచ్చిల్.	ఎంజలు.
అహరి. పెద్ద అల, ప్రవాహము.	పెరియ అలై, వెళ్ళమ్.	దొడ్డ అలె, ప్రవాహ.

లా

తెలుఁగు	తమిళము	కన్నడము
లాంగలము. నాగేలు.	ఏర్.	నేగలు.
లాంగూలము, తోక.	వాల్.	బాల.
లాంగూలి. కోతి.	కురంగు.	కోతి, మంగ.
లాంఛనము. గుర్తు, గొప్పతనపు బిరుదు గుర్తు, పేరు.	కుఱి, పట్టం, పెయర్.	గురుతు, బిరుదుగళ గురుతు, హెసరు.
లాక్షణికుఁడు. లక్షణ మెఱిగినవాఁడు.	ఇలక్కణ అఱిఞన్.	
లాంపట్యము. లంపటుని భావము, తగులాటము.	అదిక నిసేగమ్. (తప్పుతంటా)	లంపటె, తగిలికొళ్ళువుదు.
లాగ. బొక్క, బిలము, గుహ.	గుగై.	బొక్క, బిల, గుహె.
లాగు. చల్లడము, చూ. అలాగు, విధము, ఈడ్చు, ఆకర్షించు.	ఇళు, వణమ్, కాల్ చట్టై,	సల్లడ, సడిలు, బగె, హాగె, ఇజారు, ఆకర్షిసు, ఎళె.
లాగులాట. ఈడ్చి పెనగులాడుట.	మల్లాట్టమ్.	జగ్గి, హెణగాట.
లాఘవము. అవమానము, ఆరోగ్యము.	అవమానమ్, ఆరోక్కియమ్.	అపమాన, లేసు.
లాడము. గుఱ్ఱము కాలికి కొట్టునది.	లాడమ్.	లాళ.
లాదు. మిద్దెకట్టుట.	(మిద్దై) లాందు.	ఉప్పరిగె కట్టు.
లాభము. ప్రాప్తి, వ్యాపారమందు వరుంబడి.	లాబమ్, వియాపారత్తిల్ కిడైక్కుం వరువాయ్.	ప్రాప్తి, వ్యాపారదల్లి లాభ.
లాయము. గుఱ్ఱపు తబేలా.	కుదిరైచ్చావడి.	అశ్వశాలె.
లాలనము. బుజ్జగించుట.	కొంజుదల్.	ముద్దిసు, లాలనెమాడు.
లాలస. ఎక్కువ ఆశ.	పేరాశై.	దొడ్డ ఆసె.
లాలి. ఉయ్యాల, లాలిపాట.	తొట్టిల్.	జోగుళ, తొట్టలు.
లాలిత్యము. అందము, లలితముగానుండుట.	ఎళిల్, అళగు.	చంద, లలితవాగిరువుదు.
లాలూచి. నైచ్యము, అత్యాశ.	పేరాశై.	నైచ్య, కెట్టాశె.
లావణ్యము. అందము, ముఖకాంతి, లవణముయొక్క భావము, ఉప్పన.	ఎళిల్, అళగు, ఉప్పిన్ తన్మై.	చలువు, ముఖకాంతి, లవణద భావ, రస.

తెలుఁగు	తమిళము	కన్నడము
లావరి. బలవంతుఁడు, లావుపాటివాఁడు.	వల్లవన్.	బలవంత, దప్పగిద్దవను.
లావాదేవి. ఇచ్చుకోలు, పుచ్చుకోలు సంబంధము.	కొడుత్తల్ వాంగుదల్ ముదలియవై, లావాదేవి.	కొట్టుతరువుదు.
లావిక. అమ్మునట్టిది.	విర్పనైశెయ్యుం పెణ్.	మారువళు.
లావు. బలము, స్థూలము, ఎక్కువ.	వలిమై, (పరుమన్) అదికమ్.	బల, దప్పతన, అతిశయ.
లాసము. నృత్యము, ఆట, లాస్యము.	నిరుత్తమ్, (నృత్తమ్) ఆట్టమ్.	నృత్య, లాస్య, ఆట.
లాసిక. నటి.	నటికై.	నటి.
లాహిరి. మైకపువస్తువు, మైకము.	ఇలాగిరి, మైక్కంతరుం పొరుళ్.	అమలుపరిసువదు, మైక.
లాళము. లాడము.	లాడమ్.	లాళ.

లి

తెలుఁగు	తమిళము	కన్నడము
లింగకాయ. లింగము పెట్టుకొని ధరించు కాయ లేక కాయవంటి వెండికాయ.	లింగంవైత్తుక్కొళ్లుమ్ చిఱుకాయిపో లిరుక్కుం వెళ్లి పెట్టి.	లింగవిట్ట బెళ్లికాయి.
లింగధారి. లింగమును ధరించు శివ భక్తుఁడు.	లింగత్తై కళుత్తిల్ దరిక్కుం శైవన్.	శివభక్త.
లింగనము. ఆలింగనము, కౌగిలించుట.	ఆలింగనమ్, కట్టిక్కొళ్లుదల్.	అప్పికొళ్లు.
లిఖించు. వ్రాయు.	ఎళుదు.	బరె.
లిఖితము. వ్రాఁత, వ్రాయఁబడినది.	ఎళుత్తు, ఎళుదప్పట్టదు.	బరహ.
లిపి. వ్రాయు విధానము, అక్షర విన్యాసము.	ఎళుదుం ముఱై.	బరయువబగె, అక్షర విన్యాస.
లిపికరుఁడు. వ్రాయువాఁడు, వ్రాయసకాఁడు, లేకరి, లిపికారుఁడు, లిపిజ్ఞుఁడు.	ఎళుత్తుగళ్ ఎళుదుం ఆశిరియన్.	బరెయువను, రాయసగార, లేఖక, లిపిజ్ఞ.
లిప్త. విగడియలో అఱువదవ భాగము.	వినాడియిల్ అరాంపంగు.	విఘడియొయ అరవత్తనెయభాగ.
లిప్తకము. లిప్తము, పూయఁబడినది.	పూశప్పట్టదు.	లిప్త, హచ్చిరువుదు.
లిప్స. నిముషము, కోరిక, ఇచ్ఛ.	నిమిడమ్, విరుప్పమ్, ఇచ్చై.	నిముష, ఇచ్ఛె.
లిబ్బి. ధనము, నిక్షేపము.	పణమ్, నిక్షేపమ్, నిది.	హణ, నిక్షేప.
లివ. అతిశయము, లాఘవము.	అదిశయం, ఎళప్పం.	అతిశయ, లాఘవ.

లీ

తెలుఁగు	తమిళము	కన్నడము
లీఢము. ఆలీఢము, నాకఁబడినది, తినఁబడినది.	నాక్కప్పట్టదు, ఉణ్ణప్పట్టదు.	నెక్కిరువ, నెంజిరువ, తిన్నల్పట్ట.
లీనము. ఆలీనము, లయించినది, మఱియొకదానితో చేరిపోయినది.	మట్రొరు పొరుళుడన్ కలన్దువిట్టదు.	లయసిదు, ఒందరొళ్లి మత్తొందు సెరె సిరువుదు.
లీల. ఆట, శృంగారపుచేష్ట, విధము, ఆకారము.	లీలై, తిరువిళైయాడల్.	ఆటె, శృంగారచేష్టెబగె, ఆకార.
లీలగా. కొద్దిగా, ఆటగా, అవలీలగా, సులభముగా.	కొఞ్జమాగ, సులబమాగ, ఎళివాగ.	స్వల్ప, ఆటె, ఆడిదహాగె, సులభవాగి.

లు

తెలుఁగు	తమిళము	కన్నడము
లుకలుక. పురుగులు తొలుచు శబ్దము, తడబడు.	పుళుగళ్ తుళైక్కుం ఒలి.	హుళుగళు కొరెయువ ధ్వని.
లుకలుకలాడు. ఎక్కువగా పురుగులు కదలుచుండు, తడబడుచుండు.	పుళుగళ్ నిరంబియ.	తొదలుధ్వని, హుళుగళధ్వని.
లుచ్ఛ. దొంగ, మోసగాడు.	తిరుడన్, మోసక్కారన్.	కళ్ళ, మోసగార.
లుప్తము. లోపించినది, దొంగసొత్తు.	తిరుట్టు ప్పొరుళ్.	లోపిసిరువ, కళ్లువినల్లి సిక్కిదవస్తుగళు.
లుబ్ధకుఁడు. పిసినగొట్టు, బోయవాఁడు.	కటిమి, వేడన్.	లోభి, బ్యాడరవ.
లుబ్ధు. లుబ్ధుఁడు, చెడునడతగలవాఁడు, అత్యాశాపరుఁడు, లోభి, వేటకాఁడు.	కెట్టనడత్తై ఉళ్ళవన్, వేడన్.	లోభి, కెట్టనడతె ఉళ్లవను, అతి ఆశాపర, కృపణ, బేటెగార.
లుటాయించు. కొల్లగొట్టు, లూటీ చేయు.	కొళ్లైయడిత్తల్.	దరోడిమాడు, లూటీమాడు.

లూ

తెలుఁగు	తమిళము	కన్నడము
లూటీ. కొల్లగొట్టుట, ఉపద్రవము.	కొళ్లై, ఉపద్దిరవమ్.	ధరోడె, ఉపద్రవ.
లూనము. కోయఁబడినది.	అఱుక్కప్పట్టదు.	కొయ్ద, ఛేదిసిద.

లె

తెలుఁగు	తమిళము	కన్నడము
లెంప. చెంప, ప్రక్క.	కన్నమ్.	కెన్నె.
లెంపకాయ. చెంపకాయ, చెంపపెట్టు.	కన్నత్తిల్ అఱైత్తల్.	కెన్నెపెట్టు. చపాట.
లెక్క. లక్ష్యము, అంకె, సంఖ్య.	కణక్కు, ఎణ్.	లక్ష్య, లెక్క, సంఖ్యె.
లెక్కలు. గణితము, ఆయవ్యయపట్టిక.	కణక్కు, వరవుసెలవు పట్టియల్.	గణిత, ఆయవ్యయపట్టిక.
లెక్కచేయు. లెక్కపెట్టు, లక్ష్యము చేయు.	లట్చియప్పడుత్తు.	లెక్కమాడు, లక్ష్యమాడు.
లెక్కపెట్టు. ఎంచు, లక్ష్య పెట్టు, లెక్కసేయు.	కణక్కిడు, లట్చియప్పడుత్తు.	ఎణిసి, లెక్కమాడు.
లెక్కించు. అదె, లెక్కిడు.	కణక్కిడు.	లెక్కఇసు.
లెస్స. మేలు, మంచి, చక్కని, శ్రేష్ఠము, యోగ్యము, అందము, సరి.	నల్లదు, అళగానదు, సిఱన్దదు.	లేసు, చంద, శ్రేష్ఠ, చంద, సరి.
లెస్సలు. క్షేమము.	నలమ్, క్షేమమ్.	క్షేమ.

లే

తెలుఁగు	తమిళము	కన్నడము
లే. సరి, సరిలే, లెమ్ము, కానిమ్ము, బెదరించునప్పుడు కానీలే వోయి; లేదురా. రాలే, రాలేదు, (గ్రామ్య); లేతకు హ్రస్వము లేతప్రాయము, లేబ్రాయము.	సరిదాన్, ఆగట్టుమ్, ఇల్లై, వరవిల్లై, (ఇల్లె) 'ఇళమ్' ఎన్నుం సొల్లు, కన్ఱుతిగియ వడివు.	సరి, ఏళు, ఏళో, బారే, బారే, ఎళతన, తారుణ్య.
లేక. జాబు (లేఖ), ఉండక.	కడిదమ్, అల్లదు.	లేఖ, అథవా.
లేకరి. లేఖకుఁడు.	ఎళుత్తుబవన్.	లేఖక.
లేకి. అప్రయోజకుఁడు.	ఎదర్కుం ఉదవాదవన్.	అప్రయోజక.
లేఖ. లేక, జాబు.	కడిదమ్, అల్లదు.	కాగద, పత్ర.
లేఖకుఁడు. జాబువ్రాయువాఁడు, లిపికరుఁడు.	కడిదమ్, ఎళుదుబవన్.	లేఖక, లిపికర.
లేఖనము. వ్రాత, లిఖించుట.	ఎళుత్తు ఎళుతువదు.	బరహ, లిఖిసువుదు.
లేఖిని. కలము, వ్రాతసాధనము.	ఎళుదుకోల్.	లేఖిని, బరెయువసలకరణ.
లేఖ్యము. ఆలేఖ్యము, వ్రాయఁదగినది, చిత్రము.	ఎళుదత్తక్కదు, పడమ్.	ఆలేఖ్య, బరెయతక్క, చిత్ర.

తెలుగు	తమిళము	కన్నడము
లేగ. లేతదూడ, కందు.	కన్రు.	దనకరు, కన్ను.
లేగటియావు. క్రొత్తగా ఈనిన ఆవు.	పుదిదాగ ఈన్ర పసు.	హొసదాగి ఈసిద ఆకళ.
లేగౌను. సన్నని నడుము.	మెల్లియ ఇడుప్పు.	తనుమధ్యె, సూక్ష్మమధ్యె.
లేగాడ్పు. మెల్లని గాలి.	మందమాగ వీసుం కాట్రు.	మందమారుత.
లేత. అప్పుడు లేక క్రొత్తగా పుట్టిన, పక్వముకాని, ముదురని.	ఇళమ్, పుదిదాగప్పిఱన్ద.	ఎళెయ, నూతన.
లేడి. లేటి, జింక.	మాన్.	జింకె.
లేదు. లేనిది, ఉండనిది.	ఇల్లై.	ఇల్లదె, ఇరద.
లేపనము. పూయుట, అలుకుట, పూత, మందు, తైలము.	పూశుదల్, మరున్దు, తైలమ్.	పూసిద, ఒళెయువుదు, హచ్చు, మలాము, తైల.
లేబరము. శూన్యము, దారిద్ర్యము.	ఇల్లామై, ఏళ్మై.	దారిద్ర్య.
లేమ. స్త్రీ.	పెణ్.	స్త్రీ.
లేమి. దారిద్ర్యము, (కలిమిలేములు) లేక పోవుట.	ఏళ్మై.	దారిద్ర్య, బడతన.
లేవడి. లేమి, దారిద్ర్యము.	ఇల్లామై, ఏళ్మై.	లేవిడి, బడతన.
లేవగొట్టు. లేపు, లేవదీయు.	ఎళుప్పు.	ఏళిసు, ఎబ్బిసు.
లేవదీయు. పైకిలేవనెత్తు.	మేలుక్కు ఎడుప్పదు.	మేలక్కెత్తు.
లేవయసు. లేతవయస్సు, బాల్యము.	ఇళంవయదు, ఇళమైప్పరువమ్.	ఎళెవయసు. బాల్య.
లేవిడి. లేవుడి, పరిహాసము, అవమానపఱచు.	గేలిచెయ్, అవమానప్పడుత్తు.	పరిహాస, అవమానిసు.
లేశము. కొంచెము.	కొంజమ్.	స్వల్ప.
లేసు. సులభము, చులుకన.	ఎళిమై, సులబమ్.	లేసు, హగురు, సులభ.
లేహనము. నాకుట.	నాక్కాల్ నక్కువదు.	నెక్కువదు.
లేహ్యము. నాలుకతో నాకి పుచ్చుకొను మందు, ముద్ద.	లేగియమ్, మరున్దు.	లేహ్య, నెక్కువ ఔషధి.

లొ

తెలుగు	తమిళము	కన్నడము
లొంగు. స్వాధీనమగు, తగ్గిపోవు, లొగ్గు.	స్వాదీనమాగుమ్, ఒప్పుక్కొళ్ళుమ్, పణిందుపోగు.	సోలు, ఒళగాగు.
లొంపి. దొంపి.	శేరు, తణ్ణీనిరంబియ మణ్.	కెసరు.

తెలుగు	తమిళము	కన్నడము
లొగ్గు. లొంగు, లోఁబడు.	ఉట్పడు, పణిందుపోవు.	ఒళపడు.
లొచ్చు. తక్కువయైనది, అధమము.	ఇళివానదు.	కుందు, అధమ.
లొట. లొట్ట, లోపమైనది.	అలత్యమ్, మట్టమానదు, (మట్టం తట్టప్పట్టదు)	హాగుర, నికృష్ట.
లొటలొట. తక్కువ, లొటలొటయను ధ్వని.	కత్తెచ్చల్, శత్తమ్. (శబ్దమ్)	కడిమె, లోప, లొటలొట ధ్వని.
లొటారము. శూన్యము, బొక్క, దరిద్రము.	శూనియమ్, ఏళ్మై.	బొక్కె, తూతు.
లొటిపిట్ట. లొట్టిపిట్ట, ఒంటె.	ఒట్టగమ్.	ఒంటె.
లొట్టకన్ను. గ్రుడ్డికన్ను.	కురుట్టుకణ్.	కురుడగణ్ణు.
లొట్టపోవు. గ్రుడ్డియగు, అణగు.	కురుడాగుదల్.	కురుడనాగు, అడగు.
లొట్టవేయు. చప్పుడు చేయుచు తినుట.	శత్తంపోట్టు శాప్పిడుదల్.	శబ్దమాడుత్త తిను, లొట్టహాకు.
లొట్టెనుగు. ఒంటె.	ఒట్టగమ్.	ఒంటె.
లొడపెట్టు. కలియబెట్టు.	జల(త్తై) కలైచ్చివైత్తల్.	కలకు, కెదరు.
లొడలొడ. వదలు, అట్టి చప్పుడు, లొడలొడ ప్రసంగము.	లొడలొడ, దొళదొళ, దళర్చి; శత్తమ్, కూచ్చల్, పలర్ ఒరేవిరం పేశుదల్.	సడిలు, సడిలు మాతు.
లొడితెడు. కొద్ది.	కుత్తెవు, కుఱైచ్చల్.	స్వల్ప.
లొడుగు. ఆవు మెడగంట.	పశువిన్ కళుత్తిలిరుక్కుం మణి.	ఆకళ కొరళిగె, కట్టిద గంటె.
లొడ్డు. ఒడ్డు.	అదికమ్. (రొడ్డు పుళిప్పు)	బహళ.
లొడ్డులొసుగు. ఆస్తి, కలిగినది అంతయు.	సొత్తు, ఇరుక్కిఱ పొరుళ్గళ్ అనైత్తుమ్.	బట్టెబరె, ఇద్దదెల్ల.
లొత్త. పల్లము, లొట్ట, గుంట.	పళ్ళమ్.	గుండి, హళ్ళ.
లొత్తపడుట. గుంటపడుట.	పళ్ళం ఆగుదల్.	కుళియాగు.

లో

లో. లోపల, లోనుయొక్క హ్రస్వరూపము.	ఉళ్.	ఒళగె, ఒళ.
లోకకంటకుఁడు. దుర్మార్గుఁడు.	కయవన్, కెట్టవన్.	దుర్మార్గ.

లోకజ్ఞుఁడు. చక్కని అనుభవము గల వాఁడు.	ఉలగ అనుభవముళ్ళవన్.	ఒళ్ళెయ, అనుభవపడెదవను.
లోకతంత్రము. జీవిత విధానము.	ఉలగతందిరమ్, వాళ్క్కైముఱై.	ప్రజారాజ్య, జీవన విధాన.
లోకపాలురు. దిక్పాలురు, ఇంద్రాగ్ని యమవరుణులు, రాజులు.	దిక్పాలకర్, ఇందిరన్ ముదలియవర్.	దిక్పాలరు, ఇంద్ర, అగ్ని, వరుణ, యమ, ముంతాదవరు.
లోకప్రవాదము. కింవదంతి, వారువారు అనుకొను మాటలు.	ఉలగప్పేచ్చి, ఊర్ పేచ్చి, పుకార్.	జనాపవాద, పుకార.
లోకము. ప్రపంచము, ఊరు, ఊరి జనము, చూపు. (అలోకనము).	ఉలగమ్, మక్కళ్ పార్వై.	ప్రపంచ, ఊరు, ఊరవరు.
లోకాయతికుఁడు. నాస్తికుఁడు.	నాత్తికన్, కడవుళ్ ఇల్లైయెన్బవన్.	నాస్తిక.
లోకులు. ఊరిజనులు.	మక్కళ్.	నోట, గ్రామస్థరు.
లోకువ. తక్కువ, స్వాధీనమైనది.	కుఱైవు, అడంగియదు, సువాదీనమానదు.	హగురు, ఒళపట్ట.
లోకోక్తి. సామెత.	పళమొళి.	నాణ్ణుడి.
లోకోత్తరము. చాల శ్రేష్ఠమైనది.	మిగవుం సిఱన్దదు.	బహళ శ్రేష్ఠ.
లోగడ. ఇంతకు పూర్వము.	ఇదఱ్కుమున్నాల్.	ఇదక్కె ముంచితవాగి.
లోగలి. లోగిలి, ఇంటి లోపలి భాగము.	ముఱ్ఱమ్.	మనయొళగిన బయలు.
లోగు. లోకువయగు, తగ్గు.	మట్టమాగుమ్, కుఱైందుపోగుమ్.	తగ్గు.
లోగుట్టు. ఆంతర్యము, లోపలి రహస్యము.	ఉళ్ రగసియమ్.	ఒళరహస్య. ఒళగుట్టు.
లోగొను. స్వాధీనము చేసికొను.	స్వాదీనప్పడుత్తిక్కొళ్.	స్వాధీనమాడికో.
లోచనము. కన్ను.	కణ్.	కణ్ణు.
లోచెయి. అఱచేయి మర్మము.	ఉళ్ళంగై, మర్మమ్.	అంగై.
లోచూపు. అంతరదృష్టి, జ్ఞానము.	ఉళ్ నోక్కుదల్, అఱివు.	అంతర్ దృష్టి, తిళివళికె.
లోటా. టంబ్లరు, గ్లాసు, చిన్నపాత్ర.	టంబ్లర్, చిన్నప్పాత్తిరమ్.	సణ్ణ పంచపాత్రె, గ్లాసు, జోంబు.
లోటు. తక్కువ, నష్టము.	కుఱైవు, నష్టమ్.	కడిమె, నష్ట.
లోడనము. త్రవ్వుట, భాధించుట.	నోణ్డుదల్.	అగి, తోడు, క్షోభె, చళబళికె.
లోడి. ముద్గర, గదవంటిది.	గదైప్పోల ఒరు ఆయుదమ్.	లోడి, గదె.
లోడు. పెల్లగించు, త్రవ్వియెత్తు, వ్రేళ్ళతో లోడపెట్టు.	నోణ్డు.	కదలిసు, కిత్తుహాకు, నిర్మూలమాడు.
లోతు. అగాధము, చాల పల్లము.	ఆళమ్.	అగాధ, బహళహాళ్ళ.
లోనగునది. మొదలగునది, స్వాధీనమగునది.	ముదలానదు.	ముంతాద, స్వాధీనవాదుదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
లోని. లోపల.	ఉళ్.	ఒళ.
లోను. లోనగు, లోపడు, లోపల, లోకువ, హృదయము.	ఉళ్, ఇదయమ్.	ముంతాద, ఒళపడు, ఒళగె, హగురు, హృదయ.
లోపము. తప్పు, లోపించుట.	కురైవు.	కడిమె, లోప.
లోపల. లో.	ఉళ్.	ఒళగె.
లోపాయకారి. దొంగతనముగా, నొక పక్షమువలంబించు.	రగస్యమాగ, ఒళవాగ, వెళిప్పడామల్.	ఒళసంచు,
లోపు. లోపల చేరిన, తనది.	ఉళ్, ఉళ్లేచేర్ంద, తనక్కురియదు.	ఒళగెసేరిద, ఒళగె.
లోబడు. అధీనమగు.	ఉట్పడు.	ఆధీనవాద.
లోభము. అత్యాశ, పిసినిగొట్టుతనము.	పేరాశై, కఱుమిత్తనమ్.	అత్యాశె, కృపణ, లోభి.
లోభి. పిసినిగొట్టు.	కఱుమి.	లోభి.
లోమము. రోమము.	మయిర్.	రోమ.
లోమశుఁడు. రోమశుఁడు, ఒడలంతయు వెంట్రుకలు గలవాఁడు.	ఉడంబెల్లాం ఉరోమం ఉడైయవన్.	రోమశ, మై తుంబ రోమగళుళ్ళవను.
లోయ. కొండల ప్రక్కన పల్లమైన ప్రదేశము.	పళ్ళమ్.	లోయె, గుడ్డగళ నడువిన భాగ, హళ్ళ.
లోల. నాలుక, లక్ష్మీదేవి, మిక్కిలి ఆశ కలది, చలించు చుండునది, చంచలమయినది.	నాక్కు, ఇలక్కుమి, మిగవుం ఆశైయుళ్లదు.	నాలిగె, లక్ష్మీదేవి, బహళ ఆశెవుళ్ళవళు, చంచలె.
లోలాయపడు. కష్టపడు, తిరుగాడు, చలించుచుండు.	శిరమప్పడు, లోలాయప్పడు, ఊర్చుత్తి. (లోలాయి - తప్పుడు అర్థమున ఇప్పుడు వాడుకలో నున్నది)	కష్టమాడు, తిరుగాడు, చలిసు.
లోలుపడు. తిరుగు, అత్యాసక్తిగలవాఁడు. (ఎప్పుడు పనిలేక తిరుగువాఁడని యర్థము)	లోల్పడు, అదిగ ఆశైయుడైయవన్. (ఊరుశుత్తి)	అత్యాసక్తి ఇరువను.
లోలోపల. రహస్యముగ.	రగసియమాగ, ఉళ్లుక్కుళ్లే.	రహస్యవాద.
లోవ. లోయ, మూరు, నేలబొఱియ.	పళ్ళత్తాక్కు, కణవాయ్; పళ్ళమ్.	లోయె, కణి.
లోవంక. లోనికి మొగ్గినది.	ఉల్పక్కం శాయ్న్దదు.	ఒళగె బాగిదదు.
లోవరి. తొట్టికట్టు, కక్ష్య.	తొట్టికట్టు.	తొట్టిమాడు కక్ష్య.
లోవి. వంటకుండ; జలపాత్రము.	శమయల్ పాత్తిరమ్, తణ్ణీర్ పాత్తిరమ్.	అడిగెయ మటకె, జలపాత్రె.
లోవైనము. కడచిన వివరము.	నడంద తగవల్ వివరమ్.	కళెద సుద్ది బగె.
లోహండి. లోవి, లోహపాత్ర.	పెరియ అండా, కడాయి.	లోహద హండె.

తెలుఁగు	తమిళము	కన్నడము
లోహకారకుఁడు. కమ్మరి.	కమ్మాళన్.	కమ్మార.
లోహము. ఇనుములోనగునది.	ఇరుంబు ముదలియవై.	కబ్బిణ ముంతాద ధాతు.
లోహితము. రక్తచందనము, కుంకుమపూవు ఎఱుపు, నెత్తురు.	కుంకుమపూవ్వ శివప్పు, ఇరత్తం.	రక్తచందన, కుంకుమహూవు, కెంపు, రక్త.

లౌ

తెలుఁగు	తమిళము	కన్నడము
లౌకికము. లోకసంబంధమైనది, వ్యవహారసిద్ధము.	ఉలగత్తిర్కు సంబంధప్పట్టదు.	లోకసంబంధవాదుదు, వ్యవహార సిద్ధ.
లౌకికుఁడు. లోకవ్యవహారమెఱిగినవాఁడు.	వళక్కు అఱిన్దవన్.	లోకవ్యవహార తిళిదవను.
లౌక్యము. వాఁడుక, వ్యవహారము.	వివగారమ్, వళక్కు.	వాడికె, వ్యవహార.
లౌక్యుఁడు. లోకకుతంత్రము లెఱిగినవాఁడు.	తంతిరంగళ్ అరిన్దవన్.	లోకద కుతంత్ర బల్లవను.
లౌల్యము. ఆశ, లోలభావము, చపలచిత్తము.	ఆశై.	ఆశె, చపల చిత్త.

వ

తెలుఁగు	తమిళము	కన్నడము
వంక. వైపు, దిక్కు, పక్షము, సాకు; వంకర, పంపు, వాగు, కాలువ.	పక్కమ్, దిశై, సాక్కు, కాల్వాయ్.	దిక్కు, పక్ష, నెవ, వంకె, కాలువె, హాళె, సొట్టె.
వంకర. కుటిలము, వక్రమైనది.	కోణలానదు, వక్రమానదు.	కుటిల, వక్ర.
వంకరటింకర. పెక్కు వక్రములు గలది.	కోణల్ మాణలానదు.	సొట్టా, బట్టా.
వంకలుదిద్దు. ఆక్షేపించు, తప్పులు కనిపట్టు.	కుట్రంసొల్.	ఆక్షేపిసు, తప్పు హిడియు.
వంకలుపెట్టు. తప్పులు కనిపట్టు, సాకులు చెప్పు, నెపముపన్ను.	కుట్రం అల్లదు తవఱుసొల్.	సొడ్డుహాకు, నెపమిడు.
వంకాయ. వార్తాకము.	కత్తిరిక్కాయ్.	బదనెకాయి.
వంకీ. స్త్రీలు సందిట ధరించు బాజిబందులవంటివి.	పెణ్‌గళ్ దరిక్కుం ఒరు అణి.	వంకీ.
వంగడము. వంశము, కులము.	కులమ్.	వంశ, పంగడ.

తెలుగు	తమిళము	కన్నడము
వంగము. తగరము, వంగచెట్టు, సత్తు, బంగాళదేశము.	తగరమ్, కత్తిరిచ్చెడి, ఇయ్యం, వంగనాడు.	తగర, బదనెగిడ, సత్తు, బంగాళ.
వంగు. నమ్రమగు.	వళై, వళైందుపోదల్, వళైయుదల్.	నమ్రవాద.
వంచకము. మోసముచేయునది, నక్క.	మోసంసెయ్వదు, నరి.	మోసమాడువ, నరి.
వంచకత్వము. మోసము.	మోసమ్.	మోస.
వంచకుడు. మోసగాడు.	మోసక్కారన్.	మోసగార.
వంచన. మోసము.	మోసమ్.	మోస.
వంచితుడు. మోసపోయినవాడు.	మోసప్పోనవన్.	మోసక్కె ఒళపట్టవను.
వంట. వండుట, పాకము.	సమైయల్.	పాక, అడిగె.
వంటకట్టెలు. వంటసరకు పొయ్యిలో వేసెడు కట్టెలు.	విఱగు, కట్టై.	ఒలెగె కట్టిగె.
వంటకత్తె. పాచకురాలు, వంటలక్క.	సమైయక్కారి.	అడిగెయవళు.
వంటకము. అన్నము, పాకము, భుజింపదగినది.	సోఱు, ఉణ్ణత్తక్కదు.	పాకవ్యంజన, అన్న, సారుముంతాద, ఉణ్ణతక్కద్దు.
వంటచమురు. పిండివంటలు కాల్చగా మిగిలిన నూనె.	బట్చణంగళ్ సెయ్దపిన్నార్ యిరుక్కుం ఎణ్ణెయ్.	భక్ష్య, కడుబుమాడిద మేలె ఉళిద తుప్ప, ఎణ్ణె.
వంటపూటయిల్లు. భోజనవిక్రయశాల.	సోఱ్ విర్పనై సెయ్యు మిడమ్.	ఖానావళి.
వంటరి. వంటచేయువాడు, వంటలక్క.	సమైయక్కారన్, సమైయక్కారి.	అడిగెయ తంగె.
వంటలక్క. వంటకత్తె.	సమైయర్కారి.	అడిగెయవళు.
వంటసరకు. కట్టెలు.	విఱగు.	సౌదె.
వంటసాల. వంటయిల్లు.	సమైయల్ అఱై.	అడిగెమనె.
వట్రము. గుండ్రనిది, (పానవట్టము) మందులసంచి.	వట్టమానదు, మరుందు పై.	వక్రవాదుదు, గుండాదుదు, ఔషధగళ చీల.
వండ. వండు, ఎండిన బురద, ఆపద, అంకటాలు, మొండి.	సమైయల్ సెయ్, ఉలర్న్ద సేఱు.	అడిగెమాడు, ఒండు (వండు).
వఁడలు. తేరు, నిర్మలమగు.	తేఱ, (జలం) తెళిందు నిర్మలమాగుం.	నిర్మలవాద.
వండలి. ఎండిన బురద.	ఉలర్న్ద సేఱు.	వణగిద కెసరు.
వంత. ఏడ్పు, దుఃఖము, బాధ, ఏఱు.	అళుగై, ఉబాదై.	దుఃఖ, బాధె, హొరాళి.
వంతు. భాగము, పోటి, వరుస.	బాగం, పోట్టి, వరిసై.	పోటీ, భాగ, వరుసె.
వంతెన. అట్టెడ, వారధి.	పాలం.	వారాది, అట్ట, సేతువె, కతువె.

తెలుఁగు	తమిళము	కన్నడము
వంద. నూఱు.	నూఱు.	నూఱు.
వందనము. నమస్కారము, స్తోత్రము.	వణక్కం, తోత్తిరం.	నమస్కార, స్తోత్ర.
వందనీయుఁడు. వంద్యుఁడు, పూజ్యుఁడు, వందనమునకు అర్హుఁడు.	పుగళుక్కుట్రవన్.	వంద్య, పూజ్య, వందనార్హ.
వందఱ. తునుక, ఖండము [చిందఱ, వందఱ].	తుండుత్తుండాహ.	తుండు, ఛిన్నభిన్నవాగి.
వంది. స్తోత్ర పాఠకుఁడు, బట్రాజు.	తోత్తిరం సెయ్బవన్.	స్తోత్రపాఠక, హొగళువ భట్ట.
వందు. వందురు, దుఃఖపడు, వాడిపోవు, చచ్చు.	శోకప్పడు, దుఃకప్పడు, అళు, వాడి వదంగు, చాగు.	దుఃఖిసు, బాడు, కుందు, సాయు.
వంధ్య. గొడ్రాలు.	మలడి.	మరడి, బంజె.
వంధ్యము. గొడ్డుపోయినది, ఫలింపు లేనిది,	కాయ్చ్చల్ యిల్లాదదు.	నిష్ఫలవాదదు.
వంపు. వంకర, వంగుట.	కోణల్.	బాగు, సొట్టు.
వంశకరుఁడు. వంశమును నిలిపినవాఁడు.	వంశత్తై, పరంపరైయై నిలైనిఱుత్తినవన్.	వంశోద్ధారక.
వంశకము. పెద్ద చెఱుకు గడ.	నీండకరుంబుక్కోల్, నీండమూంగిల్.	దొడ్డ, బిదురు, అథవా, కబ్బు.
వంశము. కులము, తండ్రి తాతల పరంపర, వెదురు, పిల్లన గ్రోవి.	కులం, పారంపరియం, పుల్లాంగుళల్, మూంగిల్.	కుల, తందెతాయిగళ హిందిన పరంపరె, పిల్లంగోవి, బిదురు.
వంశవృక్షము. వంశక్రమమును తెలుపు పట్టిక.	కుల వరిసైయినై తెరివిక్కుం పట్టియల్.	వంశక్రమ తిళిసువ పట్టి.
వంశావళి. వంశక్రమము.	పరంపరై.	వంశక్రమ.
వంశీయము. పారంపర్యముగా వచ్చినది వంశ్యము.	పరంపరైయాగ వన్దదు.	పరంపరయాగి బందదు.
వకవకలు. వకావకలు, బ్రద్దలు, చెదరి పోవుట.	తుండుత్తుండుగళాగ; చిదరియదు.	తుండాగు, తుండుగళు, చెదరిహోగు.
వక్క. ఉడక బెట్టిన పోక చెక్క.	పాక్కు.	పాకమాడిద అడికె.
వక్కణము. వ్యాఖ్యానము, జాబు మొదలగునవి వ్రాయు పద్ధతి, సమాచారము.	ఉత్తై, కడిదం, ముదలియవై ఎళుదుం వగై.	వ్యాఖ్యాన, బరువబగె, సమాచార వార్తె.
వక్కలాకులు. తాంబూలము.	తాంబూలం,(పాక్కుం వెత్రిలెయుం)	తాంబూల.
వక్కాణము. వక్కణ, (వ్యాఖ్యానము).	వక్కణై.	వక్కాణ.
వక్కి. బక్క, చిక్కిపోయినది, వక్కిపీచు (గ్రా. ఒక్కిపీచు) వక్కు.	బక్కై, ఇళైత్తదు, ఉడంబిల్ దశైయిల్లామల్ ఇళైత్తుపోదల్.	బక్క, నవళిద, సిక్కిద, కృశ.

తెలుఁగు	తమిళము	కన్నడము
వక్త. మాటలాడువాఁడు, ఉపన్యాసకుఁడు.	పేచ్చాళర్.	మాతనాడువ, ఉపన్యాసక.
వక్తవ్యము. చెప్పఁదగినది.	సొల్లత్తక్కదు.	వక్తవ్య.
వక్త్రము. నోరు, ముఖము.	వాయ్, ముగమ్.	బాయి, ముఖ.
వక్రము. వంకర, క్రూరము, గ్రహములు వెనుకకు సంచరించుట.	వక్రమ్, కోణల్, క్రూరమ్, గ్రహంగళ్ పిన్ తిరుంబుదల్.	డొంక, క్రూరవాద, గ్రహగళ తిరోగమన.
వక్రించు. వెనుమరలు.	పిన్ తిరుంబుదల్.	తిరుగు.
వక్రుఁడు. వంకరగానుండువాఁడు, అంగారకుడు, శని.	అంగారకన్, శని.	అంగారక, శని.
వక్షము. ఱొమ్ము, వక్షస్సు.	మార్బు.	ఎదె.
వక్షోజము. స్తనము.	స్తనంగళ్, మార్బు.	స్తన.
వక్ష్యమాణము. చెప్పఁబోవునది.	సొల్లప్పోవదు.	హేళలిరువ.
వగ. వగపు, దుఃఖము, సంతాపము, విధము, విలాసము.	దుఃఖమ్, సంతాపమ్, వగై, విదమ్, విలాసమ్.	వగె, తాప, బగె, విలాస.
వగకత్తె. వగలాడి, విలాసవతి.	ఒయ్యారి.	ఒయ్యారి, విలాసవతి.
వగకాఁడు. వగలాఁడు, విలాసవంతుఁడు.	శొగుసుక్కారన్, (మైనర్) ఆడంబరక్కారన్, డంబాచ్చారి.	విలాసవంత, చటువటికెగార.
వగచు. దుఃఖించు, ఆలోచించు.	దుఃక్కప్పడు; యోజిక్కమ్.	దుఃఖిసు, ఆలోచనమాడు.
వగదెంచు. పరిష్కరించు.	ముడివుసెయ్.	బగెయిసు.
వగదెగు. పరిష్కారమగు.	ముడివాన.	పరిష్కార, ముక్తాయ.
వగరు. ఉబ్బసము.	ఉప్పసమ్.	ఉబ్బస, శ్వాసరోగ.
వగ్గు. కృశించిన, బక్కచిక్కిన, కొంగ.	కొక్కు.	బక్కెయాద, బక.
వచనము. మాట, వాక్యము, సామెత, వేదవాక్కు, సూత్రములు.	పేచ్చు, పళమొళి, వేదత్తిన్ సొల్, సూత్తిరమ్.	వచన, మాతు, లోకోక్తి, వేదవాక్కు, సూత్రగళు.
వచ్చు. సమీపించు.	వరు, అరుగు, కిట్టెశేర్.	హత్తిరవాగు.
వచ్చుబడి. రాబడి, వరుంబడి.	వరువాయ్, వరుమానమ్.	వరుమాన.
వజ్రము. రవ, పిడుగు, బంక, వజ్రదేహము, గట్టిశరీరము.	వజ్జిరమ్, ఇడి, దిడమానఉడల్, గోన్దు.	రవె, పిడుగు, బంకె, వజ్రదేహ, గట్టియవ.
వజ్రకుంతుఁడు. మహామూర్ఖుఁడు.	మగామూడన్.	అతిమూర్ఖ.
వటకము. వడియము, మాత్ర, వడ.	వడామ్, వడకమ్, వడై, మాత్తిరై.	మండిగె, వడె, సండిగెమాత్ర, గుళిగె.
వటము. వటవృక్షము, మఱ్ఱిచెట్టు, త్రాడు, గవ్వ.	ఆలమరమ్, కయిర్.	ఆలదమర, హగ్గ, కాడి.

తెలుంగు	తమిళము	కన్నడము
వటారము. వట్టారము, ఊరు, నగరు, పేట.	వట్టారమ్, ఊర్, పేట్టై.	ఊరు, నగరి, పేట.
వటి. మాత్ర.	మాత్తిరై.	మాత్రె.
వటిక, వడ, వటకము.	వడై.	వడ, గళిగె.
వటువు, బ్రహ్మచారి.	బ్రిమ్మచ్చారి.	బ్రహ్మచారి.
వట్టము. వడ్డి, నాణెముల త్రోపుడు, తలుగు, నష్టము.	వడ్డి, నష్ట.	బడ్డి, కందు, దండ, కుందు, నష్ట.
వట్టలు. వట్టకాయలు, వృషణము.	బీజమ్, అండమ్, విదై.	తరడు, వృషణ.
వట్టి. పిమియులేని, నిష్ప్రయోజనమైన, కల్తిలేని.	పయనిల్లాదదు, ఒన్రుమిల్లాద.	ఏనిల్లద, కెలసక్కె బారద, ఇడి, అప్పట.
వట్టిది. ఖాళీయైనది, అసత్యము.	పొయ్.	టొళ్ళు, అసత్య, పొళ్ళు.
వట్టిపోవు. ఎండిపోవు.	వట్రిప్పోగుం, (పశు) ఉలర్ందు, కాయ్ందు.	వణగిహోగు.
వట్టిమాట. అసత్యము, అపవాదము.	పొయ్, అసత్తియమ్, అపవాదమ్.	అసత్య, అపవాద.
వట్టియావు. వట్టిపోయినయావు, పాలీయని యావు.	వట్రిప్పోన పశు.	కరెయదిరువ ఆకళ.
వట్టివేరు. పరిమళముగల యొక వేరు.	వట్టివేర్.	పరిమళవుళ్ళ బేరు.
వట్టు. ఎండు, తగ్గు, కృశించు, వడలు. (అంతవట్టు)	వట్రు, ఉలర్, ఈరమిన్రి, వఱై. (అదు వఱై)	వణగు, ఒట్టు, తగ్గువరిగె, కృశిసు.
వట్రము. వక్కాకులిత్తి, హ్రస్వము, గుండ్రము.	వెట్రిలైప్పై, అడపమ్, కుఱిల్, వట్రమానదు.	అడప, ఎలె అడికె, చీల, హ్రస్వ, గుండు.
వట్రిల్లు. తిరుగు.	కురుండుకొళ్, తిరుంబు.	తిరుగు, డొంకు.
వడ. గారె, వేడి, సెగ, శ్రమ	వడై, వెప్పమ్, సిరమమ్.	వడె, సెగె, శ్రమ.
వడకు. వణుకు, కంపించు, ఉత్తరపు దిక్కు.	నడుంగు, వడక్కుదిశై.	కంపిసు, ఉత్తరదిక్కు.
వడంబోయు. వడియబోవు, తేటగాదించు, వడిగట్టు.	వడికట్టు.	సోసు, తేరెగాళిసు.
వడగల్లు. వడగండ్లు, ఒకప్పుడు నీరు రాతివలె గడ్డకట్టి ఆరాళ్ళు వర్షించుట, వడగండ్లవాన.	కల్మళై, ఆలంకట్టి.	కల్మళె, ఆలికల్లు.
వడగాడ్పు. వడగాలి, వేడిగాలి.	కానల్ కాట్రు.	ఊరిగాళి.

తెలుఁగు	తమిళము	కన్నడము
వడపప్పు. వడలుచేయుటకు నానబెట్టిన పప్పు.	వడైపరుప్పు.	వడెయ బేళె.
వడిపిందెలు. లేతమామిడి పిందెలు.	ఇళంమాంగాయి పింజి.	ఎళమావిన కాయి (హిందె).
వడముడి, భీముఁడు.	భీమన్.	భీమ.
వడవడ. వణుకుట.	నడుంగు.	నడుగు.
వడి. వేగము, త్వర.	వేగమ్.	వేగ, బేగ.
వడియము. వ్యంజనము.	వడామ్.	వ్యంజన, సండిగె.
వడిసెల. ఒడిసెల, దారపువలలో రాతిని పెట్టి త్రిప్పికొట్టుట.	కవణ్, ఎఱివల్, కవణాల్ ఎఱి.	కవణి.
వడుకు. నూలువడుకు.	నూల్ తిరి.	నూలు తెగ.
వడుగు. బ్రహ్మచారి.	బిరమ్మచారి.	బ్రహ్మచారి.
వడువు. విధము.	ముఱై.	బగె.
వడ్డన. వడ్డించుట, విస్తరిలో అన్నము పెట్టుట.	పరిమాఱుదల్.	భక్ష్యబడిసు, ఎలయల్లి ఎల్లా ఇక్కు.
వడ్డవారము. శనివారము.	శనిక్కిళమై.	శనివార.
వడ్డి. వృద్ధి. అప్పిచ్చిన డబ్బుకిచ్చు అధిక రొక్కము.	వడ్డి, విరుద్ధి.	బడ్డి, గంటినమేలె రొక్క.
వడ్డికివడ్డి. చక్రవడ్డి.	చక్కరవడ్డి.	చక్రవృద్ధి, బడ్డిగె బడ్డి.
వడ్డెన. చూ. వడ్డన.	పరిమాఱుదల్.	ఒడిసువుదు.
వడ్రంగి. కొయ్యపనివాఁడు, వడ్లంగి.	తచ్చన్.	బడిగెరవను.
వడ్లు. వరిగింజలు.	నెల్.	భత్త, నెల్లు.
వణిక్కు. వణిజుఁడు, వర్తకుఁడు, వైశ్యుఁడు.	వణికన్, వియాపారి, వైశియన్.	వణిక, వర్తక, వైశ్య.
వత్తి. దీపపు వత్తి.	విళక్కు తిరి.	దీపదబత్తి.
వత్సరము. సంవత్సరము.	ఆణ్డు.	వర్ష.
వత్సనాభము. వసనాభి, ఒకవిధమైన విషము.	ఒరుమాదిరి మరుందిల్ శేర్క్కప్పడుం నాబియెన్నుం విషమ్.	వసనాభి, విష.
వత్సలత. వాత్సల్యము. ప్రేమ.	ప్రేమై.	వాత్సల్య, ప్రేమ.
వదంతి. కింవదంతి, ప్రవాదము, లోకుల మాటలు.	వదంతి, ఊర్ వంబు.	కింవదంతి, జనప్రవాద. లోక జనర మాతు.
వదనము. నోరు, ముఖము.	వాయ్, ముగమ్.	ముఖ, బాయి.

తెలుఁగు	తమిళము	కన్నడము
వదర. వదరబోతు.	వాయాడి.	హరటెగార.
వదరు. వదరుట, ప్రేలుడు మాటలు, వ్యర్థపుమాటలు.	వీణ్ పేచ్చు.	హరటెహరాడె, పొల్లు మాతు.
వదలించు. విడిపించు, వేరుచేయు.	వేర్పడుత్తు.	బిట్టుబిడు, బిడిసు, బిడుగడెమాడు.
వదలు. ఊడిపోవు, సడలు, బిఱ్ఱుతగ్గు, విడిపోవు, మానుకొను, విడిచిపెట్టు.	దళర్ందదు, బిగువు కుఱైందదు, విట్టు పోనదు, విట్టుక్కొడుత్తదు.	కిత్తుహోగు, బిఱ్ఱు కమ్మియాగు, బేరెయాగు.
వదాన్యత. దానగుణము, దాతృత్వము.	దానగుణమ్, దారాళ దర్మగుణమ్.	దాతృత్వ.
వదాన్యుఁడు. దాత, దానము చేయు వాఁడు.	వళ్ళల్.	దానవీర.
వదినె. అన్నభార్య, భార్యయొక్క అక్క, వయసులో పెద్దదైన మేనత్త, మేనమామల కూతురు.	అణ్ణి, మనైవియిన్ అక్కాళ్, అల్లదు, అణ్ణనిన్ మనైవి.	అత్తిగె. అణ్ణనహెండతి, హెండతియ అక్క, సోదరమావ అత్తెయ దొడ్డ మగళు.
వదులు. వదలు.	దళరు, బిగువుకుఱై.	సడిలు.
వద్ద. ఒద్ద.	ఇడమ్. (అవనిడమ్, వానివద్ద)	హత్తిర.
వద్దు. అక్కరలేదు.	వేణ్డామ్.	బేడ, బల్లె.
వధ. చంపుట.	కొల్లుదల్.	వధె, కొలె.
వధకుఁడు. చంపువాఁడు.	కొలైక్కారన్.	కొల్లువను.
వధించు. చంపు.	కొల్.	కొల్లు.
వధువు. పెండ్లికూతురు, ఆడుది, పెండ్లము, కోడలు.	మణమగళ్, మనైవి, మఱుమగళ్.	మదువెమగళు, హెణ్ణుమగళు, సొసె.
వధూజనము. స్త్రీలు, భార్య.	పెణ్గళ్, మనైవి.	హెంగసరు, హెండతి.
వధూటి. స్త్రీ, కన్య.	పెణ్, మంగై.	స్త్రీ, కన్యె.
వధూవరులు. క్రొత్త దంపతులు.	పుదియ మణమక్కళ్.	హొస దంపతిగళు.
వధ్యుఁడు. చంపదగినవాఁడు.	కొల్లతగున్దవన్.	కొల్లతక్కవను.
వనచరము. వానరము, కోఁతి, అడవిలో తిరుగునది.	కుఱంగు, కాట్టిల్ తిరివదు.	కోతి, అడవియల్లి అడ్డాడువుదు.
వనట. బాధ, దుఃఖము, కష్టము.	ఉబాదై, తున్బమ్.	గోందలు. దుఃఖ, కష్ట.
వనధి. సముద్రము.	కడల్.	సముద్ర.
వనవు. వనరు, దుఃఖము, చింత.	తున్బమ్, కవలై.	దుఃఖ, చింతె.
వనభోజనము. తోటలో చేయు విధి ధాన్న భోజనము.	తోట్టత్తిల్ ఉణ్ణుం విరున్దు.	వనభోజన, తోటదల్లి ఉండువ మృష్టాన్న, భోజన.

తెలుఁగు	తమిళము	కన్నడము
వనమాల. తోమాలె, ఆకులు పుష్పములు చేర్చి కట్టిన మాల.	తోమాలై.	తోమాలై.
వనము. అటవి, తోఁట, జలము.	కాడు, తోట్టమ్, నీర్.	అడవి, తోఁటె నీరు.
వనరు. శోకించు.	శోకప్పడు.	శోకిసు.
వనిత. స్త్రీ, అనురాగవతి.	పెణ్, అన్బుడైయవళ్.	వనితె, అనురాగవతి.
వనేచరము. వనచరము.	కాట్టిల్ తిరియుం విలంగు, కాట్టు మిరుగమ్.	వనచర.
వన్నె. రంగు, మెఱుగు, అందము.	నిఱమ్, ఎళిల్.	బణ్ణ, చంద, మెరుగు.
వన్నెకత్తె. సౌందర్యవతి.	అళగి.	సుందరి.
వన్నెకాఁడు. అందగాఁడు, విలాస పురుషుఁడు.	అళగన్, (మైనర్).	విలాసపురుష, చెలువుగార.
వన్నెలాడి. వన్నెకత్తె.	అళగి.	బణ్ణితి, సొగసుగార్తి.
వన్నెలాఁడు. విలాసవంతుఁడు.	అళగన్.	విలాసపురుష.
వన్నెకెక్కు. ప్రసిద్ధిపొందు.	పుగళ్ పెఱు.	ప్రసిద్ధిహొందు.
వప. కడుపులోని క్రొవ్వు.	వయిట్రిలిరుక్కుం కొళుప్పు.	హొట్టెయల్లిరువ కొబ్బు.
వపనము. క్షవరము.	క్షవరమ్.	క్షవర.
వపువు. సుకుమార శరీరము.	సుగుమారమాన ఉడల్.	సుకుమార శరీర.
వమనము. వాంతి.	వాంతి.	వమన.
వమ్ము. వృథ, వ్యర్థము.	వీణ్.	వృథె, వ్యర్థ.
వయసు. ఈడు, ప్రాయము. యౌవనము.	వయసు, పరువమ్.	ఈడు, వయసు, యౌవన.
వయస్యుఁడు. స్నేహితుఁడు.	తోళన్.	స్నేహిత.
వయాళి. విహారము.	ఉల్లాసపిరయాణమ్.	విహార.
వయినము. వైనము, వివరము.	వివరమ్.	బగె.
వయోవృద్ధుఁడు. వయసు చెల్లినవాఁడు.	కిళవన్, వయదానవన్.	వయస్సాదవను.
వరాండా. వసారా.	తాళ్వారమ్.	వసారా.
వరకము. కఠినశిక్ష.	కడినశిక్షై.	కఠినశిక్షె.
వరకు. రేకు, అంతవఱకు, దనుక.	తగడు, వరై.	వరక్కు, వరెగూ, రేకు, దనుక.
వరట. ఎండినపేడ, పిడక.	వరట్టి, వరాట్టి.	ఒణగిదసగణి.
వరటు. కుప్పించు.	వరణ్డుదల్.	ఒరటు.
వరణము. వరించుట, ఆవరణము.	వరిత్తల్.	వరిసు, ఆవరణె.
వరణీయము. వరింపదగిన.	వరిక్కత్తక్కదు.	వరిసలక్క.

తెలుఁగు	తమిళము	కన్నడము
వరద. వెల్లువ, ఏఱు.	వెళ్ళమ్, ఆఱు.	హొళె, హారిత.
వరము. శ్రేష్ఠము, దేవతానుగ్రహము, కోరిక.	సిఱన్ద, ఉయర్న్ద, కడవుళ్ పిరసాదమ్, కోరిక్కై.	శ్రేష్ఠవాదుదు, దేవతానుగ్రహ, హారికె.
వరవ. చెఱువుకు వర్షపునీరు వచ్చు కాలువ.	ఏరిక్కి మళైనీర్ సెల్లుం కాల్వాయ్.	మళెనీరు కెరెగె తరువ కాలువె.
వరవుకాలువలు. వాగులు ఏటికి చెఱువుకు వాననీరు పారించు కాలువలు.	వాయ్క్కాల్.	హొళెయ కెరెయనీరు హారియిసువ కాలువె.
వరవుడము. దాస్యము.	అడిమై.	దాస్య.
వరహా. వరాహ ముద్రగల ప్రాచీన నాణెము.	వరాహ ముద్రైయుళ్ళ పళమ్ కాలత్తు నాణయమ్.	వరాహముద్ర యుళ్ళ నాణ్య.
వరి. ధాన్యము.	నెల్.	నెల్లు.
వరించు. కోరు, వరణము చేయు.	విరుంబు.	కోరు, వరణమాడు.
వరిబీజము. వృషణవ్యాధి విశేషము.	బీజం (విదై) సంబంధమాన ఒరు వ్యాది.	అండవాయు.
వరిమడి. వరిపొలము.	నెల్ నిలమ్.	నెల్లినగద్దె.
వరిష్ఠుఁడు. శ్రేష్ఠుఁడు.	సిఱన్దవన్, ఉయర్న్దవన్.	శ్రేష్ఠను.
వరుఁడు. శ్రేష్ఠుఁడు, పెండ్లికొడుకు.	సిఱన్దవన్, మణమగన్.	మదుమింగ, వర.
వరుగు. ఎండిన ఊరగాయలు మొదలైనవి.	ఉలర్న్ద ఊరుగాయ్ ముదలియవై, వత్తల్.	ఒణగిద, ఉప్పినకాయి.
వరుజా. గనిమ.	వరంబు, ఎల్లై, కరై.	సరిహద్దు, మేరె, గడి.
వరుమానము, వరుంబడి, ఆదాయము, సంపాదనము.	వరువాయ్, వరుంబడి.	వరుమాన, ఆదాయ, సంపాదనె.
వరుస. పంక్తి, క్రమము.	వరిసై, కిరమమ్.	పంక్తి, క్రమ, సాలు.
వర్గము. అధ్యాయము, తెగ, ఒక భాగము.	ఇనమ్, అద్దియాయమ్, పిరివు.	అధ్యాయ, పంగళ, ఒందుభాగ.
వర్చస్వి. బలశాలి, తేజశ్శాలి.	వల్లవన్, తేజస్సుడైయవన్.	బలశాలి, తేజశ్శాలి.
వర్చస్సు. తేజస్సు.	తేజస్, ఒళి.	తేజస్సు.
వర్జనము. వర్జము, వర్జించుట, విడుచుట.	విట్టువిడుదల్.	వర్జ, బిడుగడె, బిడువుదు.
వర్జ్యము. త్యజింపఁదగినది.	విట్టువిడత్తక్కదు.	త్యజిసతక్క.
వర్ణము. రంగు, అక్షరము, కులము.	నిఱమ్, ఎళుత్తు, కులమ్.	రంగు, అక్షరకుల.
వర్ణసంకరము. కులముకాని కులముతో కలయుట.	కులకలప్పు.	కులగళ మిశ్రణ, బెరికె.

తెలుగు	తమిళము	కన్నడము
వర్ణసంయోగము. వర్ణముతో వర్ణము కలయుట.	చాయత్తుడన్ చాయత్తై కలక్కుదల్.	బణ్ణగళ సేరికె.
వర్ణాంతరము. మఱియొకవర్ణము.	మట్రొరుజాదియుడన్ కలప్పు.	వర్ణాంతర.
వర్ణాశ్రమము. బ్రహ్మ, క్షత్రియ వైశ్య శూద్రుల ధర్మములు,చాతుర్వర్ణ్యము.	నాన్గు కులంగళ్, నాన్గు వర్ణంగళ్.	బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, ధర్మగళు.
వర్ణి. బ్రహ్మచారి, చిత్రకారుఁడు.	బిరమ్మచారి, ఓవియక్కారన్.	బ్రహ్మచారి, చిత్రకార.
వర్ణనము. వర్ణించుట, రంగులుపూయుట.	వర్ణిత్తల్.	వర్ణిసువదు, బణ్ణహాకు.
వర్తకము. వ్యాపారము, క్రయవిక్రయము.	వాణిబమ్, వియాపారమ్.	వ్యాపార, క్రయవిక్రయ.
వర్తకుఁడు. వ్యాపారి.	వణికన్.	వ్యాపారి.
వర్తనము. ప్రవర్తనము, నడవడి, జీవనము.	నడవడి, నడత్తై, వాళ్క్కై.	నడతె, జీవనక్రమ.
వర్తమానము. జరుగుచున్న కాలము, సమాచారము.	నిగళ్గిరకాలమ్, సేది.	ఇందు సమాచార.
వర్తి. వత్తి, దీపపువత్తి, నడుచుకొనువాఁడు.	తిరి, నడన్దుకొళ్బవన్.	బత్తి, ఒళిక, నడెదుకొళ్ళువను.
వర్తించు. ఉండు, నడుచుకొను, వర్తిల్లు.	ఇరు, నడన్దుకొళ్.	వర్తిసు, ఇరు నడెదుకొళ్ళు.
వర్తిక. వర్తి.	నాడా, విళక్కుతిరి.	దీపవత్తి.
వర్తులము. గుండ్రనిది, గోళము.	వట్టమ్, గోళమ్.	గుండాద.
వర్ధంతి. వర్ధంత్యుత్సవము, పుట్టిన దినము పండుగ.	పిఱన్దనాళ్ విళా.	వర్ధంతి, హుట్టిద హబ్బ.
వర్ధకము. వృద్ధిచేయునది.	వళర్క్కచ్చెయ్వదు.	వృద్ధిమాడువ.
వర్ధకి. వడ్రంగి.	తచ్చన్.	బడిగెరవను.
వర్ధనము. పెరుగుట.	వళర్దల్.	బెళెత.
వర్ధమానము. వృద్ధినందునది, ఆముదపుచెట్టు.	మున్నుక్కువరువదు, విళక్కెణ్ణైమరం.	వృద్ధిహొందువ, అవుడలెగిడ.
వర్ధమానుఁడు. వర్ధిష్ణువు, వృద్ధికివచ్చువాఁడు; మహావీరజైనుఁడు.	మున్నుక్కువరుబవన్, మున్నేట్రమడైయక్కూడియవన్; జైనర్.	వర్ధిష్ణు, వృద్ధిగె బరువను, జైన.
వర్ధించు. పెంచు.	వళరు.	బెళెసు.
వర్ధిల్లు. వృద్ధినందు.	అభివృద్ధిక్కువరుమ్.	వృద్ధియాగు.

తెలుంగు	తమిళము	కన్నడము
వర్మము. కవచము.	కవచమ్.	కవచ.
వర్యుఁడు. శ్రేష్ఠుఁడు.	శ్రేష్టన్.	శ్రేష్ఠను.
వర్ష. వర్షకాలము, వానకాలము.	మళైకాలమ్.	మళెగాల.
వర్షము. వాన, సంవత్సరము, భారతవర్షము.	మళై, ఆణ్డు, భారతనాఁడు.	మళె, వర్ష, భారతవర్ష.
వర్షాశనము. సాంవత్సరిక వృత్తి.	ఆండుక్కోరుదిరం కొడుక్కుం మనోవర్తి.	వర్షతుంబతింబువదక్కె బేకాద వరుమాన.
వర్షించు. వానకురియు.	మళైపెయ్.	మళె సురియు.
వఱ. మేర, హద్దు, ఎల్ల.	అద్దు, ఎల్లై, వరంబు.	మేరె, ఎల్లె.
వఱకు. (అంత) వఱకు, (అంత) దనుక.	అదువరై.	అష్టువరిగూ.
వఱద. వెల్లువ, ప్రవాహము.	వెళ్ళమ్.	హొళె, ప్రవాహ.
వఱపు. వానలేకపోవుట, క్షామము.	వెళైయిల్లామై.	మళెయిల్లదె ఇరువ సమయ, క్షామ.
వఱలు. ప్రకాశించు, వ్యాపించు.	ఒళిపికు.	ప్రకాశిసు, వ్యాపిసు.
వఱువట్టు. మిక్కిలి ఎండినది.	మిగవుం ఒలర్ందదు.	బహళ చెన్నాగి వణగిరువ.
వఱువాత. ప్రాతఃకాలము.	కాలైయిల్.	ప్రాతఃకాల.
వఱ్ఱు. ప్రవాహము, అధికము.	వెళ్ళమ్, ఉయర్వు.	ప్రవాహ, హెచ్చు.
వఱ్ఱోడు. వఱ్ఱోడు ప్రవహించు.	వెళ్ళమాగ ఓడుపాయ్ నీరోట్టమ్.	హరియు.
వల. మృగపక్ష్యాదులను పట్టెడు జాలము, వాగురు, మాయ, మోసము.	వలై, మాయై, మోసమ్.	బలె, మాయ, మోస.
వలను. దిక్కు, వలను.	దిశై.	దిక్కు.
వలకడ. కుడివైపు దక్షిణపుదిక్కు.	వలదుపక్కం, తెర్కుదిశై.	బలగడె.
వలకారి. శృంగారి.	అళగి.	శృంగారి.
వలకేలు. కుడిచేయి.	వలదుకై.	బలగై.
వలగొను. ప్రదక్షిణము చేయు.	వలం వరుదల్.	ప్రదక్షిణమాడు, సుత్తులు తిరుగు.
వలచేయి. వలకేలు.	వలదుకై.	బలగై.
వలచు. కోరు, ప్రేమించు, వాసనకొట్టు.	విరుంబు, అన్బుకాట్టు, నాఱ్ఱం.	బలియు, కీరువాసనె బరు.
వలతి. స్థానము.	ఇడమ్.	స్థాన.
వలదు. అధికము, వద్దు, అక్కరలేదు.	ఉయర్వు, వేణ్డాం.	అధిక, బేడ.
వలన. చేత, (అందుకలన, అందుచేత) వల్ల.	అదనాల్.	సలవాగి.
వలనగు. పీలుపడు.	ముడియుమ్.	కైలాగు.

తెలుగు	తమిళము	కన్నడము
వలను. వైపు, దిక్కు, పార్శ్వము, ఉపాయము.	పక్కమ్, దిశై, ఉపాయమ్.	కడె, దిక్కు, పార్శ్వక, ఉపాయ.
వలపల. దక్షిణపు వైపు.	తెర్కుదిశై.	దక్షిణదిశె.
వలపలదాపల. కుడిఎడమువైపుల.	ఇడదు వలదు పక్కమ్.	బలక్కె, ఎడక్కె.
వలపించు. మోహింపజేయు.	మోగిక్క.	ఒలెయిసు.
వలపు. మోహము, వాసన, కోరిక, కామము.	మోగమ్, విరుప్పమ్, కామమ్.	మోహ, వాసనెకాడు.
వలభి. ఇండి నడికొప్పు, చంద్రశాల, కొణిగె.	వీట్టిన్ నడు ఉచ్చి, చందిరశాలై, కొట్టడి.	చంద్రశాలె, మనెయ ఎత్తరదభాగ, కొణిగె.
వలమానము. తిరుగుచున్నది.	శట్రుకదు.	సుళిదాడువ.
వలము. విస్తారము, విరివి, స్థూలము.	వలగొళ్ళువదు, అదికమ్, విస్తారమ్.	విస్తార, స్థూల.
వలమురి. దక్షిణావర్త శంఖము.	వలమురి.	దక్షిణక్కె సుళిద శంఖ.
వలయము. కడియము, ఒడ్డాణము.	ఒడ్డియాణమ్.	కడిగ, ఒడాణ.
వలయు. చుట్టుతిరుగు, ఇష్టమగు, ఆవశ్యకమగు. (వలసినది, కావలసినది)	అవసరమానదు, పిడిత్తదు, వేణ్డియదు.	సుత్తు, ఇష్టవిరు, ఆవశ్యకవాదుదు.
వలవంత. మదనతాపము, దుఃఖము.	విరగమ్, తున్బమ్.	మదనతాప, దుఃఖ.
వలవని. తగని, అక్కరలేని.	తగాద, అవసరప్పడాద.	బారద, అనావశ్యక.
వలవల. వెక్కివెక్కి. (వలవల ఏడ్చుట)	విమ్మివిమ్మి.	బిక్కిబిక్కి అళు.
వలస. ప్రవాసము, పరదేశమునకు పోవుట, క్రొత్తఊరు నిర్మించుకొనుట.	కుడియేరినవాడు, పుదుఊర్.	ప్రవాస, వలసె, పరదేశక్కె హోగువదు, హొస ఊరు నిర్మాణ.
వలసతీయు. వలసపోవు.	కుడియేరు.	వలసెహోగు.
వలి. చలి, శైత్యము, చల్లదనము, కంపము.	కుళిర్.	చళి, శైత్య, కంప.
వలిగట్టు. హిమాలయము.	ఇమయమలై.	హిమాలయ.
వలితము. చుట్టబడినది.	శుత్తప్పట్టదు, శూళ్ందువరప్పట్టదు.	సుత్తుముట్టలి, సల్పట్ట. సుళియాద.
వలిపము. వస్త్రము, తెల్లని సన్నని వస్త్రము.	తుణి, వెణ్మైయాన మెల్లియ త్తిరమ్.	సణ్ణనూలిన, సాజూకు బట్టె.
వలిమల. చలిమల, హిమవత్పర్వతము.	ఇమయమలై.	శీతనగ, మంచినమలె.
వలుద. వల్లు, స్థూలము, బలవంతుడు.	పరుమన్, వల్లవన్.	దప్పనాదవను,
వలె. పోలె. [దానివలె దీనివలె]	పోల్. (అదుపోల్)	హోలిరువ.
